అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :47 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ గురువారం- 09 -అక్టోబర్- 2025

## బీహార్ ఎన్నికల ముందు ఎన్డీఏలో ముదిరిన సీట్ల వివాదం

- తమకు 15 సీట్లు ఇవ్వాల్సిందేనని పట్టుబట్టిన మాజీ సీఎం జితన్ రామ్ మాంఝీ
- కోరినన్ని సీట్లు ఇవ్వకుంటే పోటీకి దూరం అని స్పష్టం చేసిన వైనం
- ప్రముఖ కవి కవితను మార్చి సోషల్ మీడియాలో తన డిమాండ్‌ను వినిపించిన మాంఝీ



ఢిల్లీ : బీహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, అధికార ఎన్డీఏ కూటమిలో సీట్ల పంపకాలపై అసమ్మతి సెగలు రాజుకుంటున్నాయి. మిత్రపక్షమైన హిందుస్థాన్ అవామ్ మోర్చా అధినేత, మాజీ ముఖ్యమంత్రి జితన్ రామ్ మాంఝీ తన అసంతృప్తిని తీవ్రంగా వ్యక్తం చేశారు. తమ పార్టీకి కనీసం 15 అసెంబ్లీ స్థానాలు కేటాయించకపోతే ఎన్నికల్లో పోటీ చేయబోమని, అయితే ఎన్డీఏ కూటమిలోనే కొనసాగుతామని ఆయన స్పష్టం చేశారు. సీట్ల పంపకాలపై తన డిమాండ్‌ను వినిపించేందుకు మాంఝీ వినూత్న మార్గాన్ని ఎంచుకున్నారు. ప్రముఖ హిందీ కవి రామ్‌ధారి సింగ్ దినకర్ రచించిన 'రష్మిరథి' కావ్యంలోని కొన్ని పంక్తులను మార్చి, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. మహాభారతంలో పాండవులు కేవలం ఐదు ఊళ్లు అడిగినట్లుగా, తాము 15 స్థానాలు (గ్రామాలు) అడుగుతున్నామని, అవి ఇస్తే చాలని, మిగిలినదంతా

## నగరంలో క్లైమేట్ ఛేంజ్.. పలు చోట్ల వర్షం..



ఎండాకాలంలోనూ లేనంత వేడిగా ఇప్పుడు వాతావరణం ఉంది. దీని వల్లనే వాతావరణంలో ఇలాంటి మార్పులు చోటుచేసుకున్నాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.

హైదరాబాద్: నగరంలోని వాతావరణంలో అకస్మాత్తుగా మార్పు ఏర్పడింది. దీంతో నగరంలోని పలు ప్రాంతాల్లో మిగతా..2లో

## 26/11 ఉగ్రదాడి తర్వాత సైన్యం ప్రతిదాడి చేయకుండా ఎవరు ఆపారో కాంగ్రెస్ చెప్పాల్సిందే: మోదీ

- నవీ ముంబయి అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించిన మోదీ
- "కేంద్ర హోంమంత్రిగా కూడా పనిచేసిన ఓ కాంగ్రెస్ నాయకుడు,
- "మాకు దేశం, పౌరుల భద్రత కంటే మరేమీ ముఖ్యం కాదు" అని పహల్గాం ఉగ్రవాద దాడ



ఢిల్లీ: 26/11 ముంబయి ఉగ్రవాద దాడి తర్వాత పాకిస్థాన్?పై భారత ఆర్మీ ప్రతిదాడి చేయకుండా ఎవరు నిరోధించారో కాంగ్రెస్ దేశానికి చెప్పాలని ప్రధాని నరేంద్ర మోదీ డిమాండ్ చేశారు. ఈ మేరకు నవీ ముంబయి అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశను ప్రారంభించిన తర్వాత బహిరంగ సభలో ప్రసంగిస్తూ మోదీ పలు వ్యాఖ్యలు చేశారు. "కేంద్ర హోంమంత్రిగా కూడా పనిచేసిన ఓ కాంగ్రెస్ నాయకుడు, 2008లో 26/11 ముంబయి ఉగ్రవాద దాడి తర్వాత సైనిక ప్రతీకార చర్యను ఒక దేశం నిరోధించిందని అన్నారు. దానిపై ఆ పార్టీ స్పష్టత ఇవ్వాలి. కాంగ్రెస్ బలహీనత ఉగ్రవాదులను బలపరిచింది. ఉగ్రవాద దాడి తర్వాత భారత సైన్యం ప్రతిదాడిలో ముందుకు సాగకుండా ఎవరు ఆపారో తెలుసుకునే హక్కు

## బీసీ రిజర్వేషన్ బిల్లుపై విచారణ వాయిదా..



- బీసీ రిజర్వేషన్ బిల్లుపై తీర్పును గురువారానికి వాయిదా వేసింది హైకోర్టు.
- బీసీ రిజర్వేషన్లపై మొత్తం 28 ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలయ్యాయి. అన్ని పిటిషన్లను కలిపి హైకోర్టు..
- బుధవారం మధ్యాహ్నం లంచ్ బ్రేక్ తర్వాత విచారణ చేపట్టింది..

## ప్రతీ భారతీయుడి ఫోన్‌లో ఆ యాప్ ఉండాలి.. బండి సంజయ్ పిలుపు

కేంద్ర ప్రభుత్వం రూపొందించిన 'సచేత్' యాప్ ను ప్రతి ఒక్కరూ డౌన్ లోడ్ చేసుకునేలా చైతన్యం కలిగించాలని సూచించారు.

జాతీయ విపత్తుల సమయంలో ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది అందిస్తున్న సేవలతోపాటు జాతీయ విపత్తుల



2లో

హైదరాబాద్: జాతీయ విపత్తుల నిర్వహణ సేవల్లో జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ అగ్రస్థానంలో ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. జాతీయ విపత్తుల సమయంలో ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది అందిస్తున్న సేవలతోపాటు జాతీయ విపత్తుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేసేందుకు

## స్వదేశీని మంత్రాన్ని స్వీకరించండి, దేశాన్ని బలోపేతం చేయండి: ప్రధాని మోదీ



- నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశను ప్రారంభించిన ప్రధాని మోదీ
- ప్రతి ఒక్కరూ 'స్వదేశీ' మంత్రాన్ని పాటించాలని ప్రజలకు పిలుపు
- దేశీయ వస్తువుల వాడకంతోనే అభివృద్ధి, ఉద్యోగాల కల్పన సాధ్యమని స్పష్టం
- ముంబై ఉగ్రదాడి తర్వాత యూపీఏ ప్రభుత్వం బలహీనంగా వ్యవహరించిందని విమర్శ

## కోర్టుల్లో జడ్జిలకు అర్థమయ్యేదాకా పోరాటం చేస్తాం: కవిత

- గ్రూప్-1 విద్యార్థులు చేపట్టిన ఆందోళనలో పాల్గొన్న కవిత
- గ్రూప్-1 అభ్యర్థులకు అండగా ఉంటామని హామీ
- ప్రిలిమ్స్ పరీక్షల నుంచే అవకతవకలు జరుగుతున్నాయని విమర్శ



హైదరాబాద: గ్రూప్-1 పరీక్షల వ్యవహారంపై న్యాయస్థానాల్లో న్యాయమూర్తులకు అర్థమయ్యే వరకు పోరాటం చేస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. గన్‌పార్కు అమరవీరుల స్థూపం వద్ద గ్రూప్-1 విద్యార్థులు చేపట్టిన ఆందోళనలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రూప్-1 అభ్యర్థులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రిలిమ్స్ పరీక్షల నుంచే అవకతవకలు జరుగుతున్నాయని ఆమె విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పేరు కోసం బోగస్ ఉద్యోగాలు ఇవ్వవద్దని విజ్ఞప్తి చేశారు. యువకులు ఏళ్ల తరబడి ఉద్యోగాల కోసం కష్టపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగుల పేరు చెప్పుకుని అధికారంలోకి వచ్చిందని, రాహుల్ గాంధీ అశోక్ నగర్ వెళ్లి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. గ్రూప్-1 పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలని కవిత డిమాండ్ చేశారు. అధికారంలోకి వస్తే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న కాంగ్రెస్ ఇప్పటి వరకు ఇచ్చిందేమీ లేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చాక పాత ఉద్యోగాలనే భర్తీ చేశారని ఎద్దేవా చేశారు. గ్రూప్-1 అంశంపై ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడాలని ఆమె డిమాండ్ చేశారు. విద్యార్థులు ఆయనను నమ్మారని, వారి పక్షాన నిలబడాలని సూచించారు. మిగతా..2లో

## పాస్‌పోర్ట్ ఇచ్చేయండి... మిథున్ రెడ్డికి ఏసీబీ కోర్టులో ఊరట

- మిథున్ రెడ్డి అమెరికా వెళ్లేందుకు మార్గం సుగమం
- ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన మిథున్ రెడ్డి
- సానుకూలంగా తీర్పు ఇచ్చిన ఏసీబీ న్యాయస్థానం
- లిక్కర్ స్కాంలో అరెస్టయిన మిథున్ రెడ్డి



రాజ్యసభ సభ్యుడు మిథున్ రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టులో భారీ ఊరట లభించింది. న్యూయార్క్ పర్యటన నిమిత్తం తన పాస్‌పోర్ట్‌ను తిరిగి ఇవ్వాలని కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై న్యాయస్థానం సానుకూలంగా స్పందించింది. కొన్ని షరతులకు లోబడి ఆయన పాస్‌పోర్ట్‌ను తిరిగి జారీ చేయాలని ఆదేశిస్తూ బుధవారం కీలక తీర్పు వెలువరించింది. ఏపీ లిక్కర్ స్కాం కేసుకు సంబంధించి అరెస్టయిన సమయంలో

## ఇండిగోపై భారీ జరిమానా వడ్డించిన డీజీసీఏ

- ఇండిగో సంస్థకు రూ. 20 లక్షల జరిమానా విధించిన డీజీసీఏ
- పైలట్ల శిక్షణలో నిబంధనలు ఉల్లంఘించడమే కారణం
- కేటగిరీ-సి ఏరోడ్రోమ్‌ల శిక్షణలో నాణ్యమైన సిమ్యులేటర్లు వాడలేదని ఆరోపణ
- డీజీసీఏ ఆదేశాలను అప్పిలేట్ అథారిటీలో సవాలు చేస్తామన్న ఇండిగో
- ఈ జరిమానాతో ఆర్థికంగా ఎలాంటి ప్రభావం ఉండదని కంపెనీ వెల్లడి




ఢిల్లీ :ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగోకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పైలట్ల శిక్షణ విషయంలో కీలక నిబంధనలను ఉల్లంఘించినందుకు గాను ఇండిగో సంస్థకు డీజీసీఏ (డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్) రూ. 20 లక్షల భారీ జరిమానా విధించింది. ఈ విషయాన్ని ఇండిగో మాతృసంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ బుధవారం స్టాక్ ఎక్స్ఛేంజీలకు తెలియజేసింది.

## రాష్ట్రానికి 'రైడెన్'... మంత్రి లోకేశ్ ను ప్రత్యేకంగా అభినందించిన సీఎం చంద్రబాబు

- ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఎస్ఐపీబీ సమావేశం
- రూ.1.14 లక్షల కోట్ల విలువైన 30కి పైగా ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం
- సుమారు 67 వేల మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు
- ఐటీ రంగంలో రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్ ఏర్పాటుకు రూ.87,520 కోట్ల పెట్టుబడి
- ప్రాజెక్టుల వేగవంతమైన అమలుకు ప్రత్యేక అధికారులను నియమించాలని నిర్ణయం
- 15 నెలల్లో తమ ప్రయత్నాలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని సీఎం చంద్రబాబు వెల్లడి



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఆర్థిక ప్రగతికి కొత్త ఊపునిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడుల ఆకర్షణలో కీలక ముందడుగు వేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) 11వ సమావేశంలో చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ ఒక్క సమావేశంలోనే ఏకంగా రూ. 1.14 లక్షల కోట్ల విలువైన 30కి పైగా భారీ ప్రాజెక్టులకు మండలి ఆమోదముద్ర వేసింది. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 67 వేల మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు లభించనున్నాయని ప్రభుత్వ వర్గాలు అంచనా వేశాయి. మూడు గంటల పాటు సుదీర్ఘంగా సాగిన ఈ సమావేశంలో ఐటీ, ఇంధనం, పర్యాటకం, ఏరోస్పేస్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి కీలక రంగాలకు సంబంధించిన ప్రతిపాదనలపై లోతుగా చర్చించారు. ప్రతి ప్రాజెక్టు అమలుకు ఉన్న అవకాశాలు, వాటి ద్వారా రాష్ట్రానికి కలిగే ప్రయోజనాలను మిగతా..2లో

## పెట్టుబడుల ప్రయత్నాలు సత్ఫలితాలిస్తున్నాయి

### ఎస్ఐపీబీ సమావేశంలో చంద్రబాబు

- సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఎస్ఐపీబీ సమావేశం
- 15 నెలల కాలంలో పెట్టుబడుల ప్రయత్నాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు.
- రాష్ట్రంలో పెట్టుబడుల కోసం వచ్చిన ప్రతిపాదనలపై చర్చ



వివరాలు 2లో..

అమరావతి : 15 నెలల కాలంలో పెట్టుబడుల ప్రయత్నాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 11వ ఎస్?ఐపీబీ (పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రూ. 1.14 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఐటీ, ఇంధనం, టూరిజం, ఏరోస్పేస్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో 30కి పైగా ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. వీటి ద్వారా 67 వేల ఉద్యోగాలు వస్తాయని అంచనా. ఎప్పుడూ లేని విధంగా అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు ఎస్?ఐపీబీ ఆమోదం తెలిపింది.

మొదటి పేజి తరువాయి

## రాష్ట్రానికి 'రైడెన్'... మంత్రి లోకేశ్ ను ప్రత్యేకంగా అభినందించిన సీఎం చంద్రబాబు

అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల్లో అత్యంత కీలకమైనది ఐటీ రంగానికి సంబంధించింది. రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఎఫ్‌డీఐ)గా నిలిచే 'రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్' ప్రాజెక్టుకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. ఈ ఒక్క ప్రాజెక్టు విలువనే రూ.87,520 కోట్లుగా ఉండటం విశేషం. ఈ భారీ పెట్టుబడిని రాష్ట్రానికి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, "గడిచిన 15 నెలల కాలంలో పెట్టుబడులను ఆకర్షించడానికి మేము చేస్తున్న ప్రయత్నాలు మంచి ఫలితాలు ఇస్తున్నాయి. ఈ రోజు తీసుకున్న నిర్ణయాలు రాష్ట్ర ప్రగతిలో ఒక మైలురాయిగా నిలుస్తాయి" అని అన్నారు. కేవలం పెట్టుబడులకు ఆమోదం తెలపడమే కాకుండా, వాటిని క్షేత్రస్థాయిలో వేగంగా అమలు చేసేందుకు ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకెళుతోంది. ఆమోదం పొందిన భారీ ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయడానికి, కంపెనీలతో నిరంతరం సమన్వయం చేసుకునేందుకు ప్రత్యేకంగా అధికారులను నియమించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఇప్పటివరకు జరిగిన ఎస్ఐపీబీ సమావేశాల ద్వారా రాష్ట్రానికి మొత్తం రూ.7.07 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించిందని అధికారులు వెల్లడించారు. ఈ ప్రాజెక్టులన్నీ పూర్తయితే రాష్ట్రంలో దాదాపు 6.20 లక్షల మందికి ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని తెలిపారు. తాజా నిర్ణయాలతో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణకు బలమైన పునాది పడుతోందని, పారిశ్రామికంగా రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందనుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## బీహార్ ఎన్నికల ముందు ఎన్డీఏలో ముదిరిన సీట్ల వివాదం

మీరే ఉంచుకోవచ్చని ఆ కవిత సారాంశం. ఈ పోస్ట్‌తో ఆయన తన డిమాండ్‌ను పరోక్షంగా బీజేపీ అధిష్ఠానం ముందుంచారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, "ఎన్డీఏ నేతల తీరును మేం అవమానంగా భావిస్తున్నాం. మా పార్టీకి గుర్తింపు లభించాలంటే గౌరవప్రదమైన సంఖ్యలో సీట్లు కావాలి. మేం ప్రతిపాదించినన్ని సీట్లు ఇవ్వకపోతే ఎన్నికల్లో పోటీ చేయం. కానీ, ఎన్డీఏకు మద్దతు ఇస్తాం. నాకు ముఖ్యమంత్రి కావాలనే ఆశ లేదు, కేవలం మా పార్టీకి గుర్తింపు దక్కితే చాలు" అని ఆయన స్పష్టం చేశారు. మాంఝీ వ్యాఖ్యలతో అప్రమత్తమైన బీజేపీ అధిష్ఠానం రంగంలోకి దిగింది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా స్వయంగా మాంఝీకి ఫోన్ చేసి బుజ్జగించే ప్రయత్నం చేసినట్లు సమాచారం. బీహార్‌లోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు గాను, జేడీయూ, బీజేపీ చెరో 100 సీట్లలో పోటీ చేసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఈ ఫార్ములా ప్రకారం మాంఝీ పార్టీకి 10, ఉపేంద్ర కుష్వాహా పార్టీకి 6 సీట్లు కేటాయించవచ్చని తెలుస్తోంది. దీంతో అసంతృప్తికి గురైన మాంఝీ 15 సీట్ల డిమాండ్‌ను తెరపైకి తెచ్చారు. మరోవైపు, చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని ఎల్జేపీ కూడా తమకు 40 సీట్లు కావాలని పట్టుబడుతుండటంతో ఎన్డీఏలో సీట్ల సర్దుబాటు కత్తిమీద సాములా మారింది.

## పాస్‌పోర్ట్ ఇచ్చేయండి... మిథున్ రెడ్డికి ఏసీబీ కోర్టులో ఊరట

మిథున్ రెడ్డి తన పాస్‌పోర్ట్‌ను కోర్టుకు సమర్పించాల్సి వచ్చింది. అప్పటి నుంచి అది కోర్టు ఆధీనంలోనే ఉంది. అయితే, తాను అత్యవసరంగా న్యూయార్క్ వెళ్లాల్సి ఉన్నందున పాస్‌పోర్ట్‌ను తిరిగి ఇప్పించాలని అభ్యర్థిస్తూ ఆయన ఇటీవల ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం, మిథున్ రెడ్డి వాదనలతో ఏకీభవించింది. ఆయన విదేశీ పర్యటనకు అనుమతిస్తూ, పాస్‌పోర్ట్‌ను తిరిగి ఇవ్వాలని ఆదేశించింది. అయితే, భవిష్యత్తులో విదేశాలకు వెళ్లే ముందు తప్పనిసరిగా కోర్టు అనుమతి తీసుకోవాలని, దర్యాప్తు సంస్థల విచారణకు పూర్తిగా సహకరించాలని స్పష్టమైన షరతులు విధించినట్టు తెలుస్తోంది. కోర్టు ఆదేశాలతో మిథున్ రెడ్డి తన అమెరికా పర్యటనకు మార్గం సుగమమైంది. త్వరలో జరిగే ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యే భారత ప్రతినిధుల బృందంలో మిథున్ రెడ్డి కూడా ఉన్నారు.

## ఇండిగోపై భారీ జరిమానా వడ్డించిన డీజీసీఏ

విమానయాన భద్రతా నిబంధనల ప్రకారం, కేటగిరీ-సి ఏరోడ్రోమ్‌లలో పైలట్లకు శిక్షణ ఇచ్చేందుకు నిర్దేశిత ప్రమాణాలు కలిగిన సిమ్యులేటర్లను తప్పనిసరిగా ఉపయోగించాల్సి ఉంటుంది. అయితే, ఈ విషయంలో ఇండిగో విఫలమైందని డీజీసీఏ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. సెప్టెంబర్ 26న తమకు ఈ మేరకు డీజీసీఏ నుంచి ఆదేశాలు అందినట్లు కంపెనీ తన ఫైలింగ్‌లో వెల్లడించింది. అయితే డీజీసీఏ విధించిన ఈ జరిమానాపై ఇండిగో స్పందించింది. ఈ ఆదేశాలను తాము అప్పిలేట్ అథారిటీ ముందు సవాలు చేయనున్నట్లు స్పష్టం చేసింది. ఈ జరిమానా వల్ల కంపెనీ ఆర్థిక వ్యవహారాలు, కార్యకలాపాలు లేదా ఇతర వ్యాపారాలపై ఎలాంటి ప్రభావం ఉండబోదని కూడా వివరించింది. డీజీసీఏ నుంచి ఆదేశాలు అంది చాలా రోజులు గడుస్తున్నా ఈ విషయాన్ని స్టాక్ ఎక్స్ఛేంజీలకు వెల్లడించడంలో జరిగిన జాప్యంపై కూడా కంపెనీ వివరణ ఇచ్చింది. ఉత్తర్వులకు సంబంధించిన వివరాలు తమ అంతర్గత విభాగాల మధ్య చేరడంలో ఆలస్యం కావడం వల్లే ఈ జాప్యం జరిగిందని, ఇది ఉద్దేశపూర్వకంగా చేసింది కాదని పేర్కొంది. కాగా, ఈ వార్తల నేపథ్యంలో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో బుధవారం ఇండిగో షేరు విలువ 0.59 శాతం తగ్గి రూ. 5,630.50 వద్ద ముగిసింది.

## నగరంలో క్లైమేట్ ఛేంజ్.. పలు చోట్ల వర్షం..

తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. మరికొన్ని చోట్ల ఎండతో కూడిన వర్షం పడుతుంది. దీంతో రోడ్లపై నీరు నిలిచిపోయింది. పలు ప్రాంతాల్లో కురిసిన వర్షానికి ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. అయితే ఆకస్మాత్తుగా వాతావరణంలో మార్పులు రావడంతో.. ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎండాకాలంలోనూ లేనంత వేడిగా ఇప్పుడు వాతావరణం ఉంది. ఈ వేడి ప్రభావంతోనే.. వాతావరణంలో ఇలాంటి మార్పులు చోటుచేసుకున్నాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ వాతావరణ మార్పులు దృష్ట్యా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. కోఠి, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, హిమాయత్‌నగర్, ఖైరతాబాద్, లక్డీకాపూల్, ఫిలింనగర్‌లో మోస్తరు వర్షం కురుస్తోంది.

## స్వదేశీని మంత్రాన్ని స్వీకరించండి, దేశాన్ని బలోపేతం చేయండి: ప్రధాని మోదీ

ఢిల్లీ : దేశ ప్రజలు 'స్వదేశీ'ని స్వీకరించి, దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. బుధవారం నవీ ముంబైలో అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశను ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగించారు. స్వదేశీ వస్తువుల వాడకం వల్ల దేశంలో అభివృద్ధి వేగవంతం అవ్వడమే కాకుండా, యువతకు మరిన్ని ఉద్యోగావకాశాలు లభిస్తాయని ఆయన అన్నారు. "ప్రతి ఒక్కరూ గర్వంగా 'స్వదేశీ' అని చెప్పాలి. ఇది ప్రతి పౌరుడికి, మార్కెట్‌కు ఒక మంత్రంలా మారాలి. ప్రజలు దేశీయ వస్తువులను కొనుగోలు చేసి, వాటినే బహుమతులుగా ఇస్తే ఆ డబ్బు తిరిగి మన ఆర్థిక వ్యవస్థకే చేరుతుంది. తద్వారా వృద్ధి, ఉపాధి పెరుగుతాయి" అని ప్రధాని మోదీ వివరించారు. జీఎస్టీ సంస్కరణల వల్ల దేశానికి, ప్రజలకు ఎంతో మేలు జరిగిందని, ఇటీవల ముగిసిన నవరాత్రుల్లో అమ్మకాలు భారీగా జరగడమే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ గత యూపీఏ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 2008 ముంబై ఉగ్రదాడుల తర్వాత పాకిస్థాన్‌పై ఎందుకు దాడి చేయలేదని, ఎవరి ఒత్తిడితో ఆనాటి ప్రభుత్వం ఆ నిర్ణయం తీసుకుందో దేశం తెలుసుకోవాలనుకుంటోందని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వ బలహీన విధానాల వల్లే ఉగ్రవాదులు రెచ్చిపోయారని, దేశ భద్రత బలహీనపడిందని ఆరోపించారు. తమ ప్రభుత్వానికి మాత్రం దేశ భద్రతే అత్యంత ప్రాధాన్యమని, 'ఆపరేషన్ సిందూర్' ద్వారా పాకిస్థాన్‌కు గట్టి సమాధానం ఇచ్చామని గుర్తుచేశారు. అంతేకాకుండా, మహారాష్ట్రలోని గత మహా వికాస్ అఘాడీ ప్రభుత్వం అనేక అభివృద్ధి ప్రాజెక్టులను నిలిపివేయడం వల్ల దేశానికి తీవ్ర నష్టం వాటిల్లిందని మోదీ విమర్శించారు. నవీ ముంబై విమానాశ్రయం, ఇతర కనెక్టివిటీ ప్రాజెక్టులతో ముంబై నగరం ప్రపంచస్థాయి వృద్ధి కేంద్రంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. "ఈ ఎయిర్‌పోర్ట్ 'వికసిత భారత్' సంకల్పానికి ప్రతీక. దీని ద్వారా రైతులు తమ ఉత్పత్తులను యూరప్, గల్ఫ్ దేశాలకు సులభంగా ఎగుమతి చేయవచ్చు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు లబ్ధి చేకూరుతుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోదీ ముంబై మెట్రో లైన్-3 చివరి దశను కూడా ప్రారంభించారు. దీంతోపాటు 'ముంబై వన్ యాప్', యువతకు ఉపాధి ఆధారిత శిక్షణ అందించే 'ముఖ్యమంత్రి షార్ట్-టర్మ్ ఎంప్లాయబిలిటీ ప్రోగ్రామ్ 'ను కూడా ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రైతులు, ప్రజల కోసం విశేష కృషి చేసిన లోక్‌నేత డీబీ పాటిల్ సేవలను ఆయన స్మరించుకున్నారు.

## దేశంలో డేటా ఖరీదు ఒక కప్పు ఛాయ్?

2025 : దేశంలో మొబైల్ తయారీ రంగం దశాబ్ద కాలం నుంచి ప్రత్యక్షంగా లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలిపారు. మొబైల్ ఫోన్ల తయారీలో 28రెట్లు, ఎగుమతుల్లో 127 రెట్లు వృద్ధి నమోదైనట్లు చెప్పారు. దిల్లీలో ఇండియా మొబైల్ కాంగ్రెస్‌ను ప్రారంభించిన అనంతరం ప్రసంగించిన ప్రధాని మోదీ, దేశంలో వైర్‌లెస్ డేటా ఖరీదు ఒక కప్పు తేనీరు కంటే తక్కువ అని చెప్పారు. ఎలక్ట్రానిక్? రంగంలో పెట్టుబడులు పెట్టడానికి, నవీకరణకు, మేక్ ఇన్ ఇండియాకు ఇదే మంచి తరుణమని ప్రధాని మోదీ పెట్టుబడిదారులకు పిలుపునిచ్చారు. పెట్టుబడులకు అనుకూల దేశమనే పేరు రావటానికి సులభతర వాణిజ్య విధానాలు దోహదం చేశాయని ప్రధాని మోదీ చెప్పారు. "నేను మేక్ ఇన్ ఇండియా అన్నప్పుడు కొందరు పరిహాసం చేశారు. అనుమానంతో జీవించేవారు కొందరు భారత్ అధునాతన సాంకేతికతను ఎలా తయారు చేస్తుందనేవారు. ఎందుకంటే వారి హయాంలో నూతన సాంకేతికత భారత్‌కు రావటానికి ఎన్నో దశాబ్దాలు పట్టేది. దేశం వారికి సమాధానం ఇచ్చింది. ఏ దేశమైతే 2జీ కోసం పోరాటం చేసేదో నేడు ఆ దేశంలోనే దాదాపు ప్రతి జిల్లాకు 5జీ అందుబాటులోకి వచ్చింది. మన దేశంలో ఒక జీబీ డేటా ఖరీదు ఒక కప్పు ఛాయ్? కన్నా తక్కువగా ఉంది. డేటా వినియోగంలో కూడా ప్రపంచంలోని పెద్ద దేశాల సరసన నిలిచాం. భారత్?లో డిజిటల్ కనెక్టివిటీ అనేది లగ్జరీ వస్తువు, గౌరవం కాదు.

# పెట్టుబడుల ప్రయత్నాలు సత్ఫలితాలిస్తున్నాయి

మొదటి పేజి తరువాయి



రూ.87,520 కోట్లు పెట్టుబడి పెట్టనున్న రైడెన్? ఇన్ఫో టెక్ డేటా సెంటర్?కు ఆమోదించింది. రైడెన్? ఇన్ఫో టెక్ డేటా సెంటర్ ఏర్పాటు అతి పెద్ద ఘనతగా ఎస్పీఐబీ భావిస్తోంది. అతిపెద్ద ఫారిన్ ఇన్వెస్ట్?మెంట్ సాధించడంపై ఐటీ మంత్రి నారా లోకేశ్?కు సీఎం చంద్రబాబు, మంత్రుల అభినందనలు తెలిపారు. 3 గంటల పాటు సుదీర్ఘంగా సాగిన ఎస్?ఐపీబీ సమావేశంలో ప్రాజెక్టుల వారీగా లోతైన చర్చ జరిగింది. భారీ ప్రాజెక్టులకు ప్రత్యేక అధికారుల నియామకానికి ప్రభుత్వం నిర్ణయించింది. కంపెనీలు త్వరగా గ్రౌండ్ అయ్యేలా బాధ్యతను ప్రత్యేక అధికారులు తీసుకోనున్నట్లు వెల్లడించింది. ఇప్పటి వరకు జరిగిన ఎస్?ఐపీబీ సమావేశాల ద్వారా రూ.7.07 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. 6.20 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేశ్?, అచ్చెన్నాయుడు, నారాయణ, టీజీ భరత్, దుర్గేష్, బీసీ జనార్దన్‌రెడ్డి, సుభాష్, అనగాని సత్యప్రసాద్?లు హాజరయ్యారు. 10వ ఎస్?ఐపీబీ సమావేశంలో ఆమోదాలు: అదే విధంగా ఇటీవల జరిగిన 10వ పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో రాష్ట్రంలో రూ.53,922 కోట్ల మేర పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. ఈ ప్రాజెక్టులతో 83,437 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. చిత్తూరు జిల్లాలో మదర్ డెయిరీ లిమిటెడ్ సంస్థ 180 మందికి ఉపాధి కల్పించేలా 427 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. ఈ జిల్లాలోనే ఏసీఈ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ 786 కోట్లతో వెయ్యి మందికి ఉద్యోగాలు కల్పించనుండగా, అపోలో టైర్స్ 1110 కోట్ల పెట్టుబడులతో 500 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. తిరుపతిలో స్కై రూట్ ఎరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 300 మందికి ఉద్యోగాలు కల్పించేలా 400 కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. మడకశిరలో 1197 కోట్ల పెట్టుబడులతో 870 మందికి ఉద్యోగాలు కల్పించనుంది. అనకాపల్లిలో వరాహా ఆక్వా ఫార్మ్స్ సంస్థ 32 కోట్ల పెట్టుబడులు పెట్టనుండగా 3,500 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. విశాఖలో జె. కుమార్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ 237 కోట్ల పెట్టుబడులతో 5,000 మందికి ఉపాధి లభించనుంది. చిత్తూరులో అలీప్ సంస్థ 2,500 ఉద్యోగాలు కల్పించేలా 45 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. నెల్లూరులో ఇఫ్కో కిసాన్ సెజ్ 870 కోట్ల పెట్టుబడులతో 25,000 మందికి ఉద్యోగాలు కల్పించేందుకు ఆమోదం లభించింది. కృష్ణపట్నంలో ధీరూభాయ్ అంబానీ గ్రీన్‌టెక్ పార్క్ ద్వారా 1843 కోట్ల పెట్టుబడులు, 19,000 ఉద్యోగాలు కల్పించనుంది. భోగాపురంలో ఎన్.కామ్ వైజాగ్ హోటల్ 178 కోట్ల పెట్టుబడులు పెట్టనుండగా 250 మందికి ఉద్యోగాలు రానున్నాయి.

# 26/11 ఉగ్రదాడి తర్వాత సైన్యం ప్రతిదాడి చేయకుండా ఎవరు ఆపారో కాంగ్రెస్ చెప్పాల్సిందే: మోదీ

మొదటి పేజి తరువాయి

దేశానికి ఉంది"

**నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**

"మాకు దేశం, పౌరుల భద్రత కంటే మరేమీ ముఖ్యం కాదు" అని పహల్గాం ఉగ్రవాద దాడి తర్వాత ప్రారంభించిన ఆపరేషన్ సిందూర్‌ను ప్రస్తావిస్తూ మోదీ అన్నారు. ఈ దశాబ్దం చివరి నాటికి భారతదేశాన్ని ప్రపంచ విమానయాన నిర్వహణ, మరమ్మతు, సమగ్ర కేంద్రంగా మార్చడమే తన ప్రభుత్వ లక్ష్యమని మోదీ తెలిపారు. ఉడాన్ యోజన కారణంగా, గత దశాబ్దంలో లక్షలాది మంది మొదటిసారిగా విమానాలు ఎక్కి, వారి కలలను నెరవేర్చుకున్నారని చెప్పారు. 2014లో దేశంలో కేవలం 74 విమానాశ్రయాలు ఉండేవని, కానీ ఇప్పుడు 160 కంటే ఎక్కువ ఉన్నాయని పేర్కొన్నారు.

### నవీ ముంబయి విమానాశ్రయం వివరాలు ఇలా!

ప్రభుత్వ- ప్రైవేట్ భాగస్వామ్యం కింద అభివృద్ధి చేసిన నవీ ముంబయి విమానాశ్రయాన్నినవీ ముంబయి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహిస్తుంది. అదానీ ఎయిర్‌పోర్ట్స్ హోల్డింగ్స్ లిమిటెడ్ మధ్య 74 శాతం, సిటీ అండ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ మహారాష్ట్ర లిమిటెడ్ 26 శాతం వాటాను కలిగి ఉన్న జాయింట్ వెంచర్ అది. ముంబయి అంతర్జాతీయ విమానాశ్రయంలో రద్దీని తగ్గించడం, నవీ ముంబయిని ప్రపంచ విమానయాన, లాజిస్టిక్స్ హబ్‌గా ఉంచడం ప్రాజెక్ట్ లక్ష్యం. దక్షిణ ముంబయి నుంచి 37 కిలోమీటర్ల దూరంలో ఉన్న నవీ ముంబయిలోని ఉల్వే వద్ద ఉన్న 1,160 హెక్టార్లలో (2,866 ఎకరాలు) విస్తరించి ఉంది. విమానాశ్రయ నిర్మాణం దేశ జాతీయ పుష్పం కమలం నుంచి ప్రేరణ పొందింది. విప్పుతున్న రేకులను సూచించే 12 శిల్పకళా ఫీచర్ స్తంభాలు, టెర్మినల్ పైకప్పుకు మద్దతు



ఇచ్చే 17 మెగా స్తంభాలు ఉన్నాయి. ప్రధాని మోదీ ప్రారంభించిన ఈ ప్రాజెక్టు మొదటి దశలో దేశీయ, అంతర్జాతీయ కార్యకలాపాల కోసం సంవత్సరానికి 2 కోట్ల మంది ప్రయాణికుల సామర్థ్యంతో ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ ఉంది. చివరి దశలో సామర్థ్యాన్ని 90 లకు విస్తరిస్తారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లుపై విచారణ వాయిదా..

మొదటి పేజి తరువాయి



విశాఖపట్నం, అక్టోబర్ 7: గత ప్రభుత్వం అసమర్థ పాలన వలన మెడికల్ కళాశాలలకు ఈ దుస్థితి వచ్చిందని మంత్రి సత్య కుమార్ వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పార్వతీపురం జిల్లాకు మెడికల్ కళాశాలను మంజూరు చేస్తే గత ఐదేళ్లలో కనీసం భూసేకరణ కూడా చేయలేదని.. హాస్పిటల్ నిర్మాణానికి టెండర్లు కూడా పిలవలేదని మండిపడ్డారు. గత ఐదేళ్లలో మెడికల్ కళాశాలల నిర్మాణం కోసం పట్టించుకోలేని వైసీపీ నాయకులు ఇప్పుడు విమర్శలు చేస్తున్నారన్నారు. పాడేరులో మెడికల్ కళాశాలను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా చేయకపోతే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తి చేశామని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం పూర్తిగా గిరిజన ప్రాంతాలను విస్మరించిందని.. గిరిజన విశ్వవిద్యాలయం రాకుండా అడ్డుకున్నారని విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వం పాపాలు తమకు శాపాలుగా మారాయని వ్యాఖ్యలు చేశారు. పీపీపీకి ప్రైవేటైజేషన్‌కు తేడా తెలియకుండా వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారని మంత్రి దుయ్యబట్టారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో వైద్య కళాశాలలో నిర్మించి ఉంటే ఇప్పుడు ఈ సమస్య ఉండేది కాదన్నారు. వైద్య విద్యను రాష్ట్రంలో పేద విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతోందని స్పష్టం చేశారు. గతంలో తాము చేయలేని పనిని కూటమి ప్రభుత్వం చేసి చూపిస్తుందని వైసీపీ నాయకులు ఓర్వలేకపోతున్నారుని వ్యాఖ్యలు చేశారు.వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అనారోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చితే.. తాము ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా నిర్మాణం చేస్తున్నామని వెల్లడించారు. పాఠశాలలలో కనీసం నిర్వహణ పనులు గత ప్రభుత్వం చేయలేదన్నారు. 'జగన్మోహన్ రెడ్డి నర్సీపట్నం మెడికల్ కళాశాలల పరిశీలనకు వస్తే అదే సమయంలో నేను వస్తాను. మెడికల్ కళాశాలల పరిస్థితిని జగన్‌మోహన్ రెడ్డికి వివరిస్తాను. జగన్ ప్యాలెస్ పూర్తిస్థాయిలో నిర్మాణం చేసే వరకు లోపలికి వెళ్లారా. నర్సీపట్నం మెడికల్ కళాశాల పరిశీలనకు వస్తున్న జగన్ పార్వతీపురంలో నిర్మించిన మెడికల్ కళాశాల చూసి అక్కడ పరిస్థితిని వివరించాలి. జగన్ ప్రజలను అసత్యాలు చెప్పి నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్ర ప్రజలు జగన్ కు గుణపాఠం చెప్పిన మార్పు రావడం లేదు. జగన్ ఆత్మ పరిశీలన చేసుకొని బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నాయకునిలా వ్యవహరించాలి. జగన్‌కు అసెంబ్లీకి రమ్మని సవాల్ విసిరినా రాలేదు' అంటూ మంత్రి

# ప్రతీ భారతీయుడి ఫోన్‌లో ఆ యాప్ ఉండాలి.. బండి సంజయ్ పిలుపు

మొదటి పేజి తరువాయి



విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ అధికారులను కోరారు. అందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం రూపొందించిన 'సచేత్ యాప్ ను ప్రతి ఒక్కరూ డౌన్ లోడ్ చేసుకునేలా చైతన్యం కలిగించాలని సూచించారు. ఎన్డీఆర్ఎఫ్ రెస్క్యూ సిబ్బందికి క్లిష్టమైన సమయాల్లో రోప్స్, గ్యాస్ కట్టర్స్, జాకెట్ వంటి మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి జాప్యం లేకుండా అందించాలని కోరారు. ఈరోజు న్యూఢిల్లీలోని ఎన్డీఎంఏ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ) సంస్థ ప్రధాన కార్యాలయాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్డీఎంఏ ఉన్నతాధికారులతో సమావేశమై సంస్థ అందిస్తున్న సేవలను, చేపడుతున్న కార్యాచరణను అడిగి తెలుసుకున్నారు. ఎన్డీఎంఏ సేవలకు సంబంధించి కేంద్ర మంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. ప్రధానంగా తెలంగాణ, పంజాబ్, ఢిల్లీ వరదల (2025)తోపాటు సిక్కిం వరదలు, వయనాడ్ ల్యాండ్స్‌లైడ్, హిమాచల్ వరదల సమయంలో, బాలాసోర్ రైల్వే ప్రమాదం (2023), సిల్క్యారా టన్నెల్ రక్షణ చర్యల్లో(2023) భాగంగా ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది అందించిన సాహసోపేత చర్యలను వివరించారు. సంస్థల నుండి యువ వాలంటీర్లను చేర్చి, 28 రాష్ట్రాల్లో 2,37,326 వాలంటీర్లు మరియు 1,300 మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఇవ్వబడింది, ఈ సంస్థలతో కలిసి విపత్తు స్పందన సేవల్లో యువతను భాగస్వామ్యం చేస్తున్నట్లు పేర్కొన్నారు. విపత్తు సేవలు అందించే విషయంలో జపాన్, రష్యా, జర్మనీ, మాల్దీవులు, చిలీసహా 14 దేశాలతో అంతర్జాతీయ అవగాహన ఒప్పందాలు చేసుకున్నట్లు తెలిపారు. అత్యధిక వర్షాలు, వరదలు, విపత్తులకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేసేందుకు 'సచేత్ యాప్‌ను రూపొందించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 13.9 లక్షల డౌన్ లోడ్స్ చేసుకున్నారని పేర్కొన్నారు. ఈ యాప్ ద్వారా ఎక్కడ ఏ విపత్తు వచ్చే అవకాశం ఉందనే సమాచారం ప్రజలకు తెలుస్తుందని, తద్వారా ఆ విపత్తు నుండి బయటపడే అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ అద్భుతమైన సేవలు అందిస్తున్నప్పటికీ సరైన ప్రచారం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తుఫానులు, వరదలుసహా పెను ప్రమాదాలు ఏర్పడిన సమయంలో ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది సాహసోపేత సేవలు అందిస్తున్న విషయంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. ముఖ్యంగా సచేత్ యాప్ ను దేశ పౌరులంతా డౌన్ లోడ్ చేసుకునేలా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. రెస్క్యూ సిబ్బందికి జాకెట్, రోప్స్, గ్యాస్ కట్టర్స్ వంటి మౌలిక సదుపాయాలను కచ్చితంగా సమకూర్చాలన్నారు. దిశ మీటింగ్‌లో ఎన్డీఎంఏ సేవలను ఒక అంశంగా చేర్చే అంశాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. అంతిమంగా "ప్రతి భారతీయుడు ప్రతి విపత్తుకూ సిద్ధంగా ఉండేలా సంసిద్ధులను చేయాలని కేంద్ర మంత్రి పిలుపునిచ్చారు.

# బిహార్ ఎన్నికలు: ఈ స్థానాలపైనే అందరి ఫోకస్- తేజస్వీ హ్యాట్రిక్ కొట్టేనా?

### రెండు విడతల్లో బిహార్ ఎన్నికల పోలింగ్- కీలక అసెంబ్లీ సెగ్మెంట్లు ఇవే!




2025 : బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. ఈ క్రమంలో అధికార ఎన్డీఏ, విపక్ష మహాఘట్ బంధన్ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. అయితే ఇంకా బిహార్?లోని ఏ ప్రధాన రాజకీయ పార్టీ కూడా తమ అభ్యర్థులను ప్రకటించలేదు. ఈ క్రమంలో పోటీ చేసే కొన్ని స్థానాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. వాటిలో పోటీ ఉత్కంఠభరితంగా ఉండే అవకాశం ఉంది. అందరి దృష్టిని ఆకర్షించే ఆ నియోజకవర్గాలు ఏవి? ఆయా స్థానాల్లో ప్రముఖులు ఎవరైనా పోటీ చేస్తున్నారా? అక్కడ గతంలో ఎలా ఉండేది? ఇప్పుడు ఎలా ఉండే అవకాశం ఉంది? తదితర విషయాలు తెలుసుకుందాం. రాఘోపూర్ - ఈ నియోజకవర్గం ఆర్జేడీకి కంచుకోట. గతంలో ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్, ఆయన భార్య రబ్రీ దేవీ ఇక్కడి నుంచి ఎమ్మెల్యేలుగా గెలిచారు. ఆ తర్వాత లాలూ చిన్న కుమారుడు, బిహార్ మాజీ డిప్యూటీ సీఎం తేజస్వీ యాదవ్ 2015, 2020 ఎన్నికల్లో రాఘోపూర్ నుంచి విజయకేతనం ఎగురవేశారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని భావిస్తున్నారు. ఈ నియోజకవర్గంలో యాదవ్ ఓటర్ల ఎక్కువగా ఉండడం తేజస్వీ పెద్ద ప్లస్ పాయింట్. అయితే జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ కొంతకాలంగా వైశాలి జిల్లాలోని ఏదైనా స్థానంలో పోటీ చేయొచ్చని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అందుకే అదే జిల్లాలో ఉన్న రాఘోపూర్ నియోజకవర్గంపై కూడా అందరీ దృష్టి పడింది. మహువా - రాఘోపూర్ పక్కనే ఉన్న మహువా నియోజకవర్గంలో 2020లో ఆర్జేడీ గెలిచింది. 2015లో ఈ అసెంబ్లీ సెగ్మెంట్?లో గెలుపొందిన లాలూ పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ 2020లో ఇక్కడ పోటీ చేయలేదు. తేజ్ ప్రతాప్?ను మళ్లీ మహువాలో పోటీలోకి దింపితే గెలుపు కష్టమని భావించి, హసన్ పుర్?లో పోటీ చేయించి గెలిపించుకున్నారు. మహువాలో తేజస్వీ సన్నిహితుడు ముఖేశ్ రౌషన్ జయకేతం ఎగురవేశారు. కాగా, ఈ ఏడాది మేలో తేజ్ ప్రతాప్ కుటుంబం, పార్టీ నుంచి బహిష్కరణకు గురయ్యారు. ఇటీవలే కొత్త పార్టీని ప్రకటించారు. ఈ క్రమంలో తేజ్ ప్రతాప్ ఈసారి మహువాలో పోటీ చేసి గెలుస్తానని ప్రకటించారు. దీంతో ఈ నియోజకవర్గం కూడా అందరీ దృష్టిని ఆకర్షించింది. మోకామా - ఈ నియోజకవర్గం గ్యాంగ్ స్టర్ నుంచి రాజకీయ నాయకుడిగా మారిన అనంత్ కుమార్ సింగ్, ఆయన కుటుంబానికి కంచుకోట. ఈ సీటులో 1990 నుంచి పార్టీ ఏదైనా ఆనంత కుమార్ లేదా ఆయన కుటుంబ సభ్యులే గెలుస్తూ వస్తున్నారు. 2005, 2010, 2015, 2020 ఇలా వరుస నాలుగు ఎన్నికల్లో మోకామాలో అనంత్ విజయం సాధించారు. 2005, 2010 ఎన్నికల్లో జేడీయూ, 2015 ఎన్నికల్లో ఇండిపెండెంట్, 2020లో ఆర్జేడీ తరఫున జయకేతనం ఎగురవేశారు. అయితే యూఏపీఏ కేసులో దోషిగా తేవడంతో అనంత కుమార్?పై అనర్హత వేటు పడింది. దీంతో ఆయన భార్య నీలం దేవీ ఉపఎన్నిక బరిలో దిగి గెలుపొందారు. ఆ తర్వాత అనంత్ కుమార్ ను పట్నా హైకోర్టు నిర్దోషిగా ప్రకటించింది. అయితే తమ కంచుకోట సీటును కాపాడే బాధ్యతను తన జీవిత భాగస్వామికి ఇకనుంచి అప్పగించలేనని అనంత్ స్పష్టం చేశారు. ఈసారి ఆయన తన కుమారుల్లో ఒకరిని పోటీలోకి దింపుతారని తెలుస్తోంది. 2020లో అనంత్?కు, 2022లో ఆయన భార్య నీలం దేవీకి ఆర్జేడీ టికెట్ ఇచ్చింది. అయిన ఉపఎన్నికలో గెలుపు తర్వాత నీలం దేవీ పార్టీ ఫిరాయించారు. గతేడాది భర్త ఆమోదంతో జేడీయూలో చేరిపోయారు. దీంతో ఈసారి కూడా మోకామాలో అనంత్ కుమార్ కుటుంబం నుంచి ఒకరు బరిలోకి దిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఆరోపణలతో హాట్ టాపిక్

షియోహర్ - ఈ నియోజకవర్గంలో 2020లో చేతన్ ఆనంద్ ఆర్జేడీ టికెట్?పై సీటు గెలిచారు, కానీ లోక్ సభ ఎన్నికలకు ముందు ఆయన జేడీయూలో చేరిపోయారు. చేతన్ తల్లి లవ్లీ ఆనంద్ జేడీయూ తరఫున గత సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందారు. ఇప్పుడు ఈ సీటు కూడా హాట్ టాపిక్?గా మారింది. ఎందుకంటే చేతన్ ఆనంద్ తండ్రి మోహన్ ఆనంద్?ను జైలు నిబంధనల సవరించి నీతీశ్ సర్కార్ విడుదల చేసిందని ఆరోపణలున్నాయి.

జేడీయూకి కంచుకోట!

హర్నాట్ - జేడీయూ అధినేత, బిహార్ సీఎం నీతీశ్ కుమార్ మొదట 1977లో జనతా పార్టీ టికెట్? పై హర్నాట్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 1980లో అదే స్థానంలో పోటీ చేసి ఓటమి చవిచూశారు. 1985లో పోటీ చేసి తొలిసారి గెలిచారు.

# కత్తి నెహ్రూకు ఘన సన్మానంయిశెట్టి





**అక్షర విజేత ఖమ్మం:-** ప్రభుత్వ ఉద్యోగం నుండి పదవి విరమణ పొందిన కత్తి నెహ్రూని వారి ఇంటి వద్ద కలిసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలియచేసిన శెట్టి రంగారావు.. ఈ సందర్భంగా శెట్టి రంగారావు మాట్లాడుతూ విద్యార్థి సంఘం ఎన్ ఎస్ యు ఐ లో సుదీర్ఘ కాలం పనిచేసి అనంతరం పొదిల రవికుమార్ మరియు ఖమ్మం మున్సిపల్ చైర్మన్ గా పనిచేసిన కీర్తి శేషులు రాపర్తి రంగారావు నాయకత్వంలో యూత్ కాంగ్రెస్ లో పనిచేసి కష్టపడుతూ ఉద్యోగంసాధించి పట్టుదలతో ఎదిగిన కత్తి నెహ్రూ అదే పట్టుదలతో ఉద్యోగ బిసి సంఘాలలో అలుపులేకుండ పనిచేసిన ఘనత వుందాని నేడు పదవి విరమణ పొందిన తరువాత బిసి వర్గాల ఐక్యత కోసం మరింతగా శ్రమించాలని కోరారు..గత 25 సంవత్సరముల నుండి మా ఇరువురు అనుబంధం ఇలాగే కొనసాగుతుందని తెలియచేస్తూ కత్తి నెహ్రూకి అభినందనలు తెలియచేయడం జరిగింది.

# ఆకలినైన భరిస్తాం కానీ అవమానాన్ని భరించలేము



**పొన్నం ప్రభాకర్ వెంటనే క్షమాపణలు చెప్పాలి**

**పొన్నం మౌనం వహిస్తే అణగారిన వర్గాల ఐక్యతకు భంగం కలుగుతుంది.**

**ఎమ్మార్పీఎస్ కొందుర్గ్ మండల అధ్యక్షులు ఆనేగాళ్ళ ఆనంద్ మాదిగ**

**అక్షర విజేత,చేవెళ్ల :** మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ని అవమానించేలా వ్యాఖ్యలు చేసిన బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ తక్షణమే క్షమాపణలు చెప్పాలని ఎమ్మార్పీఎస్ కొందుర్గ్ మండల అధ్యక్షులు ఆనేగాళ్ళ ఆనంద్ మాదిగ డిమాండ్ చేశారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన పొన్నం ప్రభాకర్ మాదిగ సామాజిక వర్గానికి చెందిన కట్లూర్ లక్ష్మణ్ ఉద్దేశించి దున్నపోతు అనే మాటను ఉపయోగించి మాట్లడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.అని ఇలాంటి అహంపూరిత వ్యాఖ్యల వల్ల దళితులు , బలహీన వర్గాల మధ్య దూరం పెరుగుతుందని అన్నారు. ఈ విషయాన్ని అర్థం చేసుకొని జరిగిన తప్పును సరిసిద్దుకునే విధంగా వెంటనే పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ , మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరు లక్ష్మణ్ కుమార్ ని ఉద్దేశించి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దున్నపోతు అని సంబోధించి అవమానించడాన్ని నిరసిస్తూ మాదిగ జాతి చేస్తున్నటువంటి ఆత్మగౌరవ పోరాటాన్ని ముందుకు తీసుకు వెళ్తామని మన మధ్య అభిప్రాయ బేధాలు ఉన్నప్పటికీ ఆత్మగౌరవ విషయంలో జాతి మొత్తం ఒక త్రాటిపై నిలబడాలని కోరారు. పొన్నం ప్రభాకర్ క్షమాపణలు చెప్పేంతవరకు ఉద్యమం ఆపేది లేదని స్పష్టం చేశారు.

# స్తంభాద్రి పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంక్ ను ప్రారంభించిన పోలీస్ కమిషనర్






పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం

**అక్షర విజేత ఖమ్మం:-** స్తంభాద్రి పోలీస్ వెల్ఫేర్ ఫిల్లింగ్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు. పోలీస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కొణిజర్ల పోలీస్ స్టేషన్ ప్రక్కన ఏర్పాటు చేసిన హెచ్ పి సి యల్ పెట్రోల్ బంకును బుధవారం పోలీస్ కమిషనర్ ప్రారంభించారు.

**ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..**

పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ద్వారా నాణ్యమైన పెట్రోల్, డీజిల్ అందించడమే కాకుండా దీనిపై వచ్చే ఆదాయాన్ని పోలీసు సిబ్బంది సంక్షేమ కార్యక్రమాలకు ఉపయోగపడుతుందని అన్నారు. పోలీస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నాణ్యతా ప్రమాణాలను పాటించే పోలీస్ పెట్రోల్ బంక్ కు మంచి గుర్తింపు వస్తుందని ఆకాంక్షించారు. వినియోగదారులు తప్పకుండా పోలీస్ పెట్రోల్ బంక్ ను సందర్శించి పోలీస్ సంక్షేమానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిదంగా ఎచ్ పీ పే యాప్ ద్వారా నగదు చెల్లింపులు జరిపితే డిస్కౌంట్ సౌకర్యం కూడా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం, ఎస్బి ఏసీపీ మహేష్, ఏ ఆర్ ఏసీపీలు నర్సయ్య, సుశీల్ సింగ్, నఫ్వాద్ .టి.ఎన్. (వరంగల్ టి.ఒ చీఫ్ రీజినల్ మేనేజర్) సమ్మయ్య. (సేల్స్ ఆఫీసర్) సంకేత్ (ఇంజనీరింగ్ ఆఫీసర్)బి. రాహుల్(ఇంజనీరింగ్ ఆఫీసర్) సిఐ సాగర్,, అర్ ఐ లు కామరాజు, శ్రీశైలం, సురేష్, సాంబశివరావు, నాగుల్ మీరా, కొణిజర్ల ఎస్సై సూరజ్ పాల్గొన్నారు.

# ఏటీసీలలో సాంకేతిక నైపుణ్యంతో కూడిన శిక్షణను అందించాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ఏటీసీలలో సాంకేతిక నైపుణ్యతతో కూడిన శిక్షణను అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. బుధవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని ఆధునాతన సాంకేతిక కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఏటీసీలో గల సౌకర్యాలపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా ఏటీసీలో శిక్షణ పొందుతున్న విద్యార్థినీ విద్యార్థులతో కావలసిన మౌలిక సదుపాయాలు, వివిధ సౌకర్యాలపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. శిక్షణ నిమిత్తం వచ్చిన విద్యార్థులకు ఆధునాతన సాంకేతికలో పట్టు సాధించే విధంగా విద్యార్థినీ విద్యార్థులను తీర్చిదిద్దాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.ఏటీసీలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు. ఏటీసీలో ఫర్నిచర్ లేని పరిస్థితిని గ్రహించిన కలెక్టర్ విద్యార్థులకు సరిపోను కుర్చీలను సమకూరుస్తానని కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ సందర్శనలో భాగంగా ఏటిసి ఇంచార్జ్ ఎస్.ఎం. సరూష్, ఏటి సిబ్బంది ఉన్నారు.

# భార్యను చున్నితో గొంతు నలిపి చంపిన భర్త

**చున్నితో గొంతు నలమి చంపి ఆఫీస్ సిమెంట్ రైతు తలపై గట్టిగా కొట్టి చంపాడు**




**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మండలం ఆలూరు అనుబంధ గ్రామం వెంకన్న గూడ గ్రామంలో ఈ సంఘటన చోటు చేసుకుంది చేవెళ్ల భూపాల శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం ఆలూరు రెవెన్యూ పరిధిలోని వెంకన్నగూడ గ్రామానికి చెందిన వానరాశి జంగయ్యకు ఇద్దరు భార్యలు తన రెండవ భార్య రజితను మంగళవారం రాత్రి చున్నితో గొంతు నలమి చంపి ఆఫీస్ సిమెంట్ రైతు తలపై గట్టిగా కొట్టి చంపాడు తనకు రెండవ భార్య మధ్య ఉన్న మనస్పర్ధాలతో తనతో ఇష్టం లేక చంపినట్లు చేవెళ్ల పోలీసులు తెలిపారు వృత్తిరీత్యా వారు రామచంద్రపురం లో ఉండేవారని రెండు రోజుల క్రితమే గ్రామానికి వచ్చినట్లు స్థానికులు తెలిపారు నిందితున్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని హత్యకు గల అసలు కారణాలు తెలియాల్సిందని సిఐ భూపాల్ శ్రీధర్ తెలిపారు

# మెడికల్ షాప్ యజమానులకు ఆర్ఎంపి లకు అవగాహనా



**అక్షరవిజేత, గంపలగూడెం :** గంపలగూడెం మండల పరిధిలో మెడికల్ షాప్ నిర్వాహలకు, ఆర్.ఎం.పి లకు పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మందుల జారీ విషయంలో తప్పనసరిగా జాగ్రత్తలు వహించాలని ఎస్ఐ సూచించారు ముఖ్యంగా జీఎస్టీ అమలవుతున్న నేపథ్యంలో, నిర్దేశించిన ధరలకు మాత్రమే మందుల విక్రయలు జరగాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన ముద్దం నరసింహ యాదవ్



**అక్షర విజేత , హైదరాబాద్ బ్యూరో :** బోయినపల్లి చందన గార్డెన్స్‌లో ఆవుల కుటుంబంలో ఆనందోత్సాహంగా వివాహ వేడుక జరిగింది. ఆవుల మల్లేశ్వరి, మధుసూదన్ యాదవ్ కుమార్తె కావ్య యాదవ్ మరియు అభిషేక్ యాదవ్ వివాహానికి ప్రముఖులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓల్డ్ బోయిన్పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ స్వయంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకలో సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, గడ్డం నర్సింగ్ రావు, సత్యమూర్తి, చందు యాదవ్, వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి సాయి ప్రభాస్ రెడ్డి



**అక్షర విజేత తెలకపల్లి :** ఇటీవల కురుస్తున్న అకాల వర్షాలకు, తెల్కపల్లి మండల పరిధిలో సాగు చేస్తున్న వేల ఎకరాల పంటలు దెబ్బతిన్నాయని, రైతులకు నష్ట పరిహారాన్ని చెల్లించాలి అని రైతులకు మద్దతుగా తెలకపల్లి మండల యువజన సంఘాల నాయకులు తెల్కపల్లి తహసీల్దార్ జాకిర్ హుస్సేన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాయి ప్రభాస్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా పత్తి, మిరప, వరి మొక్కజొన్న, ఉద్యాన పంటలు వానలకు దెబ్బతిని రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి, ఒక ఎకరా పత్తి సాగు చేయడానికి సుమారు 40 వేల పెట్టుబడిని రైతులు అప్పు చేసి వేచించారు, కానీ 10 క్వింటాలు రావాల్సిన దిగుబడి 2-3 క్వింటాలు కుడా రావడం లేదు, రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. ఈ సందర్భంగా రెడ్డపాకుల శివశంకర్ మాట్లాడుతూ తహసీల్దార్ సమీక్ష నిర్వహించి నష్టాన్ని అంచనా వేసి జిల్లా అధికారులకి తెలియజేసి రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందజేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు అంకూరి రాజు, ఇదమయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# దళితలు అంటే అందరికీ చులకనే

**దళితులు ఏ స్థాయిలో ఉన్న వివక్ష తప్పడం లేదు.**

**బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఉప్పరిగడ్డ చందు నాయక్**

**సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ భూషణ్ రామకృష్ణ గావాయ్ పై దాడిని తీవ్రంగా ఖండించిన చందు నాయక్**



**అక్షర విజేత షాద్నగర్ :** దళితులు సమాజంలో ఏ స్థాయికి ఎదిగినా కూడా వారికి తక్కువగానే చూస్తున్నారు. ప్రపంచ మేధావి, భారత దేశానికి రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కాలం నుంచి ఇప్పటిదాకా దళితులపై వివక్షత కొనసాగుతూనే ఉందని షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం ఉప్పరిగడ్డ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు చందు నాయక్ విచారం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో కులవివక్ష అంతరించడానికి ఆర్థిక మరియు సామాజిక సమానత్వం అవసరం ఉందన్నారు. దళితులు ప్రభుత్వాలు ఉద్యోగవర్గాలు ఉన్నతాధికారులుజాతీయ స్థాయిలో పనిచేస్తున్న అనేక మంది మేధావులపై కూడా వివక్ష కనిపించడం బాధాకరం. బహుజన వాదం పేరుతో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలు తమ హక్కుల కోసం ఏకతాటిపైకి పోరాటం చేస్తున్నారని గుర్తు చేశారు సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్‌పై జరిగిన దాడిరాష్ట్ర దళిత మంత్రి పై చేసిన అనుచిత వ్యాఖ్యలు జాతి పై జరిగినటువంటి అవమానాలు గా భావిస్తున్నట్లు తెలిపారు.. ఇలాంటి వ్యాఖ్యలు, దాడులపై వెంటనే బేషరతుగా క్షమాపణలు చెప్పాలని వాటిని ఏ సభ్యసమాజం కూడా సమర్థించదని అన్నారు. దళితులపై కొనసాగుతున్న అసమానతలు తక్షణమే ఆగి సమానత్వ భావన పెంపొందే సమాజం ఏర్పడాలని ఆయన పిలుపునిచ్చారు.

# మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసిన కంటోన్మెంట్ బీసీ నాయకులు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కంటోన్మెంట్ నియోజకవర్గం బీసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలను చురుకుగా నిర్వహించే విధంగా సహకారం అందించాలని కోరినట్లు నేతలు తెలిపారు. గతంలో కంటోన్మెంట్ నియోజకవర్గ ఇన్చార్జిగా మర్రి రాజశేఖర్ రెడ్డి సేవలందించిన విషయాన్ని వారు ప్రస్తావించారు. కాగా మరోసారి కంటోన్మెంట్ బాధ్యతలు చేపట్టి పార్టీని బలోపేతం చేసేలా కృషి చేయాలని కోరినట్లు స్థానిక నేతలు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ నినాదం వినిపిస్తున్న నేపథ్యంలో బీసీ నాయకులు మర్రి రాజశేఖర్ రెడ్డి తో భేటీ కావడం ప్రత్యేకతను చాటుకుంది. రాబోయే రోజుల్లో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యేను కోరినట్లుగా తెలుస్తోంది. కంటోన్మెంట్ నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసి ప్రజల్లో నిలిచే లాగున సహకరించాలని ఆయన కోరినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు సభ్యుడు పాండు యాదవ్,మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకుడు టింకు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన డిజిపి కి శుభాకాంక్షలు తెలిపిన కొత్త కుర్మ శివకుమార్




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** తెలంగాణ రాష్ట్ర నూతన డిజిపి గా నియమితులైన బి.శివధర్ రెడ్డిని కలిసి డిజిపి కార్యాలయంలో బుధవారం టిపిసిసి రాష్ట్ర నాయకులు, ఖమ్మం ఇంచార్జ్ కొత్త కుర్మ శివకుమార్. మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# అత్యవసర పరిస్థితిలో రక్తదానం చేసిన యువకుడు



**అక్షరవిజేత,రాయికల్:** ఆపదలో ఉన్నవారి ప్రాణాల్ని రక్తదానం చేసి ఆదుకోవడం మా రుద్రసేన యూత్ బాధ్యతయని సభ్యులు తెలిపారు. మేడిపల్లి మండలానికి చెందిన మహిళ తీవ్ర అనారోగ్యంతో (జ్వరంతో) బాధపడుతూ జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు హాస్పిటల్ లో చేరింది. అనారోగ్యంతో ఉన్న మహిళకు వైద్య పరీక్షలు జరిపిన ఆసుపత్రి వైద్యులు పేషెంట్ కు '%శీ%' పాజిటివ్ రక్తం ఎక్కించాల్సిందిగా సూచించారు. వెంటనే కుటుంబ సభ్యులు రాయికల్ లోని రుద్రసేన యూత్ ను సంప్రదించగా, తక్షణమే స్పందించిన రుద్రసేన యూత్ సభ్యుడు గోసంగికుల రాష్ట్రఅధికార ప్రతినిధి కలమడుగు తిరుపతి 3వసారి రక్తదానం చేసి ఆ మహిళ ప్రాణాలను ఆదుకున్నాడు. అనంతరం రుద్రసేన యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి మనిషిలో రక్తం ఉంటుంది. ఆ రక్తాన్ని ఆపద సమయంలో దానం చేయటం వల్ల ఒకరి ప్రాణాలను నిలబెట్టిన వారమవుతామని తెలిపారు.రక్తదానంచేసిన తిరుపతిని పేషంట్ కుటుంబసభ్యులు,బంధువులు, తదితరులు అభినందించారు.

# ప్రజలకు అండగా నిలిచిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల కనకయ్య ముదిరాజ్



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామంలో ఒకటో వార్డు ఆరవ వార్డ్, ఏడవ వార్డు కాలనీలో నీళ్లు లేక ఇబ్బంది పడుతున్నామని నీళ్లు చాలి చాలని నీళ్లు వస్తున్నాయి అని గత ప్రభుత్వంలో మిషన్ భగీరథ పథకం ద్వారా ఎలాంటి నీటి కరువు లేకుండా ఉండేదని ప్రస్తుతం గ్రామంలోని ఒకటో వార్డు ఆరవ వార్డ్ ఏడవ వార్డు కాలనీలో అధికంగా నీటి కొరత ఉందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీ వాసులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అయిన తుమ్మల కనకయ్య ముదిరాజ్ ను సందర్శించి తమ బాధను వెల్లడించి నూతన బోరు వెయ్య వలసినదిగా కాలనీ వాసులు కోరారు.తుమ్మల కనకయ్య వెంటనే స్పందించి కాలనీ వాసుల కోరిక మేరకు బోరు బండి సహాయంతో ఒకటో వార్డు ఆరవ వార్డ్ ఏడవ వార్డు కాలనీలలో తన సొంత నిధులతో రెండు నూతన బోర్లు చేయించి కాలనీ వాసుల కోరికను తీర్చారు. రెండు నూతన బోర్లు వేయించి కాలనీ వాసులకు అండగా నిలిచారు.అనంతరం సీనియర్ నాయకులు తుమ్మల కనకయ్య, మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎన్నడూ ఈ విధంగా జరగలేదని నీటి అవసరాలు మిషన్ భగీరథ పథకం ద్వారా ఎప్పటికప్పుడు తీర్చిందని ఇప్పటి రాష్ట్ర ప్రభుత్వం కనీసం ప్రజలను పట్టించుకోవడంలేదని అన్నారు. అనంతరం గ్రామ ప్రజలు,కాలనీవాసులు తుమ్మల కనకయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత

గురువారం-09-అక్టోబర్-2025

# సమాచార హక్కు చట్టం అమలులో జిల్లాను ఆదర్శంగా నిలుపాలి




అవగాహన సదస్సులో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి







**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** పారదర్శకత, జవాబుదారీతనం కోసం ఉద్దేశించిన సమాచార హక్కు చట్టాన్ని అన్ని ప్రభుత్వ శాఖలలో సమర్థవంతంగా అమలు చేస్తూ నిజామాబాద్ జిల్లాను ఆదర్శంగా నిలుపాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. ఆర్.టి.ఐ వారోత్సవాలను పురస్కరించుకుని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేయగా, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సబ్ కలెక్టర్లు, ఆర్డీఓల నేతృత్వంలో గురువారం నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ లలో డివిజనల్ స్థాయిలో, శుక్రవారం తహసిల్దార్ల ఆధ్వర్యంలో అన్ని మండల కేంద్రాలలో మండల స్థాయిలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమాలకు ఆయా శాఖల పీ.ఐ.ఓలు, ఏ.పీ.ఐ.ఓలు తప్పనిసరిగా హాజరయ్యేలా చూడాలన్నారు. ప్రతి ఒక్కరు సమాచార హక్కు చట్టం గురించి అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. ఆర్.టి.ఐ చట్టంలోని నిబంధనలను చక్కగా ఆకళింపు చేసుకుని, పక్కాగా అమలు అయ్యేలా చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పౌర సమాచార అధికారి(పీ.ఐ.ఓ), సహాయ పౌర సమాచార అధికారి (ఏ.పీ.ఐ.ఓ), అప్పిలేట్ అధికారి వివరాలతో కూడిన సమాచార హక్కు చట్టం బోర్డును విధిగా ప్రదర్శించాలని ఆదేశించారు. అధికారులు మారిన సందర్భాలలో వెంటదివెంట ఆ సమాచారాన్ని అప్డేట్ చేయాలని అన్నారు. అదేవిధంగా ఆర్.టి.ఐ అమలుకు సంబంధించి తప్పనిసరిగా రిజిస్టర్ ను నిర్వహిస్తూ, ఎప్పటికప్పుడు వివరాలను అందులో పొందుపరచాలని సూచించారు. 4(1బి) రిజిస్టర్లోని సమాచారంతో కూడిన బుక్ లెట్ ను అన్ని కార్యాలయాలలో అందుబాటులో ఉంచాలని, పీరియాడికల్ రిపోర్ట్స్ ను క్రమం తప్పకుండా సేకరించాలని, కనీసం ప్రతి మూడు మాసాలకు ఒకసారి ఆర్.టి.ఐ అమలుపై సమీక్ష జరపాలని అన్నారు. పై అంశాలను పాటిస్తున్నారా, లేదా అన్నది నిశితంగా పర్యవేక్షణ జరుపుతామని కలెక్టర్ తెలిపారు. సమాచార హక్కు చట్టంలోని నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ, దరఖాస్తులను నిర్ణీత కాలవ్యవధి లోపు పరిష్కరించాలని అన్నారు. దరఖాస్తుదారు రెండవ అప్పిలేట్ అథారిటీకి వెళ్లే ఆస్కారం లేకుండా కోరిన సమాచారాన్ని నిర్ణీత ఫార్మాట్ లో అందించాలని, సమాచారం అందించే సమయంలో విచక్షణతో వ్యవహరిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆర్.టి.ఐ దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావిస్తూ, అనవసర కాలయాపన చేస్తే జరిమానాలకు గురి కావాల్సి వస్తుందని, ఇది పదోన్నతులు, ఇంక్రిమెంట్లు వంటి వాటిపై కూడా ప్రభావం చూపే ప్రమాదం ఉంటుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆర్.టి.ఐ అమలులో నిర్లిప్త ధోరణికి అవకాశం లేకుండా నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని హితవు పలికారు. దరఖాస్తుదారు కోరిన విధంగా నిర్ణీత వ్యవధిలో పారదర్శకంగా ఖచ్చితమైన సమాచారాన్ని యధాతథంగా అందించాలని అన్నారు. సమాచారం ఇవ్వడానికి తిరస్కరిస్తే అందుకు గల కారణాన్ని స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. అవగాహన సదస్సులలో పాల్గొని, ఆర్.టి.ఐ చట్టం గురించి ఆకళింపు చేసుకుని, అన్ని కార్యాలయాలలో పకడ్బందీగా అమలయ్యేలా చూడాలన్నారు. కాగా, రిసోర్స్ పర్సన్లు కిషన్, కృష్ణాజీ సమాచార హక్కు చట్టంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఆర్.టి.ఐ అమలు విషయంలో సాధారణంగా జరిగే పొరపాట్లు ఏమిటీ, వాటిని ఎలా నియంత్రించుకోవాలి, దరఖాస్తుదారులు కోరిన సమాచారాన్ని అందించే సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి తదితర అంశాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ సందీప్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్ అన్ని శాఖల జిల్లా అధికారులు, పీ.ఐ.ఓలు, ఏ.పీ.ఐ.ఓలు తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి దుర్మార్గపు చర్య

## దాడీ కి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** అత్యున్నత ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బంగారు సాయిలు పేర్కొన్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయిపై బూటుతో దాడి చేసిన మతోన్మాది రాకేష్ కిషోర్ ని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే బిజెపి ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ఈ సంఘటనను మొదట ఖండించాలని దళిత సోషల్ వర్కర్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బంగారు సాయిలు డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి. ఆర్గవాయి పై దాడి జరిపిన అతనిపై న్యాయవాది యొక్క ప్రవర్తనను మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు సుంకరిమోహన్ నిరసన తెలిపారు. న్యాయమూర్తి పై అది అత్యున్నత న్యాయస్థానంలో జడ్జిపై దాడి జరిపిన ఆ వ్యక్తిని కేంద్ర ప్రభుత్వం కఠినంగా శిక్షించి మరల ఎవరు ఇలాంటి ఘటనకు పాల్పడకుండా చూసేలా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని కోరారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు హుస్సేన్, కేష్ పల్లి రవి, మేకల అశోక్, మాల మహానాడు మహిళా అధ్యక్షురాలు సోనీ, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకూ పిజియోథెరపీ సేవలు..




**అక్షర విజేత కోటనందూరు .** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందూరు భవిత కేంద్రం నందు ఫిజియోథెరపీ అవసరంగల పిల్లలకు ఫిజియోథెరపీ కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది. వారి అవసరాలకు అనుగుణంగా పలు రకాల వ్యాయామాలు చేయించారు. సమగ్ర శిక్ష ద్వారా అమలవుతున్న థెరపీ సర్వీసులను పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు డాక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ డాక్టర్ టిఎస్ఎస్ సోమేశ్వరరావు , ఐ.ఈ.ఆర్.పి. లు ఎమ్. నాగ గోవింద్, ఆర్.నారాయణ రావు, ఆయా,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన సదస్సులో పాల్గొన్న ప్రభుత్వ విప్ దివ్య...





**అక్షర విజేత కోటనందూరు :** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం సంస్కరణల కు ఆద్యుడు, సంపద సృష్టి కర్త, సంక్షేమ రాజ్య స్థాపకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అని ప్రభుత్వ విప్ యనమల దివ్య అన్నారు.కాకినాడ జిల్లా తునిలో జీఎస్టీ అధికారులు ఏర్పాటు చేసిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈసందర్భంగా యనమల దివ్య మాట్లాడుతూ పీవీ నర్సింహారావు కాలంలోనే చంద్రబాబు సంస్కరణకు ఊతం ఇచ్చారని,ఆ సంస్కరణల ఫలాల ఫలితంగా రాష్ట్రం అభివృద్ధి సంక్షేమ పథకాలతో దూసుకెళ్ళిందన్నారు .ఇప్పుడు మోదీ నేతృత్వంలో జీఎస్టీ సంస్కరణల వెనుక చంద్రబాబు మేధాసంపతి ఎఉందన్న యనమల దివ్య గతంలో జీఎస్టీ లో మూడు స్లాబులు ఉండగా ఇప్పుడు రెండు రెండు స్లాబులకు కుదించడంతో పాటు 28 శాతం పన్నులు పూర్తిగా తొలగించడం ద్వారా ధరలు దిగి వచ్చాయని హర్షం వ్యక్తం చేశారు. జీఎస్టీ 2.0 వల్ల ప్రతి వస్తువు మీద ధరలు తగ్గి,వినియోగదారుడికి ఆర్థిక వెసులుబాటు లభిస్తుందన్నారు.ఫలితంగా ట్రేడర్స్ వ్యాపార వృద్ధి చెందుతుందని యనమల దివ్య పేర్కొన్నారు.జీఎస్టీ 2.0 వల్ల రాష్ట్రం 8వేల కోట్ల మేర ఆదాయం కోల్పోతున్నప్పటికి ప్రజలు లాభపడుతారన్నారు.స్వదేశీ ఉత్పత్తులు పెరిగినప్పుడే ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు.సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించే బాధ్యత అందరిపైనా ఉందన్నారు. అవగాహన సదస్సు అనంతరం తుని పురపాలక సంఘం నుంచి స్వచ్ఛత అవార్డు గ్రహీతను ఎమ్మెల్యే యనమల దివ్య అభినందించారు.చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు సత్కరించారు జీఎస్టీ అధికారులు దయానంద్ పి.ధర్మారావు,మాధవిలత , కోటనందూరు ఎంపీడీవో వెంకటనారాయణ ప్రభుత్వ విఫ్ యనమల దివ్య సత్కరించారు మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు, సీనియర్ నేత యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయి మోతుకూరి వెంకటేష్ ఇనుగంటి సత్యనారాయణ, యనమల లక్ష్మణరావు,అరిగెల నర్సింహమూర్తి మున్సిపల్ వైస్ చైర్మెన్లు కుచ్చర్లపాటి రూపాదేవి ఆచంట సురేష్, ఛాంబర్ అధ్యక్షుడు సకురు నాగేంద్ర నెహ్రూ,కుసుమంచి సత్యనారాయణ కుక్కడపు బాలాజీ ,తటవర్తి రాజా, వర్తక వాణిజ్య ప్రముఖులు పెనుగొండ కామరాజు,కుసుమంచి సుబ్బరాయులు,గంధ్రి కొండలరావు,తేలుగుంట గుణ్ణం రాజు, వెలగా వెంకట కృష్ణారావు,తమరాన సత్యనారాయణ,కట్టమూరి సూర్య కృష్ణ, చొక్కా వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత జాతి ద్రోహి పొన్నం ప్రభాకర్ నీ మంత్రి పదవి నుండి తొలగించాలి...

## పొన్నం ప్రభాకర్ దిష్టి బొమ్మ దగ్ధం అడ్డుకున్న సీఐ రవికుమార్...

## ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు

## మంద నరేష్...





**అక్షర విజేత/పరకాల ప్రతినిధి :** మాదిగ సామాజికవర్గానికి చెందిన మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ పై అనుచిత వాక్యలు చేసినందుకు నిరసనగా మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టి బొమ్మను కెయూ రెండొవ గేట్ దగ్గర ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో దహనం చేస్తుండగా కెయూ సీఐ రవికుమార్ అడ్డుకోవడం జరిగింది అనంతరం ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ నీ 'దున్నపోతు'అని అనుచిత వాక్యాలు చేయడం బాధాకరం అని మంద నరేష్ అన్నారు హుస్నాబాద్ నియోజకవర్గంలో దళితుల ఓట్లతో గెలిచినా పొన్నం ప్రభాకర్ మంత్రి అయ్యాక దళితుల పట్ల అహంకారపు మాటలు మాట్లాడటం సిగ్గు చెటని ఎస్సిల బీసీల మధ్య గొడవలు పెట్టియాలని చూస్తున్న పొన్నం ప్రభాకర్ నీ మంత్రి పదవి నుండి తొలగించి మరో బీసీ వ్యక్తికి రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి మంత్రి పదవి ఇవ్వాలని మంద నరేష్ అన్నారు దళితుల జోలికి వస్తే ఎంతటి వారిననై వదిలిపెట్టమని మంద నరేష్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కెయూ ఏబిఎస్ఎఫ్ నాయకులు అర్షం చరణ్ నందు పవన్ రాజు అఖిల్ కిరణ్ సాయి వెంకటేష్ సూర్య విజయ్ తదితరులు పాల్గొన్నారు

# జగదేవపూర్ జడ్పీటీసీ బరిలో పిట్టల రాజు ముదిరాజ్ కు పీఠం దక్కేనా



**అక్షర విజేత గజ్వేల్ :** స్థానిక సంస్థల ఎన్నికల వేళ జగదేవపూర్ మండలంలో రాజకీయ వేడి రోజు రోజుకు పెరుగుతోంది.ఈ నేపథ్యంలో బీసీ మహిళా స్థానంగా కేటాయించిన జడ్పీటీసీ సీటు నుంచి పోటీకి సిద్ధమని ధర్మారం గ్రామ మాజీ సర్పంచ్, కొరివి కృష్ణ స్వామి జిల్లా అధ్యక్షులు పిట్టల రాజు ముదిరాజ్, భార్య పిట్టల కవిత ముదిరాజ్ బరిలో సిద్ధంగా ఉన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని మాజీ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావుని వారి నివాసం లో ధర్మారం గ్రామ మాజీ సర్పంచ్ పిట్టల రాజు ముదిరాజ్, పలువురు మర్యాద పూర్వకంగా హరీష్ రావు కలిశారు.జగదేవపూర్ మండలం లో ముదిరాజుల ఓట్లు ఎక్కువ ఉన్నాయని 11 గ్రామాల ప్రజల, సర్పంచ్ ల మద్దతు ఉందని నాకు సంస్థల ఎన్నికల్లో ధర్మారం గ్రామానికి జడ్పీటీసీ అవకాశం కల్పించాలని హరీష్ రావు ను కోరారు.మండల నాయకులందరూ సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకొని మాట్లాడుకోవాలన్నారు. జగదేవపూర్ జడ్పీటీసీ బిఆర్ఎస్ పార్టీ నుండి బరిలో నిలిచేందుకు సిద్ధంగా ఉన్నానన్ని బిఆర్ఎస్ పార్టీ గెలుపును ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మాత్రం రాజు ముదిరాజ్ అభ్యర్థిత్వం పట్ల పార్టీ శ్రేణుల్లో,మండల ముదిరాజ్ కుటుంబాల్లో పల్లెల్లో సానుకూలత వ్యక్తం అవుతుండడంతో ఆయనకు టికెట్ ఖాయమని భావన వ్యక్తంమౌతోంది. బిఆర్ ఎస్ పార్టీ మాజీ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి,నియోజక వర్గం ఇంచార్జీ వంటేరు ప్రతాపరెడ్డి లు నన్ను విశ్వసించి అవకాశం ఇస్తే తప్పకుండా గెలిచి చూపిస్తాను అని ప్రజా సేవే నా ధ్యేయం అని చెప్పారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, గ్రామీణ సమస్యలపై తన గళం వినిపిస్తానని రాజు ముదిరాజ్ స్పష్టం చేశారు. ప్రజలతో మమేకమై పని చేసే నాయకత్వం అవసరమని రాజకీయాలు ప్రజా సేవకు వేదిక కావాలని వారు అన్నారు. మండలం లో అభ్యర్థుల ఎంపిక పై ప్రజల ఎదురు చూపు. మండలంలోని బడుగు బలహీన వర్గాల పల్లెల్లో ఎక్కువగా ముదిరాజ్ ఓట్లు ఉండటం తో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకున్న రాజు ముదిరాజ్ కు టికెట్ కేటాయిస్తే పార్టీ సులువుగా గెలుస్తుందని పలువురు నేతలు ప్రజలు కూడా సూచించినట్లు తెలుస్తోంది.

# జన్మదినం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు



**అక్షరవిజేత,రాయికల్:** రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని సాయిబాబా దేవాలయంలో గ్రామ సేవాసమితి అధ్యక్షుడు అన్నపురం లింబాద్రిగౌడ్ ఆధ్వర్యంలో న్యూస్9 టీవీ మేనేజింగ్ డైరెక్టర్ కోడూరి భూపతి గౌడ్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు అనంతరం ఆలయ మంటపంలో కేకును కట్ చెసి మిఠాయిలు పంచారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కాటిపల్లిగంగారెడ్డి, గ్రామ బీసీసంఘం అధ్యక్షుడు రొట్టె శ్రీధర్,డాక్టర్ రఘునాథ్, పోతవేణిరాజేందర్ గౌడ్, మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్,ప్రతాపరెడ్డి,నల్ల గంగారెడ్డి,చంద్రకంటిరవీందర్, కటికరాజేశం, కనపర్తిశ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయమూర్తి పై జరిగిన దాడిని ఖండిస్తున్నాం

## అంబేద్కర్ యువజన సంఘం మండలాధ్యక్షుడు రాజేందర్



**అక్షర విజేత,గణపురం :** గణపురం మండలం కేంద్రంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి పై న్యాయస్థానంలోనే దాడి చేయడంపై తీవ్రంగా ఖండించారు. న్యాయ వ్యవస్థ స్వాతంత్రప్రజాస్వామ్య విలువలపై దేశ న్యాయ సంస్థలో అత్యున్నత స్థానంలో ఉన్న వారిపై దాడి చేసి భయపెట్టే నీచమైన ప్రయత్నాన్ని ఖండించడానికి మాటలు సరిపోవడం లేదు, ఇది దేశ చరిత్రలో చీకటి రోజు ఇలాంటి భారత న్యాయ వ్యవస్థ రాజ్యాంగం పై జరిగిన దాడిగా ఖండిస్తూ దాడికి పాల్పడిన న్యాయవాదిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కట్ల శంకరయ్య, మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు ముప్పిడి శంకర్ ,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఆరు ముళ్ళ ఎల్ల స్వామి, మాజీ అధ్యక్షులు దూడపాక దుర్గయ్య, ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు దూడపాక శ్రీనివాస్,తిక్క రవి, ఇంజపెల్లి రవికుమార్, యూత్ అధ్యక్షులు కాంగ్రెస్ దూడపాక పున్నం, మూల రఘు, పెండేలా తిరుపతి ,సామర్ల సంపత్, ఆలూరు వీరస్వామి,చిట్యాల భద్రయ్య,ఎన్నిండ్ల సతీష్ పాల్గొన్నారు.

# శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధికి విరాళం అందజేత



**అక్షర విజేత, గణపురం:** గణపురం మండల కేంద్రంలోని ప్రఖ్యాతిగాంచిన కాకతీయుల కాలం నాటి శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో రాబోయే కార్తీక మాసంలో జరగనున్న గణపతి, శివలింగ, నవగ్రహ ప్రతిష్టాపన కొరకు తమ వంతుగా పరకాల వాస్తవ్యులు పోరండ్ల మంజులత రఘుపతి దంపతులు సీనియర్ లైఫ్ ఇన్స్పెక్టర్ 5016 రూ ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ కి రూ నగదుగా ఇవ్వడం జరిగింది.ఇందులో భాగంగా ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ ప్రత్యేక పూజలు నిర్వహించి,దాతలకు ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు ఇవ్వడంజరిగింది. ఈకార్య క్రమంలోఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్, మూలా శ్రీనివాస్ గౌడ్, భటిక స్వామి, బూర రాజగోపాల్ గౌడ్ ,మాదాసు మొగిలి గౌడ్ ,మాదాసు అర్జున్ గౌడ్, ఉయ్యాల బిక్షపతి గౌడ్, దయ్యాలభద్రయ్య,పాండవుల భద్రయ్య, మోటపోతుల రాజన్న గౌడ్ పాల్గొన్నారు.

# పరమార్శించిన జగిత్యాల ఎమ్మెల్యేడా: సంజయ్ కుమార్



**అక్షరవిజేత,రాయికల్:** రాయికల్ మండలం ఆలూరు గ్రామానికి చెందిన నూతిపెల్లి భీమరాజు మరణించగా ఆయన కుటుంబ సభ్యులను బుధవారం నాడు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ పరామర్శించారు. ఎమ్మెల్యే తో పాటు రవీందర్ రావు భాస్కరరావు,వినోద్ రావు, సురేందర్ రెడ్డి రాజన్న జీవన్ రెడ్డి సురేష్, కొమురవెల్లిరాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని పరామర్శించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయంలో పరామర్శించారు. గత నెల 29న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి తల్లి లక్ష్మినర్సమ్మ మృతి చెందిన విషయం తెలిసిందే. ఆమె మరణించిన విషయం తెలుసుకున్న బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ బుధవారం నగరంలోని బైపాస్ రోడ్డులో గల రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుకి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రేకుల పల్లి లక్ష్మీ నర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రగాఢ సానుభూతి తెలిపి, అమ్మ లక్ష్మీ నర్సమ్మ ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని కోరారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ అనంతరెడ్డి, మాజీ సర్పంచ్ పద్మ రెడ్డి,బీజేపీ జిల్లా కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నక్క రాజేశ్వరి,బీజేపీ నాయకులు,బీజేపీ కార్యకర్తలు ఉన్నారు.

# 108 ఉద్యోగులకు ఉచిత సేవలపై అవగాహన సదస్సు

## ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవికుమార్



**అక్షర విజేత కృష్ణ :** కృష్ణ మండలకేంద్రంలో నారాయణపేట జిల్లాలోని డిఏంఎచ్ఓ ఆఫీస్ లో వివిధ మండలాల కేంద్రాల్లో 108 మరియు 102 అమ్మఒడి అంబులెన్స్ లో పనిచేసే పైలెట్లకు మరియు ఎమర్జెన్సీ టెక్నీషియన్ల మరియు జిల్లా ప్రజలకు అందుతున్న సేవలు గురించి, అత్యవసర సమయంలో ప్రజలు అంబులెన్స్ కు కాల్ చేయంగానే తక్షణమే సంఘటన స్థలాలకు బయలుదేరాలని, మరియు అత్యవసర సమయంలో రోడ్డు ప్రమాద బాధితులకు,గర్భిణీ స్త్రీలకు,పాముకాటు బాధితులకు, మరి ఏ ఇతర వైద్య సహాయం కావాలన్నా వారికి ప్రథమ చికిత్స చేస్తూ దగ్గర్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సూచించారు, జిల్లా ప్రజలు ఉచిత 108 వాహనాలను వైద్య అత్యవసర సహాయం అవసరం ఉన్న 102 మరియు108 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి ఉచిత వాహనాలు వాడుకోవాలని సూచించారు,ఈ కార్యక్రమంలో జిల్లా సూపర్వైజర్ రాఘవేంద్ర గారు మరియు 108 సిబ్బంది పాల్గొన్నారు

# జెడ్పిహెచ్ఎస్ చేల్పూర్ లో 69వ ఎస్ జి ఎఫ్ జోనల్ స్థాయి క్రీడలు




**అక్షర విజేత, గణపురం :** గణపురం మండలం చెల్పూర్ గ్రామంలోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో మూడు మండలాల మండల స్థాయి ఎస్ జి ఎఫ్ జోనల్ క్రీడలు నిర్వహించునని జోనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్కాపురం సాంబరాజు తెలిపారు. మూడు మండలాల జోనల్ స్థాయి క్రీడల్లో పాల్గొనే ఎస్జిఎఫ్ జోన్ లెవెల్ టోర్నమెంట్ కం సెలక్షన్ 9 -10 -2025వ రోజున ఉదయం 9:30 గంటలకు అండర్ 14 ,అండర్ 17, బాల ,బాలికలు జడ్పిహెచ్ఎస్ చేల్పూర్ పాఠశాలనందు హాజరు కావాలని,అదేవిధంగా మండల కన్వీనర్లు, పీడీలు, పీఈటీలు 69వ ఎజిఎఫ్ క్రీడలకు హాజరై క్రీడలను విజయవంతంగా నిర్వహించాలని కోరారు.

# ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన యనమల...



**అక్షర విజేత కోటనందూరు :** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జరిగిన అగ్నిప్రమాదంపై తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు దిగ్భ్రాంతి వ్యఃక్తం చేసారు. రాయవరంలో బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన సంఘటనపై స్థానిక ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వర్రావును అడిగి తెలుసుకున్నారు.బాణాసంచా వర్క్ షాపులో సంభవించిన అగ్ని ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడం చాలా బాధాకరమని మృతులకు సంతాపం ప్రకటించారు. మృతుల కుటుంబాలను, గాయపడిన వారిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని యనమల అన్నారు తేటగుంట క్యాంప్ కార్యాలయం నుంచి పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఆరా తీసిన యనమల సహాయక చర్యలు చేపట్టాలని పార్టీ యంత్రాంగాన్ని కోరారు.

# రక్ష హాస్పిటల్ ను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** బుధవారం స్థానిక 45వ వార్డులో మిఠాయిపోట్లం స్వీట్స్ షాప్ సమీపంలో చింతరెడ్డి వినీల పాపిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్ష హాస్పిటల్ ను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు ఉండేలా నూతన హాస్పిటల్ ఏర్పాటు కావడం హర్షణీయమన్నారు.ప్రత్యేకంగా సూర్యాపేట పట్టణ ప్రజలకు అత్యవసర సమయంలో త్వరితగతిన వైద్యం అందేలా రక్ష హాస్పటల్ ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.హాస్పటల్ మేనేజ్మెంట్ చింతరెడ్డి వినీల పాపిరెడ్డి, మాట్లాడుతూ%ో% హాస్పిటల్లో 24 గంటలు అత్యవసర సేవలు, జనరల్ మెడిసిన్, గైనకాలజిస్ట్ వంటి విభాగాల్లో సేవలు అందించనున్నట్లు తెలిపారు. అధునాతన టెక్నాలజీ, అనుభవజ్ఞులైన వైద్యుల సహకారంతో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు తాము సిద్ధమని పేర్కొన్నారు. సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ, విశ్వసనీయ సేవలతో రక్ష హాస్పటల్ ప్రజలలో విశ్వాసం పొందేలా పనిచేస్తుందని తెలిపారు. ప్రజల సహకారంతో ఈ ఆసుపత్రిని ఈ ప్రాంతంలో ప్రముఖ వైద్య సంస్థగా తీర్చిదిద్దాలని సంకల్పించామని హాస్పటల్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్స్ కోల యశ్వంత్ కుమార్ (ఎంబిబిఎస్ ఎండి ఉస్మానియా), డాక్టర్ బి రేఖ(ఎంబిబిఎస్ ఎంఎస్ ఓ బి జి ఉస్మానియా), యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేట్ అభినయ్, డాక్టర్ రంగారెడ్డి, డాక్టర్ ప్రమీల, డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, డాక్టర్ ఆనంద్ దండ్గే, డాక్టర్ రమేష్ నాయక్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, యమ ప్రభాకర్, తోట శ్యాం ప్రసాద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల జ్ఞాపకార్థం దేవరకొండ మహాలక్ష్మి మహిళావృద్ధుల ఆశ్రమములో భోజనాలు ఏర్పాటు...







**అక్షరవిజేత, దేవరకొండ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సభ్యులు అల్లె పాండు రిటైర్డ్ ఉపకోశాధికారి వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం బుధవారం మహాలక్ష్మి మహిళా వృద్ధుల ఆశ్రమములో మాతలకు బిస్కెట్స్, పండ్లు పంపిణి చేసి మధ్యాహ్నం భోజనాలు అందజేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధమాతలకు భోజనాలు ఏర్పాటుచేయడంలో నాకు అవకాశం కల్పించిన మా కార్యదర్శి అంకం చంద్రమౌళికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. అంకం చంద్రమౌళి కార్యదర్శి మాట్లాడుతూ మా పెన్షనర్స్ సంఘం సభ్యులు తమ మనుమల పుట్టినరోజు సందర్భంగా, తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వృద్ధమాతలకు ఆహారం అందజేయడం, ఆశ్రమమునకు అవసరాలు తీర్చడం సంతోషాన్ని కలిగిస్తుంది అన్నారు. ఆశ్రమం కార్యదర్శి చెరిపల్లి జయలక్ష్మి, సహాయ కార్యదర్శి జాగ్రతి మాట్లాడుతూ పెన్షనర్స్ సంఘం వారు మా ఆశ్రమం నకు ఎన్నో విధాల సహాయ, సహకారాలు అందజేస్తున్నారు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లె పద్మ,ఆశ్రమం కేర్ టేకర్ పగిడిమర్రి జానకి, పెన్షనర్స్ మిత్రులు అప్పం వీరయ్య, అలంపల్లి శ్రీనివాస్, మౌలానా, బొల్లెద్దు లక్ష్మయ్య తదితరులు పాలుగోన్నారు.

# నోటీసులు ఇచ్చిన స్పందించని శ్రీచైతన్య యాజమాన్యం

## విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడితే ఉపేక్షించేది లేదు.

## త్వరలో మరో నోటీస్ కు సిద్ధం... మండల విద్య అధికారి హీర్య నాయక్.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** చిన్నారుల ప్రాణాలు లెక్క చేయకుండా ధనార్జనే దేయంగా శ్రీ చైతన్య పాఠశాలల వ్యాపారం కొనసాగుతుంది. శ్రీ చైతన్య పాఠశాల చిన్నారి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతూ నిబంధనలకు పూర్తి విరుద్ధంగా ఫైర్ ఎన్.ఓ.సి లేకుండానే పెట్రోల్ బంక్ కు ఆనుకొని గత కొన్ని సంవత్సరాలుగా ధనార్జనే ధ్యేయంగా పాఠశాలను నడుపుతూ అధికారులకు ముడుపులు చెల్లిస్తూ దొడ్డి దారిన అనుమతులు తెచ్చుకొని యదేచ్ఛగా విద్యతో వ్యాపారం చేస్తున్నారని, పెట్రోల్ బంక్ కి ఆనుకోని పాఠశాల నిర్వహించడం ఘోరమని, అగ్ని ప్రమాదాలు జరిగితే వందల సంఖ్యలో విద్యార్థుల ప్రాణాలు గాల్లో కలిసే అవకాశాలు ఉన్నాయని, తక్షణమే ఈ భవనం నుండి పాఠశాలను తరలించాలని విద్యార్థి సంఘాలు తల్లిదండ్రులు మేధావులు హెచ్చరిస్తున్నారు. పాఠశాలను అక్కడి నుంచి తరలించాలి లేదా పాఠశాల పర్మిషన్లు రద్దు చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**ఈ వారం రోజులలో మరో నోటీస్ పంపిస్తాం.**

ఇబ్రహీంపట్నం ఎంఈఓ హీర్య నాయక్ మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం శ్రీ చైతన్య పాఠశాలకు పక్కనే పెట్రోల్ బంక్ ఉన్నందున పాఠశాలకు ఫైర్ ఎన్ఓసి సర్టిఫికెట్ లేదు కాబట్టి తేదీ : 11 సెప్టెంబర్ 2025 రోజు ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ యాక్ట్ సెక్షన్ 20(4), సెక్షన్ 23(3) ప్రకారం చట్ట విరుద్ధంగా నడిపిస్తున్న శ్రీ చైతన్య పాఠశాలను సీజ్ చేయడం జరుగుతుందని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. త్వరలో మరో నోటీస్ కూడా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# పొన్నం వర్సెస్ అడ్లూరి... టీపీసీసీ చీఫ్ ఎంట్రీతో ముగిసిన వివాదం...



## అడ్లూరి లక్ష్మణకు క్షమాపణలు చెప్పిన పొన్నం ప్రభాకర్...

**అక్షర విజేత రాజేంద్రనగర్ :** తెలంగాణ రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్కుమార్ల మధ్య నెలకొన్న వివాదం ముగిసింది. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ జోక్యంతో ఈ వివాదం సద్దుమణిగింది.పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్లపై చెలరేగిన వివాదం మంగళవారం నాటకీయ మలుపు తిరిగింది. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయంపై దృష్టిసారించారు. ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్గౌడ్కు సూచించారు. ఈ క్రమంలోనే మహేష్ కుమార్ గౌడ్ బుధవారం రోజున తన నివాసంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్... ఇరువురు నేతల మధ్య సయోధ్య కుదిర్చారు. పార్టీ ప్రయోజనాల దృష్ట్యా కలిసి పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ... తాను అడ్లూరి లక్ష్మణ్ కుమార్ను ఏం అనలేదని, అయితే పత్రికల్లో వచ్చిన వార్తలతో ఆయన బాధపడిన దానికి క్షమాపణలు కోరుతున్నట్టుగా చెప్పారు. సామాజిక న్యాయం అంటేనే కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో పుట్టి పెరిగిన తాను గానీ, మంత్రి లక్ష్మణ్ కుమార్ గానీ... పార్టీ సంక్షేమం తప్ప ఎటువంటి దురుద్దేశం లేదని చెప్పారు. తాను ఆ మాట అనకపోయినా పత్రికల్లో వక్రీకరించిన దాని ప్రకారం ఆయన బాధ పడిన దానికి క్షమాపణలు కోరుతున్నట్టుగా తెలిపారు. తనకు అలాంటి ఆలోచన లేదని, తాను ఆ ఒరవడి లో పెరగలేని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తనకు ఆ సంస్కృతి నేర్పలేదని తెలిపారు.రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో రాహుల్ గాంధీ సూచన మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు పోరాటం జరుగుతుందని తెలిపారు. తామంతా ఐక్యంగా భవిష్యత్లో సామాజిక న్యాయం కోసం పని చేస్తామని తెలిపారు. మంత్రి లక్ష్మణ్కు వ్యక్తిగతంగా క్షమాపణలు చెప్తున్నానని చెప్పారు. కరీంనగర్లో మాదిగ సామాజిక వర్గం, తామంతా కలిసి పెరిగామని తెలిపారు. ఎలాంటి అపోహ ఉండవద్దని విజ్ఞప్తి చేస్తున్నట్టుగా పేర్కొన్నారు.

**అసలేం జరిగింది?**

ఆదివారం జరిగిన విలేకరుల సమావేశం ప్రారంభానికి కొన్ని నిమిషాల ముందు మంత్రి పొన్నం ప్రభాకర్ మరో మంత్రి వివేక్ వెంకటస్వామితో మాట్లాడుతూ... "మనకు టైమ్ అంటే తెలుసు, జీవితం అంటే తెలుసు... వాడొక దున్నపోతు, వాడికి ఏం తెలుసు?" అని అనడం వినిపించింది. అయితే పొన్నం ప్రభాకర్ ఎవరిని ప్రస్తావిస్తున్నారనేది స్పష్టంగా తెలియకపోయినా... ఈ అభ్యంతరకరమైన మాటలు మంత్రి లక్ష్మణ్ను ఉద్దేశించే చేశారని సోషల్ మీడియాలో ప్రచారం ప్రారంభమైంది. అయితే మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే ఆ ఊహాగానాలను ఖండించారు. తాను అడ్లూరి లక్ష్మణ్ గురించి మాట్లాడలేదని తెలిపారు.అయితే ఈ పరిణామాల నేపథ్యంలో పొన్నం ప్రభాకర్పై అడ్లూరి లక్ష్మణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఒక వీడియోను విడుదల చేశారు. తాను పొన్నం ప్రభాకర్ లాగా అహంకారంతో మాట్లాడనని చెప్పారు. తన దగ్గర డబ్బు లేదని... కానీ తనకు పార్టీపై నమ్మకం ఉందని తెలిపారు. ఆయన తన తప్పును గ్రహిస్తారని నమ్ముతున్నానని... తారు కాంగ్రెస్ నీతి, సిద్ధాంతం, జెండాను నమ్మే వ్యక్తినని తెలిపారు. తాను మంత్రి కావడం, తమ సామజిక వర్గంలో పుట్టడం తప్పా? అని ప్రశ్నించారు. పొన్నం తన తీరు మార్చుకోకపోతే జరిగే పరిణామాలకు ఆయనే బాధ్యత వహించాలి అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.అదే సమయంలో మరో మంత్రి వివేక్ సైతం తన పట్ల వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. తాను పక్కన కూర్చుంటే వివేక్ లేచి వెళ్లిపోతున్నాడని... ఇది ఎంత వరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. ఈ విషయాలను కాంగ్రెస్ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని... తాను త్వరలోనే పార్టీ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జునఖర్గేలను కలుస్తానని తెలిపారు.ఈ వివాదం తీవ్ర దుమారం రేపుతుండటంతో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మంగళవారం రోజున పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్లతో వేర్వేరుగా ఫోన్లో మాట్లాడారు. తాజాగా బుధవారం ఇరువురి నేతలతో సమావేశమై సయోధ్య కుదిర్చారు.



# దృష్టిలోపం గల విద్యార్థినివిద్యార్థులకు ఇండియన్ ఆయిల్ సంస్థ వారు సహాయ ఉపకరణాలు అందజేత...







**అక్షర విజేత కోటనందూరు :** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం ఏక్ కదం అవుర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇండియన్ ఆయిల్ స%శీ%స్థ వారి సహాయ సహకారాలతో ఆంధ్రప్రదేశ్ లో ఉన్న దృష్టిలోపం గల పిల్లలకు ఇచ్చిన సహాయ ఉపకరణాలు అంటే బ్రెయిలీ కిట్, మొబైల్ ఫోన్ వాటి తో పాటు ఓరియంటేషన్ అండ్ మొబిలిటీ ట్రైనింగ్, సెన్సరీ ట్రైనింగ్, డైలీ లివింగ్ స్కిల్స్ యొక్క ఉపయోగం విద్యార్థులకు ఎంతవరకు ఉపయోగపడుతుంది అనే విషయాన్ని పరిశీలించడానికి ఇండియన్ ఆయిల్ సంస్థ నుంచి జనరల్ మేనేజర్ జీ.వి. సత్యనారాయణ , చీఫ్ మేనేజర్ మిథున్ , మేనేజర్ సీతారాం మరియు ఏక్ కదం అవుర్ ఫౌండేషన్ నుంచి ఆంధ్ర తెలంగాణ కోఆర్డినేటర్ శ్రీను , ఆంధ్ర కోఆర్డినేటర్ సాయిరాం గారు, డిజిటల్ ట్రైనర్ చంద్ర కిరణ్ , కంప్లైంట్స్ కోఆర్డినేటర్ సాయి అచ్చుత్ వచ్చి పిల్లలతో మాట్లాడి వాళ్ళ అభివృద్ధిని పరిశీలించి, తల్లితండ్రుల అభిప్రాయాలను తెలుసుకొని విద్యార్థుల అభివృద్ధి చూసి చాలా సంతోషించారు. ఇండియన్ ఆయిల్ సంస్థ వారు అందించిన ఉపకరణాల వలన విద్యార్థులు నేర్చుకుంటున్న తీరుని, పిల్లల ఆనందాన్ని చూసి చాలా గర్వపడ్డారు. ఆంధ్రప్రదేశ్ లో ఇంత మంచి కార్యక్రమం చీకటిలో మగ్గిపోతున్న వారి జీవితంలో వెలకట్టలేని వెలుగును, ఆనందం, కాన్ఫిడెన్స్ నింపిన ఈ సంస్థలకు మేము ఎంతో రుణపడి ఉంటామని తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇంత మంచి గొప్ప ప్రోగ్రాం మా ఆంధ్రప్రదేశ్ లో కూడా ఇంప్లిమెంట్ చేసినందుకు దృష్టిలోపం గల విద్యార్థుల అభివృద్ధికి సహాయపడుతున్న ఏక్ కదం అవుర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇండియన్ ఆయిల్ స%శీ%స్థ వారు చేస్తున్న సహాయ సహకారాలకు పిల్లలు, వారి తల్లిదండ్రులు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. జీ.వి.సత్యనారాయణ మాట్లాడుతూ దృష్టిలోపం గల విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపి వారి భవిష్యత్తుకి పునాదులు వేసే కార్యక్రమం జరుగుతున్నందుకు వాళ్ళ అభివృద్ధి చూసి ఈ కార్యక్రమం ముందుకి తీసుకుని వెళ్లడానికి వారి సంస్థ యొక్క సహాయం ఎప్పుడూ ఉంటుందని ఈ కార్యక్రమం ఈ విధంగానే విజయవంతంగా నడిపించి పిల్లల యొక్క బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడానికి ఒక్క అడుగు ముందుకు వేసి వాళ్లకి వెన్నంటే ఉండి నడిపిస్తామని తెలియజేశారు. విద్యార్థుల ఆశయాలు నెరవేర్చుకోవడానికి ఐ ఓ సి ఎల్ ఎప్పుడు ముందుంటుందని పిల్లల కృషికి తోడుగా ఉంటూ వాళ్ళ ఆశయ సాధనలో అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.



# చిలకలూరిపేట మండల స్థాయిలో వేద విద్యార్థులు చదరంగము మరియు రన్నింగ్ లో ఎంపిక







**అక్షర విజేత చిలకలూరిపేట :** చిలకలూరిపేట స్థానిక వేద విద్యార్థులు మండల స్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలోజరిగిన చెస్ కాంపిటీషన్ పోటీలలో వేద విద్యార్థి షేక్ అబ్దుల్ కరీం , శశికాంత్ డివిజన్ లెవల్ లో ఎంపిక అయినారు. అలాగే పరుగు పందెంలో పదో తరగతి విద్యార్థి కీర్తి ఎంపిక అయినది .ఈ సందర్భంగా ఎంపికైనటువంటి విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ శ్రీగిరి పెర్సీస్వరూప ప్రత్యేకంగా అభినందించారు .ఒకవైపు విద్యలో రాణిస్తూ క్రీడలు పట్ల ఆసక్తితో ముందుకు వెళుతున్నటువంటి విద్యార్థుల భవిష్యత్తులో అత్యున్నతమైన శిఖరాలను అధిరోహించగలరని తెలిపారు. అలాగే పాఠశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ సత్య దీప్తి విద్యార్థుల ఉద్దేశించి క్రీడా స్ఫూర్తి మానసిక విలాసాన్ని అలాగే విద్యలో ఉన్నత శిఖరాల నదిరోహంచడానికి ఒక పునాదిగా మారుతుందని తెలిపారు .చదరంగము అనేటువంటిది మేధో సంపత్తికి ఆలోచన దృక్పథాన్ని పెంచడానికి ఎంతో దోహదం చేస్తుందని తెలిపారు. అలాగే పాఠశాల ఆపరేషన్ హెడ్ జోసెఫ్ ఎంపికైన విద్యార్థులను అభినందించారు .పాఠశాల ప్రిన్సిపాల్ డేనియల్ క్రీడా స్ఫూర్తి విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధిని ఆపాదించబడుతుంది .దానిలో చదరంగం అనేటువంటిది మేధో సంపత్తిని ఆలోచన దృక్పథాన్ని పెంచుతుంది అన్నారు. అలాగే పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి వ్యాయామ ఉపాధ్యాయులు పీ మనోహర్ విద్యార్థులను అభినందించారు .అలాగే ఉపాధ్యాయ సిబ్బంది ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులు కొనియాడారు.

# వేములవాడ ఏరియా ఆసుపత్రిలో 24 గంటల్లో 20 ఆపరేషన్లు విజయవంతం



## వైద్యులు, సిబ్బందిని అభినందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**అక్షర విజేత వేములవాడ :** వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి వైద్యులు 24 గంటల వ్యవధిలో వరుసగా 20 శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేయడం పట్ల రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వైద్య బృందాన్ని, సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పేద మరియు మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు.. ఈ దిశగా ప్రభుత్వ ఆసుపత్రులు ఆధునిక పరికరాలు, సిబ్బంది, వసతులతో బలోపేతం అవుతున్నాయని తెలిపారు..వేములవాడ ఆసుపత్రి వైద్యులు చూపిన నిబద్ధత ప్రశంసనీయం అని తెలిపారు.ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగి సమయానికి చికిత్స పొందేలా వైద్యులు మరింత కృషి చేయాలని విప్ సూచించారు. ఆధునిక వైద్య సేవలతో పాటు శుభ్రత, రోగి సేవ ధోరణిలో కూడా ఈ ఆసుపత్రి ఆదర్శంగా నిలవలన్నారు.వైద్య విభాగం పర్యవేక్షకుడు డాక్టర్ పెంచలయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆపరేషన్లు విజయవంతంగా పూర్తికావడం పట్ల వైద్యులను సహాయక సిబ్బంది అందరికీ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

# యస్.బి.ఐ.టి. లో ఉత్సాహంగా కల్చరల్ వేడుకలు







**అక్షర విజేత ఖమ్మం:-** స్థానిక స్వర్ణభారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (యస్.బి.ఐ.టి.) అటానమస్ కళాశాలలో ఓటీటీ ప్లాట్ఫామ్ 'ఆహా' ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు ఇండియన్ ఐడల్ కార్యక్రమంలో పోటీ పడుతున్న గాయకులు అద్భుతమైన సంగీత ప్రదర్శన ఇచ్చారు. ఈ కార్యక్రమం కళాశాల విద్యార్థులందరికి ఉత్సాహభరితమైన అనుభూతిని కలిగించింది. పోటీదారులైన ధీరజ్, బృందా, పవన్ కళ్యాణ్, దర్శన్ నారాయణ తాజా పాపులర్ పాటలను సోలో మరియు గ్రూప్ గా ఆలపించి విద్యార్థుల మనసులను ఆకట్టుకున్నారు. విద్యార్థులు ఉత్సాహంగా చప్పట్లు కొడుతూ, పాటలకు తోడుగా పాడుతూ కార్యక్రమాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులు తమ కఠినమైన అకాడమిక్స్ నుండి రిలాక్స్ అవడానికి చాలా ఉపయోగపడతాయి అన్నారు. మా యస్.బి.ఐ.టి. లో విద్యార్థులు విద్యతో పాటు ఇతర రంగాలలో కూడా చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహిస్తామని, ఇది వారి ఆత్మ విశ్వాసం, సృజనాత్మకత మరియు పరిపక్వతను పెంపొందిస్తుంది అన్నారు. కార్యక్రమం చివరిలో విద్యార్థులు ఈ తరహా ఉత్తేజభరిత కార్యక్రమాన్ని నిర్వహించిన కళాశాల యాజమాన్యానికి ధన్యవాధాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి, ప్రిన్సిపాల్ డా? జి. రాజ్ కుమార్, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా౹౹ ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, హెచ్.ఒ.డిలు. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నలంద పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ మానసిక ఆరోగ్యంపై అవగాహన





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ మానసిక ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపల్ పరిధిలోని బొంగులూరు నలంద గ్రామర్ హై స్కూల్ లో బుధవారం లయన్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 320ఎ ఆధ్వర్యంలో మెంటల్ హెల్త్ అండ్ వెల్లబీయింగ్ అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా 9వ తరగతి, 10వ తరగతి విద్యార్థులకు మెంటల్ వెల్నెస్ సపోర్టు టూ స్టూడెంట్స్ అనే అంశంపై ముఖ్య అతిథిగా హాజరైన డిస్టిక్ గవర్నర్ మహేంద్ర కుమార్ రెడ్డి లయన్ ఉపన్యాసం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ చైర్మన్ లయన్ కోట్ల రాంమోహన్, డిస్టిక్ జెట్ కోఆర్డినేటర్ లయన్ కె.యాదయ్య గౌడ్, రీసన్ చైర్ పర్సన్ లయన్ భరత్ రాజ్, జోన్ చైర్ పర్సన్ బ్రిడ్జ్ కిషోర్ సింగ్ ఠాకూర్, నలంద పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెల్లి వెంకటేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బాకీ కార్డు పంపిణీ చేసిన ఒంటెద్దు నర్సింహారెడ్డి




**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటికి తిరిగి పంపిణీ చేసిన హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి ప్రజలతో మాట్లాడుతూ "ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా కాంగ్రెస్ పార్టీ ఏ మొఖం పెట్టుకొని ప్రజల వద్ద ఓట్లు అడుగుతోంది? అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్పై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ను తిప్పికొట్టడం ఖాయం" అని అన్నారు. భార్యకు ఫ్రీ బస్సు ఇస్తూ, భర్తకు డబుల్ రేట్లు విధించడం, పిల్లల బస్ పాస్ ఛార్జీలను పెంచడం కాంగ్రెస్ ప్రభుత్వ మోసం అని పేర్కొన్నారు. అలాగే స్థానిక సంస్థ ఎన్నికల్లో ఓటు అడగటానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులకు "ముందు బాకీ కార్డ్ చూపించండి" అని ప్రజలు చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గుగూలోతు కృష్ణ నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, నియోజకవర్గ సీనియర్ నాయకులు కేఎల్ఎన్ రెడ్డి, మండల నాయకులు గుత్తికొండ వెంకటరమణారెడ్డి, కీతా రామారావు, మాశెట్టి శ్రీహరి, పెండెం వీరయ్య, పెండెం వేంకటరములు, మండల అధికార ప్రతినిధి రామ్ సైదులు, మాజీ సర్పంచ్ గాలి రామకృష్ణ, కర్నాటి నాగిరెడ్డి, నల్లపాటి భాస్కర్, బోలిశెట్టి సుధీర్, పంగా వీరాస్వామి, మాజీ ఎంపీటీసీ మేకల స్రవంతి శోభన్ బాబు, కడియం స్వప్న, కడియం నళిని వెంకటరెడ్డి, కడప ఇసాక్, మహాలక్ష్మి గోవింద్, సీనియర్ నాయకులు కుక్కునూరి అంజయ్య, బాణోతు వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రధాని సైదులు, ఏల్గూరి సత్యనారాయణ రెడ్డి, మామిడి వెంకటేశ్వర్లు, మేకల వెంకటేశ్వర్లు, చామకూరి అంజి గౌడ్, శవ్వ అనిల్, ధారవత్ నారాయణ, కేశగాని నాగయ్య, దోంతగాణి రాంబాబు, వాంకుడోత్ యల్లయ్య, ముంగి అచ్చయ్య, అత్తి మధు, గడ్డం అనిల్, బేక్కం విజయ్, సోషల్ మీడియా సభ్యులు తెలబాటి నరేష్, పెండెం వినోద్, షేక్ రాజ్ మహ్మద్, బండ్ల గోపాల్, కానుగు నగేష్, పెండెం సుందరయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది

# సోలార్ విద్యుత్ తో పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చు




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** సోలార్ విద్యుత్ తో పర్యావరణాన్ని పరిరక్షించు కోవచ్చునని బిఆర్ఎస్ జిల్లా నాయకులు ప్రభాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి జీడి బిక్షం అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కుడా కూడ రోడ్డులో గల రిషిక సోలార్ ఎనర్జీ సిస్టం కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. సోలార్ సిస్టంతో అనేక లాభాలు ఉన్నాయని ముఖ్యంగా కరెంటు బిల్లు 95 శాతం వరకు తగ్గించుకోవచ్చు అన్నారు. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ 78 వేల వరకు ఇస్తుందని అదేవిధంగా 90% బ్యాంకు లోన్స్ సౌకర్యం కలదన్నారు. మిగులు విద్యుత్ అమ్మకం ద్వారా అధిక ఆదాయం పొందే అవకాశం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా రిషిక ఎనర్జీ సిస్టం ప్రైవేట్ లిమిటెడ్ ఎండి వడ్లకొండ రమేష్ గౌడ్ మాట్లాడుతూ సోలార్ పై పెట్టె పెట్టుబడి మూడు నుంచి నాలుగు సంవత్సరాలలో తిరిగి వచ్చే అవకాశం ఉందన్నారు. 25 సంవత్సరాల పాటు వారంటీ ఉంటుందని ఇంటి ఆస్తి విలువ కూడా పెరిగే అవకాశం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రిషిక ఎనర్జీ సిస్టం ప్రైవేట్ లిమిటెడ్ సూర్యాపేట జిల్లా డీలర్ రత్నావత్ రాంబాబు,ఇషిక ఎనర్జీ సిస్టం ప్రైవేట్ లిమిటెడ్ హెచ్ఆర్ జోష్ణ రావు, మూర్తి డీలర్లు ప్రశాంత్, నరేష్, శివ, రమేష్, అఖిల్, నాయకులు రత్నావత్ నాగరాజు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ షీ టీమ్స్

### షీ టీమ్స్,సైబర్ నేరాలపై అవగాహన

### మఠంపల్లి పీస్ పరిధి

### ఎస్పీ కె నరసింహా ఐపిఎస్

### డీస్పీ శ్రీధర్ రెడ్డి

### ఎస్ ఐ మల్లేష్





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు కోదాడ సబ్ డివిజన్ డీస్పీ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మఠంపల్లి గురుకుల పాఠశాల మరియు కళాశాలలో విద్యారినిలకు షీ టీమ్స్, మహిళల భద్రత, బాలికా చైతన్యం,సైబర్ నేరాలపైన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎస్ ఐ మల్లేష్ మాట్లాడుతూ మహిళలపై వేధింపులు జరిగితే షీ టీం వాట్సాప్ నంబర్ 8712686056లికు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు టీ సేఫ్లి యాప్ పై విద్యార్థినిలు అవగాహన కలిగియుండాలని అన్నారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డీపీ లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గురుకుల కళాశాల ప్రిన్సిపల్ సుష్మా , వైస్ ప్రిన్సిపల్ స్వాతి,షి టీమ్ సిబ్బంది కవిత, సాయి జ్యోతి, నాగేంద్ర బాబు, పోలీస్ కళా బృందం ఇన్చార్జి యల్లయ్య, సభ్యులు గోపయ్య, చారి, సత్యం, కృష్ణా, నాగార్జున, విద్యార్థినీలు మరియు ఉపాధ్యాయనిలు పాల్గొన్నారు.

# భార్యాభర్తల గొడవ చివరికి భార్య..?

### క్షణికావేశంలో టర్పెంటు ఆయిల్ మీనా పోసుకొని నిప్పంటించుకుని వివాహిత మృతి

### సుమారు 3 గంటల 45 నిమిషాల పాటు మృత్యువుతో పోరాటం



**అక్షర విజేత ఉమ్మడి గోపాల్పేట్:** వనపర్తి జిల్లా ఏదుల మండలంలో ఓ మహిళ టర్పెంటు ఆయిల్ మీన పోసుకొని నిప్పంటించుకొని మృతి చెందిన ఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. స్థానిక ఎస్సై నరేష్ కుమార్ వివరాల ప్రకారం ఏదుల మండల కేంద్రానికి చెందిన కాతోజు గీత (32) అదే గ్రామానికి చెందిన రామాచారి తో 15 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఒక ఆడ అలాగే ఒక మగ సంతానం పిల్లలు కలరు 7-10-2025 రోజు మధ్యాహ్నం 1:00 గంటల సమయంలో భార్య గీత భర్త రామాచారి గొడవపడి క్షణికావేశంలో గీత ఇంట్లోకి వెళ్లి తలుపులు మూసుకొని ఇంట్లో ఉన్న టర్పెంటు ఆయిల్ మీన పోసుకొని నిప్పంటించుకోగా అట్టి మంటలకు తాళలేక తానే ఇంట్లో నుండి గడియ తీసుకొని బయటికి రావడం జరిగింది. తర్వాత గీత భర్త అలాగే చుట్టుపక్కల వారు అట్టి మంటలను ఆర్పి వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి చేర్పించగా చికిత్స పొందుతూ 7-10-2025 రోజు సాయంత్రం అందాల 4 గంటల 45 నిమిషాల సమయంలో అనగా సుమారు 3 గంటల 45 నిమిషాలు మృత్యువుతో పోరాడి మరణించడం జరిగింది. మృతురాలి అన్న నరసింహ చారి దరఖాస్తుపై కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం మృతురాలి శవాన్ని వారి కుటుంబ సభ్యులకు అప్పగించడమైనదని ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు

# జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన

### టిడబ్ల్యుజెఎఫ్, టి యు డబ్ల్యూ జె ఎఫ్ (143) నాయకులు



**అక్షర విజేత/పరకాల ప్రతినిధి :** నడికూడ మండలంలోని చౌటుపర్తి గ్రామానికి చెందిన జర్నలిస్టు తోట సుధాకర్ కుటుంబాన్ని టి డబ్ల్యూ జె ఎఫ్ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. సుధాకర్ తల్లి తోట వెంకటమ్మ ఇటీవల మృతి చెందారు.విషయం తెలుసుకున్న టిడబ్ల్యుజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు దామెర రాజేందర్, 143 రాష్ట్ర నాయకులు మెందు రవీందర్, టి డబ్ల్యూ జె ఎఫ్ పరకాల డివిజన్ అధ్యక్షులు కోగిల చంద్రమౌళి, టిడబ్ల్యూజేఎఫ్ అనుబంధ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు గూడెల్లి నాగేంద్ర బుధవారం నడికూడ మండలంలోని చౌటుపర్తిలో వారి కుటుంబ సభ్యులను తరమర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం వెంకటమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లంపేట రోడ్డు విస్తరణ, చెరువు అభివృద్ధి పనులకు హెచ్ఎండిఏ గ్రీన్ సిగ్నల్



**అక్షర విజేత,దుండిగల్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ లోని మల్లంపేట గ్రామంలో రోడ్డు విస్తరణ, చందన్ చెరువు కట్ట మరమ్మత్తు, చెరువు సుందరీకరణ, అలాగే చెరువు పక్కన ఉన్న మురికి నీరు చెరువులోకి వెళ్లకుండా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు గత కొంతకాలంగా కోరుకుంటున్నారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే కలిసి హెచ్ఎండిఏ కమిషనర్కు లేఖ అందజేశారు. గ్రామ ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను వివరించిన 21వ వార్డు కౌన్సిలర్ మాజీ ఎంబరి లక్ష్మీ ఆంజనేయులు ముదిరాజ్, మాజీ వార్డు మెంబర్ కొంగర నరారి, శ్రీనివాస్ ముదిరాజ్ స్వయంగా హెచ్ఎండిఏ కార్యాలయానికి వెళ్లి అందజేశారు. హెచ్ఎండిఏ కమిషనర్ లేఖను పరిశీలించి, మల్లంపేట గ్రామ రోడ్డు విస్తరణ, నాళాల నిర్మాణం మరియు చెరువు అభివృద్ధి పనులను తక్షణమే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేకి మరియు హెచ్ఎండిఏ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఓటు చోర్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

### టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** కాంగ్రెస్ పార్టీ చేపట్టిన "ఓటు చోర్" కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇన్ఛార్జ్, కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జ్ బండి రమేష్ పిలుపునిచ్చారు. మేడ్చల్ జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం ఏఐసిసి అగ్రనాయకత్వం సూచనల మేరకు రాష్ట్రంలో ప్రజా అవగాహన ఎమ్మార్పీఎస్సీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ పార్టీ బలంగా ఉంటేనే ప్రభుత్వం బలపడుతుందని అన్నారు. ప్రభుత్వం బాగుంటేనే ప్రజలకు సంక్షేమ పథకాలు సజావుగా అమలు అవుతాయని తెలిపారు. 'ఓటు చోర్' కార్యక్రమాన్ని భారీ స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రతి నియోజకవర్గం నుండి లక్ష సంతకాల సేకరణ చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. నాయకులు, కార్యకర్తలు గట్టిగా కృషి చేసి పార్టీ అధిష్ఠానం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్ఛార్జిలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.


# పోషణ అభియాన్ లో భాగంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించిన సూపర్వైజర్ వసుమతి.!!



**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని చిన్న గొట్టిముక్ల గ్రామంలోని కొత్త కాలనీలో అంగన్వాడి కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే చేతి పరిశుభ్రత పై ప్రతిజ్ఞ సూపర్వైజర్ వసుమతి, మరియు రజిత కలిసి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ వసుమతి మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యంగా ఉండాలి అంటే చేతులను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని పిల్లలకు మరియు అంగన్వాడి టీచర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రజిత మరియు పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# సుప్రీమ్ కోర్ట్ సి,జె పై దాడి అంటే దేశ గౌరవంపై దాడి

### భూక్య సంతోష్ నాయక్.



**అక్షరవిజేత,తుర్కపల్లి :** తుర్కపల్లి మండల కేంద్రంలో ప్రజాసంఘ నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో లంబాడి హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ సుప్రీమ్ కోర్ట్ మన రాజ్యాంగానికి రక్షకుడు.అది మన ప్రజాస్వామ్యానికి ప్రాణం, న్యాయం కోరిన ప్రతి పౌరుడి చివరి ఆశ్రయం.అక్కడే మన హక్కులు, స్వేచ్ఛలు, న్యాయమన్న విశ్వాసం నిలుస్తాయి.అలాంటి మహత్తరమైన సంస్థకు నాయకత్వం వహిస్తున్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై,కేవలం వ్యక్తిగత దాడి కాదు,ఇది భారత రాజ్యాంగం మీద దాడి,ప్రజాస్వామ్యం మీద దాడి న్యాయం మీద దాడి భారతదేశానికే ఘోర అవమానం, న్యాయస్థానం స్వతంత్రంగా ఉంటేనే ప్రజాస్వామ్యం నిలుస్తుంది, న్యాయమూర్తి గౌరవం కూలిపోతే, దేశ ప్రతిష్ఠ కూలిపోతుంది ఇది ప్రతి భారతీయుడి అవమానం అని అన్నారు. సీజే కే భద్రత లేకుంటే సామాన్య ప్రజలకు భద్రత ఎలా కల్పిస్తారు అని అన్నారు.సీజే పై దాడి చేసిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు మోత్కుపల్లి రవి,దేవరుప్పల ఐలయ్య, శివా నాయక్, రామచందర్,మైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## టీ సేఫ్ అప్ యొక్క ప్రాముఖ్యత మరియు మహిళపై జరిగే సైబర్ నేరాలపై అవగాహన సదస్సు






**అక్షరవిజేత, పరకాల :** ఉమ్మడి వరంగల్ లోని గవర్నమెంట్ హై స్కూల్ న్యూ శ్యాంపేట్ జాగీర్ నందు షీ టీం వరంగల్ వారి అవగాహన సదస్సు నిర్వహించారు. షీ టీమ్ వరంగల్ సీఐ కే. సుజాత ఆధ్వర్యంలో మహిళలపై జరిగే నేరాలు, ఘోరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో. వాటి నుండి ఇలా బయటపడాలో జాగ్రత్తతో మెలగడం వల్ల మహిళల మీద జరిగే నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ షీ టీమ్ కానిస్టేబుల్ కంచి వంశీ కృష్ణ తెలియజేశారు హన్మకొండ లోని గవర్నమెంట్ హై స్కూల్ న్యూ శ్యాంపేట్ జాగీర్ స్కూల్లో దాదాపు నూరు మంది విద్యార్థి,విద్యార్థినిలతో మహిళలపై జరిగే అఘాయిత్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ సందర్భంగా వరంగల్ షీ టీమ్ కానిస్టేబుల్ వంశీకృష్ణ మాట్లాడుతూ అమ్మాయిలు సోషల్ మీడియాలో అపరిచితులతో వ్యక్తిగత ఫొటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాల పై అవగాహనా కలిగి ఉండాలని, తెలియని ప్రదేశాలకు ఒంటరిగా ప్రయాణం చేయవలసి వచ్చినప్పుడు అందరు టీ-సేఫ్ ఆప్ ను ఉపయోగించుకోవాలని, టీ-సేఫ్ ఆప్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, ఉద్యోగాలు చేసే మహిళలకు తాము పనిచేసే ప్రదేశాలలో అసభ్యకరంగా ప్రవర్తించే వారి పట్ల, ఆకతాయుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఎవరైనా మహిళలపై అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా వెంటనే షీ టీమ్ వరంగల్ పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ 1930 కి ఫిర్యాదు చేయాలని, మా షీ టీమ్ మొబైల్ నంబర్స్ సీపీ వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్ఐ గారి వాట్సాప్ నెంబర్ 8712685270 కు ఫిర్యాదు చేయాలనీ, చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గౌట్ హై స్కూల్ న్యూ శ్యామ్ పేట్ జాగీర్ హెడ్ మాస్టర్ మరియు ఉపాధ్యాయులు మరియు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కే సుజాత షి టీమ్ కానిస్టేబుల్ కంచి వంశీకృష్ణ, ఎండీ. ఇమ్రాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు మరియు పోక్స్ చట్టాలపై అవగాహన





**అక్షరవిజేత., చింతలపూడి :** చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం సైబర్ నేరాలు మరియు పోక్స్ చట్టాలపై కళాశాల ఈగల్ క్లబ్ మరియు పట్టణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. యువత చెడు వ్యసనాలకు బానిసలై, సులభ మార్గంలో డబ్బు సంపాదనకు తప్పుడు మార్గాలు అవలంబించి సైబర్ నేరాలకు బలవుతున్నారని, అలా కాకుండా సన్మార్గంలో ప్రయాణించాలని చింతలపూడి ప్రాంత సర్కిల్ ఇన్స్పెక్టర్ టి క్రాంతి కుమార్ తెలియజేశారు. ఓటీపీలు, లింక్స్, లోన్ యాప్లు, ఆన్లైన్ గేమ్స్, బెట్టింగులు, ద్వారా సైబర్ నేరలు, అలాగే చదువుకోవలసిన వయసులో ప్రేమ పేరుతో ఫోక్స్ చట్టం అతిక్రమించి నేరాలకు యువత బలవుతున్నారని, వీటి పట్ల అప్రమత్తంగా ఉండాలని చింతలపూడి పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కే సతీష్ కుమార్ చట్టాలపై అవగాహన కల్పించారు. చట్టాలపై అవగాహన పెంచుకొని సన్మార్గంలో నడిచినప్పుడు మాత్రమే నేటి యువత భవిష్యత్తు లో మంచి పౌరులుగా వెలుగొందుతారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఈగల్ క్లబ్ సమన్వయకర్తలు డాక్టర్ ఏ. వెంకటేశ్వరరావు, లెఫ్టినెంట్ జీ.జై.మౌనిక, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్ జె కె నరేంద్ర కుమార్, కానిస్టేబుల్ టి రమేష్ వివిధ విభాగ అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సుప్రీమ్ కోర్ట్ సి,జె పై దాడి అంటే దేశ గౌరవంపై దాడి

### భూక్య సంతోష్ నాయక్.



**అక్షరవిజేత,తుర్కపల్లి :** తుర్కపల్లి మండల కేంద్రంలో ప్రజాసంఘ నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో లంబాడి హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ సుప్రీమ్ కోర్ట్ మన రాజ్యాంగానికి రక్షకుడు.అది మన ప్రజాస్వామ్యానికి ప్రాణం, న్యాయం కోరిన ప్రతి పౌరుడి చివరి ఆశ్రయం.అక్కడే మన హక్కులు, స్వేచ్ఛలు, న్యాయమన్న విశ్వాసం నిలుస్తాయి.అలాంటి మహత్తరమైన సంస్థకు నాయకత్వం వహిస్తున్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై,కేవలం వ్యక్తిగత దాడి కాదు,ఇది భారత రాజ్యాంగం మీద దాడి,ప్రజాస్వామ్యం మీద దాడి న్యాయం మీద దాడి భారతదేశానికే ఘోర అవమానం, న్యాయస్థానం స్వతంత్రంగా ఉంటేనే ప్రజాస్వామ్యం నిలుస్తుంది, న్యాయమూర్తి గౌరవం కూలిపోతే, దేశ ప్రతిష్ఠ కూలిపోతుంది ఇది ప్రతి భారతీయుడి అవమానం అని అన్నారు. సీజే కే భద్రత లేకుంటే సామాన్య ప్రజలకు భద్రత ఎలా కల్పిస్తారు అని అన్నారు.సీజే పై దాడి చేసిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు మోత్కుపల్లి రవి,దేవరుప్పల ఐలయ్య, శివా నాయక్, రామచందర్,మైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అంబటి శివరత్నమ్మకు నివాళులర్పించిన టీ జె యు జిల్లా అధ్యక్షులు షానూర్



**అక్షరవిజేత,తుర్కపల్లి :** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలానికి చెందిన సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షులు, సూర్య తెలుగు దినపత్రిక జిల్లా ఇన్చార్జి, ప్రముఖ వైద్యులు లయన్ అంబటి చెన్న కిష్టయ్య మాతృమూర్తి కీర్తిశేషులు అంబటి శివరత్నమ్మ దశదినకర్మ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వారితోపాటు జర్నలిస్టులు కొండల్, నాగరాజు పాండు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సిగ్గుండాలి బడుగు బలహీన వర్గాల ఉత్తమ విద్యార్థులను ఇంత కఠినంగా ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వం వెంటనే వీరి సమస్యలను పరిష్కరించాలి








### బిజెపి నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు

### బీఏఎస్ స్కాలర్‌షిప్‌ల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వంపై డిమాండ్

### విద్యార్థులు మరియు విద్యార్థుల యొక్క తల్లితండ్రులకు మద్దతు తెలిపిన భాజపా నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు

**అక్షర విజేత ఉమ్మడి వరంగల్ ప్రతినిధి :** బీఏఎస్ స్కాలర్‌షిప్‌లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్, పిడిఎస్యూ, ఎంఎస్ఎఫ్, ఏబీఎస్ఎఫ్ మరియు ఐక్య విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం వరంగల్ కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా నిర్వహించి, కలెక్టర్ డి ఆర్ వో విజయలక్ష్మికి వినతిపత్రం అందజేయడం జరిగింది. విద్యార్థుల తరపున ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొని మద్దతు తెలిపిన బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు అండగా ఉంటామని ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పి, విద్యార్థి వర్గాల విశ్వాసాన్ని వమ్ము చేశారు. విద్యాశాఖ మంత్రి లేని రాష్ట్ర ప్రభుత్వం, దిశా లేకుండా నడుస్తున్న ఓ గుడ్డి నౌకలా మారింది. విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెట్టే విధంగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తోంది, అని తీవ్రంగా విమర్శించారు. ప్రదీప్ రావు మరోసారి ప్రభుత్వాన్ని ఉద్దేశించి అన్నారు. విద్యార్థులు సమాజంలో మార్పుకు మూలస్తంభాలు. వారి సమస్యలను విస్మరించడం అనేది రాష్ట్ర అభివృద్ధిని వెనక్కి నెట్టే చర్య. పెండింగ్‌లో ఉన్న అన్ని బీఏఎస్ స్కాలర్‌షిప్‌లను తక్షణం విడుదల చేయాలి. లేని పక్షంలో బీజేపీ విద్యార్థులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ముమ్మరం చేస్తుంది అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు విద్యార్థి సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు, వివిధ కళాశాలల విద్యార్థులు, విద్యార్థుల యొక్క తల్లితండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నినాదాలతో కలెక్టరేట్ పరిసరాలు మారుమోగాయి.

## ఎన్నికల హామీని విస్మరించిన కాంగ్రెస్ పార్టీ



కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ చేసిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని యాచారం మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) మార్నింగ్ వాక్ ద్వారా ప్రజలతో మమేకమయ్యారు. ఇంటింటికీ తిరిగి "కాంగ్రెస్ బాకీ కార్డు"లను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఉన్న బాకీని విడమర్చి (మహిళలకు, రైతులకు, యువతకు...) ఎంత బాకీ పడిందో తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజాపాలన పేరు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని ప్రజలు, ముఖ్యంగా మహిళలు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య సేవలుదేశానికే ఆదర్శం. రాష్ట్ర గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ మునస్వామి



**అక్షరవిజేత,రామకుప్పం :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారని అలాంటి కార్యక్రమాల్లో ఒక్కటైన యూనివర్సిటీ హెల్త్ స్క్రీనింగ్ టెస్ట్ కార్యక్రమం భారతదేశానికే ఆదర్శమని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ టీ మునుస్వామి పేర్కొన్నారు. బుధవారం అయిన మండల పరిధిలోని బల్ల మరియు ఆనిగానూరు గ్రామ సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ పిలుపుమేరకు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యూనివర్సల్ హెల్త్ స్క్రీన్ టెస్ట్ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రజలకు 42 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఈ స్క్రీనింగ్ టెస్ట్ లో పేర్లు నమోదు చేసుకున్న వ్యక్తులకు అన్ని రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించడమే కాకుండా మధుమేహం పరీక్షలు లివర్ ప్రొఫైల్ మరియు కిడ్నీ ప్రొఫైల్ కొలెస్ట్రాల్ ,సి బి సి మరియు పూర్తి రక్త పరీక్షలు చేసి ఫలితం ఇవ్వడం జరుగుతోందని వీరికి ఎలక్ట్రానిక్ మెడికల్ హెల్త్ ప్రొఫైల్ గా తయారుచేసి ప్రజలకు ఏదైనా సమస్యలు ఉంటే ఆన్లైన్ లో పెట్టడం జరుగుతుందని తద్వారా ప్రజలకు ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ముందుగా పసిగట్టి తగు చికిత్సలు మరియు సూచనలు చూసి ఇస్తారని సూచిస్తారని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి వారికి మెరుగైన చికిత్స అందించడానికి ప్రభుత్వం, అధికారులు సిద్ధంగా ఉన్నారని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేత యూనిట్ ఇంచార్జ్ రామమూర్తి, క్లస్టర్ ఇంచార్జ్ నాగభూషణం, ఎంపీపీ సులోచన గురప్ప, మాజీ సర్పంచ్ జయశంకర్, పార్టీ ముఖ్య నేతలు పత్ర సత్య ,మనీష్, మహేంద్ర నాయుడు, హనుమంతు, చంద్ర, విజలాపురం ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి డాక్టర్ పూజిత, అధికారులు బాలు, పుష్ప ,జ్యోతి ,సంధ్య, రాధా ,గ్లోరీ ,ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## గణపవరం హైస్కూల్‌లో మత్తు పదార్థాలపై పోలీసుల అవగాహన కార్యక్రమం


### యువత డ్రగ్స్, గంజాయికి దూరంగా ఉండాలినాదెండ్ల పోలీసులు



**అక్షర విజేత గణపవరం :** యువత ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలని నాదెండ్ల పోలీస్ స్టేషన్ అధికారులు సూచించారు. నాదెండ్ల పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో గణపవరం హైస్కూల్‌లో విద్యార్థులకు మాదకద్రవ్యాలపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, విద్యార్థి దశలో సరైన మార్గంలో పయనించాల్సిన అవసరం ఉందని తెలిపారు. మద్యం, గంజాయి, అలాగే వైట్‌నర్ (Whitener), సొల్యూషన్ వంటి రసాయనాలతో కూడిన పదార్థాలను సేవించడం వలన కలిగే ఆరోగ్య, మానసిక, సామాజిక నష్టాలను గురించి వివరించారు. ఈ రకమైన వ్యసనాలు జీవితాలను ఎలా నాశనం చేస్తాయో, కుటుంబాలకు ఎలాంటి దుష్ఫలితాలు కలుగుతాయో ఉదాహరణలతో తెలియజేశారు మద్యం (Liquor), గంజాయి (Ganja), వైట్‌నర్ (Whitener), సొల్యూషన్ (Solution) వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు ఉద్బోధించారు. ఎవరైనా మాదకద్రవ్యాలు విక్రయించినా, రవాణా చేసినా లేదా వాటిని సేవించడానికి ప్రేరేపించినా వెంటనే పోలీసులకు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. విద్యార్థులు తమ ఏకాగ్రతను చదువుపైనే పెట్టి, ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. మత్తు పదార్థాల గురించి ఎలాంటి సమాచారం తెలిసినా, భయం లేకుండా పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100కు కాల్ చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నాదెండ్ల పోలీసులు చేపట్టిన ఈ అవగాహన కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు అభినందించారు.

## మణికొండ లో అక్రమ నిర్మాణాల కూల్చివేత

### ప్రభుత్వ భూమి 500 గజాలు కబ్జా







**అక్షర విజేత రాజేంద్రనగర్ :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అక్రమ నిర్మాణాలపై గండిపేట రెవిన్యూ అధికారులు బుధవారం చర్యలు తీసుకున్నారు. 500 గజాలు లలో ఐదు ఇళ్లను జెసిబి సాయంతో కూల్చివేశారు. నార్సింగ్ పోలీసుల సమక్షంలో అక్రమ నిర్మాణాలను అధికారులు కూల్చివేతలు చేపట్టారు..నెమలినగర్ కాలనీలో ఐదు అక్రమ నిర్మాణాలకు ఎలాంటి అనుమతులు లేవు. ఒక్కో ఇల్లు 60 గజాల విస్తీర్ణంలో కట్టుకున్నారు.నిబంధనలకు విరుద్ధంగా ఈ నిర్మాణాలను కూల్చివేస్తున్న సమయంలో పెద్ద ఎత్తున స్థానికుల నుంచి నిరసన వ్యక్తమైంది.పోలీసులు జోక్యం చేసుకోవడంతో పరిస్థితి సద్దుమణిగింది.కూల్చివేతలతో బాటు అక్రమ నిర్మాణదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని రెవిన్యూ అధికారులు హెచ్చరించారు.టౌన్ ప్లానింగ్ అధికారి సంతోష్ సింగ్ గత కొన్ని రోజులుగా మణికొండలో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్నారు. మణికొండ చిత్ర పురి కాలనీలో ఏడు అనధికార విల్లాలను కూల్చివేశారు. మొత్తం 220 విల్లాలకు అన్ని అనుమతులున్నాయి. అదనంగా ఏడు అక్రమ విల్లాలు ఉన్నట్టు అధికారుల దృష్టికి వచ్చింది. గ్రౌండ్ ప్లస్ ఫస్ట్ ఫ్లోర్ కు అనుమతులు తీసుకుని మూడు ఫ్లోర్ల బిల్డింగ్ నిర్మించడంతో టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదుల ఆధారంగానే కూల్చివేశారు.

## ఎమ్మార్పీఎస్ ఎం.ఎస్.పి ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీల కమిటీ ఎన్నిక ఏకగ్రీవం



**అక్షరవిజేత, రామకుప్పం :** సమాజ హితమే ఎమ్మార్పీఎస్ ధ్యేయమని ఈ నినాదాన్ని గ్రామ స్థాయికి తీసుకెళ్లి కమిటీలను ఏర్పాటు చేయటంలో భాగంగా ఎం ఎస్ పి కుప్పం కో ఇన్చార్జ్ పి వెంకటేష్ మాదిగ ఆధ్వర్యంలో రామకుప్పం మండల ఇంచార్జ్ గోవిందప్ప మాదిగ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఇన్చార్జ్ ధనరాజుపల్లి కిషోర్ మాదిగ. మరియు చిత్తూరు జిల్లా అధ్యక్షులు ఎంపీ ప్రకాష్ మాదిగ. మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం 30 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగామహా జననేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తం గ్రామ కమిటీల నిర్మాణం శ్రీకారంచుట్టారు.ఎమ్మార్పీఎస్ 30 ఏళ్ళ ఉద్యమ ప్రస్థానంలో మందకృష్ణ మాదిగ గారు సాధించిన విజయాలు దాని ఫలాలు మాదిగ జాతితో పాటు యావత్ సమాజం ఏ విధంగా ఉపయోగించుకుంటుందనీ తెలియజేశారు మరియు ఈ నెల 17వ తేదీన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్తూరు జిల్లాకు వస్తున్న సందర్భంలో ఘనస్వాగతం పలికేందుకు సమాజంలో ఉన్న అన్ని వర్గాల వారు సిద్ధం కావాలని తెలియజేశారు. అనంతరం ముస్లిం మైనార్టీల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఎం ఎస్ పి ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షులుగా ఎస్ ఎం నాసిర్ భాష. ఉప అధ్యక్షులు రియాజ్ అహ్మద్. ఈ కార్యక్రమంలో జయప్ప మాదిగ. రమేష్ మాదిగ. జి వెంకటేష్ మాదిగ. రిజ్వాన్ భాషా. ఆఫీస్ భాష. తాసిన్ భాష. ముజాహిద్ భాష. సైదల్లి. ఎస్ ఆర్ అజ్జు. ఎస్ ఎం నవీద్ భాషా. మన సూర్ భాష. చాంద్ బాషా. జఫల భాష. ఫయాజ్ భాష. పాల్గొన్నారు.

## తుమ్మల క్యాంపు కార్యాలయంలో తుమ్మల, పువ్వాళ్ళ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు





**అక్షర విజేత ఖమ్మం:-** రఘునాథపాలెం ఈర్లపూడి గ్రామాలకు చెందిన బీ.ఆర్.ఎస్ పార్టీకి చెందిన 85 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరిక సి.యమ్ రేవంత్ రెడ్డి పాలనలో రఘునాథపాలెం మండలానికి మహర్దశ -మంత్రి తుమ్మల కాంగ్రెస్ పాలనలో రఘునాథపాలెం మండలానికి మహర్దశ పట్టనుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో పార్టీ చేరికల కార్యక్రమంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ సీఎం రేవంత్ ప్రజా పాలనలో అన్ని వర్గాలు సంతోషంగా ఉండేలా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని కాంగ్రెస్ పాలన మెచ్చే ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ లో చేరుతున్నారని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నిర్మాణం,యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మరియు స్వామి నారాయణ గురుకుల పాఠశాల ఏర్పాటు తో రఘునాథపాలెం మండలం విద్యా రంగం అభివృద్ధి లో ముందడుగు సాగు నీటి వసతి తోఉద్యాన పంటల సాగు ఆయిల్ ఫామ్ సాగు తో రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు.పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు ,సన్నబియ్యం పథకంతో బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ అండగా ఉంటుందనీ మంత్రి తుమ్మల భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ లో చేరిన నేతలు గాజుల క్రిష్ణ రావు తో 85 కుటుంబాలు చేరినారు.మేయర్ నీరజ, సాదు రమేశ్ రెడ్డి, గుత్తా వెంకటేశ్వర రావు, కమర్తపు మురళి,పాలెపు వెంకట రమణ,దిరిశాలవెంకటేశ్వర్లు,యరగర్ల హన్మంతరావు, తాత రఘురామ్, దీప్లా నాయక్ ,దుడిపుడి రామారావు,దేవ్ సింగ్ ,రెంటాల ప్రసాద్,బోయన వెంకట నర్సయ్య ,అల్లిక సీతయ్య



రామకృష్ణ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మహేశ్వరం మెడికల్ కాలేజీ ఎక్కడ? ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మీరఖాన్పేట్‌లో కాంగ్రెస్ బాకీ కార్డు పంపిణీ చేసిన సబితా ఇంద్రారెడ్డి






**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలం మీరఖాన్పేట్ గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ బాకీ కార్డు"కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, పాల్గొన్నారు. కార్యక్రమంలో మాట్లాడుతూ ఆమె ప్రస్తుత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.ఈ ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు గడిచినా ఇచ్చిన 420 హామీలలో ఒక్కటీ అమలు కాలేదు. గత ప్రభుత్వ పథకాలదే ప్రజలకు ఇప్పటికీ లబ్ధి. అబద్ధాలతో రోజులు గడిపే ప్రభుత్వమిది" అని అన్నారు.ఆమె ఉదాహరణగా వివరించార,మహిళలు ఇప్పటికీ గత ప్రభుత్వంలో పంపిణీ చేసిన బతుకమ్మ చీరలనే ధరించి స్వాగతం పలికారని, అలాగే దళిత బంధు పథకం ద్వారా లబ్ధి పొందిన కుటుంబాలు తమ కారు,ద్వారా ప్రతిరోజు ఆదాయం వెయ్యి రూపాయల ఆదాయం పొందుతున్నానని లబ్ధిదారుడు సబితమ్మతో పేర్కొన్నాడు. ఇలాంటి పథకాలే ప్రజలకు నిజమైన మేలు చేశాయి. కానీ ఈ ప్రభుత్వం కొత్తగా ఏం చేసింది?" అని ఆమె ప్రశ్నించారు. అదేవిధంగా, రెండు మూడు రోజుల కిందట వచ్చి ఫ్యూచర్ సిటీ ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి,ని ఉద్దేశిస్తూ సబితా ఇంద్రారెడ్డి, ప్రశ్నించారు, "మహేశ్వరం మెడికల్ కాలేజ్ ఎక్కడ? ఫ్యూచర్ సిటీ పక్కనే ఉన్న మెడికల్ కాలేజ్ నిర్మాణం ఎందుకు నిలిపివేశారు? ఆ కాలేజ్ ఏర్పడితే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెంది ఉండేదని, ప్రజలకు వైద్య పరంగా ఎంతో మేలు కలిగేది. కానీ దానిని కూడా రద్దు చేశారు," అని ఆమె వ్యాఖ్యానించారు. మీరఖాన్పేట్ ప్రధాన రహదారి విషయంలో కూడా ఆమె ప్రభుత్వం వైఖరిని ప్రశ్నించారు, కేసీఆర్, హయాంలో ఫార్మసిటీ రోడ్డు 75 శాతం పూర్తయింది. మిగిలిన 25 శాతం ఎందుకు పూర్తి చేయడం లేదు? ఫోర్త్ సిటీ ప్రాజెక్ట్‌లో భాగమైన ఈ రోడ్డు నిర్మాణాన్ని ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు?" అని ఘాటుగా స్పందించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి గట్టి బుద్ధి చెప్తారని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక మా మాజీ ప్రజా ప్రతినిధులు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణా ఏర్పాట్ల లో అధికారులకు జాయింట్ కలెక్టర్ సూచనలు....



**అక్షరవిజేత మామడ:** నిర్మల్ జిల్లా జాయింట్ కలెక్టర్ కిశోర్ కుమార్ బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు.ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికలను పకడ్బందీ గా నిర్వహించాలన్నారు. ఈనెల తొమ్మిది నుంచి జరిగే జడ్పిటీసీ నామినేషన్ల ప్రక్రియ ఏర్పాట్లను పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు. అభ్యర్థి వెంట ముగ్గురు మాత్రమే లోపలికి పంపించాలన్నారు. అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుశీల్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీఓ ఉపేందర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ట్రాఫిక్ హెూమ్ గార్డ్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు చెందిన బలవంతరావు నిజామాబాద్ పట్టణానికి శుభకార్యం కోసం బుధవారం సాయంత్రం దేవి రోడ్డులో బైకుపై వెలుచుండగా తన జేబులో ఉన్నటువంటి ఫోను రోడ్డుపై పడిపోగా అక్కడే విధులు నిర్వహిస్తున్నటువంటి ట్రాఫిక్ హెూంగార్డు నూర్సింగ్ సెల్ ఫోన్ గమనించి యజమాని బలవంతరావుకి సమాచారం అందించారు. వెంటనే అతనికి ట్రాఫిక్ సిఐ ప్రసాద్, సిబ్బంది ఆధ్వర్యంలో ఫోన్ పోగొట్టుకున్నటు వంటి వ్యక్తికి సెల్ ఫోన్ అందజేశారు. పోగొట్టుకున్న సెల్ ఫోన్ విలువ 20 వేల రూపాయల వరకు ఉంటుందన్నారు. నిజాయితీ చాటుకున్నటువంటి హెూంగార్డ్ నూర్ సింగ్ ని ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పబ్బ ప్రసాద్ లు అభినందించారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోటీ చేయాలి: సిపిఐ



**అక్షర విజేత ఉమ్మడి గోపాల్పేట్ :** గ్రామాల్లో ప్రజా సమస్యలు పరిష్కారానికి స్థానిక ఎన్నికల్లో సిపిఐ పోటీ చేసి గెలవాల్సిన అవసరం ఉందని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీరామ్, సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ కోరారు. ఏదుల మండలం చెన్నారంలో గ్రామ పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ పాలకులు ఎవరైనా గ్రామాల్లో ప్రజల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. తాగునీరు, పింఛన్లు, రేషన్ కార్డులు, రోడ్లు, ఇళ్ల స్థలాలు, ఇండ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రుణమాఫీ కాలేదని ఇందిరమ్మ ఇల్లు రాలేదని బాధలో ఉన్నారన్నారు. ఎన్నికల్లో గ్రామీణ సమస్యలే ప్రధానంగా ప్రచారం చేయాలన్నారు. గెలిపిస్తే పోరాటం ద్వారా సాధిస్తామని వారికి భరోసా ఇవ్వాలన్నారు. ఎర్రజెండాపై పేదలకు ఎంతో నమ్మకమని పోటీ చేస్తే ఓట్లు వేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లయ్య, బాలరాజు, దశరథం, మణెమ్మ, కురుమమ్మ, తిరుపతి ,బుచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.


## అంగన్వాడీ సెంటర్ సంజీవి పోషణ కార్యక్రమం

**అక్షర విజేత,షాద్ నగర్ :** షాద్ నగరలోని 2.వ అంగన్వాడీ సెంటర్ సంజీవినా కాలని లో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది పోషణ మాసం కార్యక్రమనికి ఐ.సి.డి ఏస్ సూపర్ వైజర్ ఎం. వెంకటమ్మ పాల్గొని పరిసరాల పరిశుభ్రత గురించి వ్యక్తి గత పరిశుభ్రత గురించి శుభ్రమైన త్రాగు నీరు గురించి తెలియయడం జరిగింది ఈ కార్యక్రమానికి హెల్త్ ఎడ్యుకేటర్ డాక్టర్: శ్రీనివాస్ హాజరయ్యారు పోషణ మాసం గురించి పరిసరాల పరిశుభ్రత గురించి తెలియచేయడం జరిగింది ఈ కార్యకమానికి అంగన్వాడీ టీచర్ ఏల్. పద్మ. ఏ.న్.ఎం విజయలక్ష్మి ఆశవకర్స్ అనిత. సుమలత కాలేదా లావణ్య పాల్గొన్నారు

## అట్టడుగు వర్గాల రిజర్వేషన్లపై బిజెపి కుట్ర కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

ఓట్ల దొంగతనం చేస్తూ. అధికారం కోసం పాకులాడుతున్న బిజెపి

ఓట్ చోరీపై ఇంటింటికి వెళ్లి సంతకాల సేకరిస్తున్న కేఎల్ఆర్

**అక్షర విజేత మహేశ్వరం :** దేశంలో ఓట్ల దొంగతనం జరుగుతుందని మరోసారి ఆరోపించారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. ఈరోజు మహేశ్వరం మండలం అమీర్ పేట గ్రామంలో ఓట్ చోరీపై సంతకాల సేకరణ కార్యక్రమంలో కేఎల్ఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిచ్చెన్న మాట్లాడుతూ.రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కులు, రిజర్వేషన్లను బీజేపీ కేంద్ర సర్కార్ అణిచివేస్తుందని ఆరోపించారు. బీజేపీకి సపోర్ట్ చేయకుంటే అర్హుల ఓట్లను సైతం బీజేపీ తొలగిస్తుందని విమర్శించారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ అధినాయకత్వం, సీఎం రేవంత్ రెడ్డి, ఓటచోరీ పై సంతకాల సేకరణ ఉద్యమం చేపట్టారని లక్ష్మారెడ్డి, గుర్తు చేశారు. అంతకు ముందు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ ఉద్యమాన్ని గడపగడపకు తీసుకెళ్లేందుకు ప్రతీ కాంగ్రెస్ సైనికుడు, మహిళా విభాగం నేతలు, నాయకులు కృషి చేయాలని కేఎల్ఆర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ జానపద, ఉద్యమ కళాకారులకు అండగా ఉంటా

వారి హక్కుల సాధన కోసం ఉద్యమిస్తా

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణ జానపద, ఉద్యమ కళాకారులకు అండగా నిలుస్తానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హామీ ఇచ్చారు. బుధవారం బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో తెలంగాణ జానపద, ఉద్యమ కళాకారులతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, తెలంగాణ వారసత్వ జానపద కళారూపాలను కాపాడుతూ రేపటి తరాలకు తెలియజేస్తోన్న కళాకారులు దుర్భర పరిస్థితుల్లో జీవనం సాగించడం విచారకరమన్నారు. కళాకారులకు గుర్తింపు కార్డులు, పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒగ్గు డోలు, కోలాటం, బుర్రకథ, ఒగ్గు కథ, చిందు యక్షగానం, బంజారా కడ్డి తంత్రి, కూన పులిపటం, శారద కథలు, హరికథ, గోండి, తోటి, ఆదివాసీ, కిన్నెర తదితర జానపద కళారూపాలను పరిరక్షించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. జానపద కళల పరిరక్షణకు ప్రత్యేక పాలసీ రూపొందించి అమలు చేయాలన్నారు. ఈ సందర్భంగా వివిధ జానపద కళారూపాలను కళాకారులు ప్రదర్శించారు. అనంతరం కల్వకుంట్ల కవిత కళాకారులతో పాటు గొంతు కలిపి పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జానపద సకల కలల పరిరక్షణ జేఏసీ స్టేట్ ప్రెసిడెంట్ మురళీధర్ దేశ్ పాండే, వందలాది మంది కళాకారులు పాల్గొన్నారు.

## పి.జె.ఆర్.ఎస్ ద్వారా పిర్యాదు చేస్తెనె స్పందిస్తారా అధికారులు?



**అక్షర విజేత గోపాలపట్నం::** స్వతహాగా ప్రభుత్వ అధికారులు ప్రజాసమస్యలపై ధృష్టి సారించి ఆ సమస్య కు పరిస్కారం దిశగా చర్యలు తీసుకోవాలి,ప్రస్తుత కాలంలొ స్థానికులు ప్రజాసమస్యలపై అధికారులకు పిర్యాదు చేసినా పట్టించుకున్న పాపాన పోలేదు,సరికదా మీరు చేసిన పిర్యాదు తప్పుడు ఫిర్యాదు అంటూ హూంకరిస్తున్నారు,కొన్ని కొన్ని సందర్భాల్లో అవతలి వ్యక్తులతొ చేతులు కలిపి పిర్యాదు దారుడిని బెదిరించిన సందర్భాలు కూడా ఉన్నాయి,చివరికి గ్రీవెన్స్ లో పిర్యాదు చేస్తెనె కాని సమస్య పరిష్కారం కావటం లేదు, వివరాల్లోకి వెలితె జివిఎంసి 89వ వార్డు పరిది వైఎస్సార్ నగర్ కాలనీ లొ సర్వె నెం124/3%ఐ%2 విస్తీర్ణం 376 చ.గ.లు %ఖూజ% ల్యాండ్ మరియు సర్వే నెం 122/1 విస్తీర్ణం 394 చ.గ.లు భూమి అన్యాక్రాంతం అయిందని స్థానికులు పిర్యాదు చేసిన అధికారులు మాత్రం పట్టించుకోలేదు సరికదా హూంకరిస్తూ పిర్యాదు దారిపై ప్రతిఘటించి వెళ్లిపోయిన సంఘటన స్థానికులు మరిచిపోరు, తరువాత అదె స్థానికులు పిజెఆర్ఎస్ ద్వారా కలెక్టరేట్ లొ పిర్యాదు చేస్తే స్పందించిన అధికారులు అప్పుడు తప్పుడు ఫిర్యాదు అన్న అధికారులె ఇప్పుడు సర్వె చేసి ఇది పక్కా ప్రభుత్వ భూమి అంటూ హెచ్చరిక బోర్డులు పాతీసారు, అప్పుడు ప్రయివేటు భూములన్న అధికారులు ఈ విధంగా హెచ్చరిక బోర్డులు పాతె సరికి అప్పుడు కానిది ఇపుడు ఎలా అయ్యింది అంటూ స్థానికులు ముక్కున వేలెసుకుంటున్నారు,ఇదండి రెవెన్యూ అధికారుల తీరు, అధికారులు ప్రభుత్వ ఆస్తులు కాపాడాల్సింది పోయి ఆక్రమణ దారులకూ కొమ్ము కాస్తున్నారు,సర్కారీ సొమ్ము జీతం రూపంలో తింటున్న అధికారులూ మీ విధులను సక్రమంగా నిర్వహిస్తూ ప్రభుత్వానికి ప్రజలకూ తగు న్యాయం చేస్తె బాగుంటుందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి

ప్రతి ఇంటికి కాంగ్రెస్ బాకీ కారులను పంపిణీ చేయాలి: మాజీ ఎమ్మెల్యే షిండే




**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను కార్యకర్తలే ఎంపిక చేసి, ప్రతి ఒక్క అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలోనే వారి పరిపాలనపై ప్రజలు విసుగు చెందారని తెలిపారు. అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే ప్రసక్తి లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనలో విఫలమైందని, రాబోయే ఎన్నికల్లో ప్రజలకు ఓట్లు అడిగే అర్హత కూడా కోల్పోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని, రైతులు ఎన్నో బాధలు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను బిఆర్ఎస్ నాయకులు పంపిణీ చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క వైఫల్యాలను తెలియజేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ నాయకులే విజయం సాధిస్తారని, కష్టపడి పని చేసిన వారికి ప్రత్యేక స్థానం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దఫేదర్ రాజు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, సొసైటీ అధ్యక్షులు, పార్టీ మండల అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చెంబకూరు కాప్పల్లె పంచాయతీలలో తడి, పొడి చెత్త సేకరణ పై అవగాహన కార్యక్రమం




**అక్షర విజేత,రామసముద్రం ం:** మండలం లోని చెంబకూరు, కాప్పల్లె గ్రామపంచాయతీలలో క్లాప్ మిత్రులతో బుధవారం డిప్యూటీ ఎంపిడిఓ గఫూర్ చెంబకూరు కాప్పల్లె గ్రామ పంచాయతీల కార్యదర్శులు కార్మికులు తడి, పొడి చెత్తసేకరణపై అవగాహన కల్పించారు.ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పరిసరాల స్వచ్ఛత ప్రతిఒక్కరి బాధ్యతగా తడి, పొడిచెత్త విడి విడిగా కేటాయించి పారిశుధ్య కార్మికులు వచ్చినప్పుడు అందజేయాలన్నారు. వచ్చే రెండునెలలు వర్షాలు పడే అవకాశం ఎక్కువగా ఉంటాయని ప్రజలకు రోగాలు ప్రభలకుండా గ్రామ పంచాయతీల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు ఈకార్యక్రమం లో డిప్యూటీ ఎంపిడిఓ గఫూర్, పంచాయతీ కార్యదర్శులు రెడ్డిశేఖర్, సుబ్బారెడ్డి కార్మికులు పాల్గొన్నారు.

## దాడి వెనకాల ఎవరి హస్తముందో తేల్చండి

మందకృష్ణ మాదిగ డిమాండ్




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** సుప్రీంకోర్టు సీజే గవాయి పై జరిగిన దాడి వెనకాల ఎవరి హస్తం ఉన్నదో లోతుగా విచారణ చేపట్టాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ దాడి న్యాయవ్యవస్థ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా జరిగిన దాడిని అభివర్ణించారు. కంటోన్మెంట్ నియోజకవర్గం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ దాడికి నిరసనగా ఈనెల 9వ తేదీ నుండి పది రోజులపాటు దేశవ్యాప్తంగా మండల జిల్లా రాష్ట్ర కేంద్రాల్లో శాంతియుత ర్యాలీ కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. సీజే గవాయి దళితుడు అని తెలిసే ఈ దాడి చేశారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు, నరేష్, మాదిగ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు టీవీ నరసింహ, మాదిగ ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్, మాదిగ హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు కంటోన్మెంట్ ఇన్చార్జి ఇటిక కిషన్, మాదిగ హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజిత్ వాల్మీకి, జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్, మాదిగ ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివ మాదిగ, దుప్పుల అనిల్, దావు ఆదిత్య తదితరులు పాల్గొన్నారు..

## నూతన వధువరులను ఆశీర్వదించిన బిజెపి నేత తిరుపతి



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఓల్డ్ బోయినిపల్లి వాస్తవ్యులు ఆవుల మల్లేశ్వరి,కీర్తి శేషులు మధుసూదన్ యాదవ్ కూతురు చిరంజీవి లక్ష్మి సౌభాగ్యవతి కావ్యా యాదవ్, శివకుమార్ యాదవ్ ల పెళ్లి వేడుకలకు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలకు స్థానిక ఎంపి ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారని వివరించారు.

## న్యూ మధురానగర్ లో పర్యటించిన ఎఐసిసి కోఆర్డినేటర్ రాఘవేందర్ రెడ్డి



**అక్షర విజేతమహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లో 5వ డివిజన్ న్యూ మధురానగర్ కాలనీలో పర్యటించిన ఏఐసీసీ కోఆర్డినేటర్ రాఘవేందర్ రెడ్డి. ఈ సందర్భంగా కాలనీవాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మా దృష్టికి వచ్చిన సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి పెడతామని. అదేవిధంగా మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి, శాంక్షన్ చేసిన పెండింగ్ పనులను బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి, దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో 5వ డివిజన్ ప్రెసిడెంట్ ప్రతాపరెడ్డి, న్యూ మధురానగర్ కాలనీ ప్రెసిడెంట్ రామ్ రెడ్డి, కుమార్, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వస్త్ర బహుకరణ వేడుకకు హాజరైన జంపాల సీతారామయ్య





**అక్షర విజేత మైలవరం విజయవాడ రూరల్ ప్రతినిధి :** ఎన్టీఆర్ జిల్లా,కొండపల్లి శాంతి నగర్ కు చెందిన పెరవల వెంకటేశ్వరరావు, లలితకుమారిల కుమార్తె చిఎఎ లోలాక్షి నాగవీణ నూతన వస్త్ర బహుకరణ వేడుకకు టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య హాజరయి చిఎఎ లోలాక్షి నాగ వీణను ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో, కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నూబోయన చిట్టి బాబు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, అక్కల రామ్మోహనరావు (గాంధీ), మున్సిపాలిటీ వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు, మరియు స్థానిక పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## 19వ డివిజన్ లో సి సి రోడ్ నిర్మాణం నకు శంకుస్థాపను



**అక్షర విజేత ఖమ్మం టౌన్ :** 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ డివిజన్ లో 50 మీటర్ల సిసి రోడ్ నిర్మాణమునకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎ ఈ యాకుబ్ నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ శ్యామ్, పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య, మరియు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అంతా సిద్ధం









కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వెల్లడి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మొదటి విడత జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నిర్వహణ కోసం నోటిఫికేషన్ జారీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి వెల్లడించారు. బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదిని హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు, ఎన్నికల అధికారులతో స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మొదటి విడత జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్ల ప్రక్రియ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తో కలిసి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లాకు సంబంధించి మొదటి విడతగా ఈ నెల 9న నిజామాబాద్, బోధన్ రెవెన్యూ డివిజన్ల పరిధిలోని 18 జడ్పిటిసిలు, 177 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, ఇందుకు సంబంధించి ఆర్.ఓలు, ఏఆర్ఓలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని, ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి బృందాలను నియమించడం జరిగిందని, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికలకు సంబంధించిన రిపోర్టులను ఎప్పటికప్పుడు పంపించడం జరుగుతుందని తెలిపారు. తొలి విడతలో బోధన్, చందూర్, కోటగిరి, మోస్రా, పోతంగల్, రెంజల్, రుద్రూర్, సాలూర, వర్ని, ఎడపల్లి, ధర్పల్లి, డిచ్పల్లి, ఇందల్వాయి, మాక్లూర్, మోపాల్, నవీపేట్, నిజామాబాద్, సిరికొండ జెడ్పీటీసీ స్థానాలతో పాటు, పై మండలాల పరిధి లోని 177 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఆర్.ఓలు, ఎంపీడీఓ లతో టెలీ కాన్ఫరెన్స్ కాగా, వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి రిటర్నింగ్ అధికారులు, ఎం.పీ.డీ.ఓలతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ తొలి విడత ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ ఎన్నికల ప్రక్రియను జరపాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. అన్ని మండలాల్లో ఎస్.ఎస్.టీ, ఎఫ్.ఎస్.టీ బృందాలను ఏర్పాటు చేసుకుని ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. పోస్టర్లు, బ్యానర్లు, గోడలపై రాతలను తొలగింపజేయాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో నిబంధనలను పాటించాలని, రిటర్నింగ్ అధికారులు నామినేషన్ ఫారములు, రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. సి.సి. కెమెరాలు, గోడ గడియారాలు, ఓటర్ల జాబితా నిర్వహణ సక్రమంగా ఉండాలని, నామినేషన్ల సమయంలో వీడియోగ్రఫీ ఖచ్చితంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ సమయంలో అభ్యర్థులు సమర్పించవలసిన అపిడవిట్లు, ధ్రువపత్రాలు, ఇతర ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఈ నెల 9వ తేదీ ఉదయం 10.30 గంటల నుండి 11వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మొదటి విడత ఎన్నికలకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, 12వ తేదీన నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటు అయిన నామినేషన్లకు సంబంధించిన అభ్యర్థుల జాబితా ప్రకటన,13వ తేదీన అప్పీళ్ళ స్వీకరణ, 14వ తేదీన అప్పీళ్ళ పరిష్కారం, 15వ తేదీన మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ, 3 గంటల తరువాత పోటీలో ఉండే అభ్యర్థుల జాబితా ప్రచురణ, 23వ తేదీన పోలింగ్, నవంబర్ 11వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతాయని కలెక్టర్ తెలిపారు. టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ సందీప్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అల్ట్రా సౌండ్ యంత్రం స్వాధీనం



జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి






**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పి.సి. పి.ఎన్.డి.టి. చట్టం- 1994 ప్రకారం అనధికారికంగా ఉపయోగిస్తున్న పోర్టబుల్ అల్ట్రాసౌండ్ స్కానింగ్ యంత్రాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి ఒక ప్రకటనలో తెలిపారు. డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ చందు నాయక్, ఖమ్మం అర్బన్ పోలీస్ సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించామని, తనిఖీ సమయంలో హిటాచీ మోడల్ ఈ యు బి -405 ప్లస్ పోర్టబుల్ అల్ట్రాసౌండ్ యంత్రం, ఒక ప్రోబ్, రెండు అల్ట్రాసౌండ్ జెల్ సీసాలను సాక్షుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ యంత్రాలు నిర్దిష్ట అధికార రిజిస్ట్రేషన్ లేకుండా పనిచేస్తున్నట్లు గుర్తించామని, ఇందులో సల్లోజు వెంకటేష్ (వయసు 30, పాండురంగపురం, ఖమ్మం రూరల్), బానోత్ హుస్సేన్ (వయసు 40, వైఎస్సార్ కాలనీ, ఖమ్మం అర్బన్) సంఘటన స్థలంలో ఉన్నారని అన్నారు. తక్షణమే పంచనామా నిర్వహించి, అధికారిక ఫిర్యాదు ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ లో పి.సి.పి.ఎన్.డి.టి. ఇతర సంబంధిత చట్టాల ఆధారంగా కేసు నమోదు చేయడం జరిగిందని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పిడుగుపాటుకు బాలుడు మృతి

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** పిడుగుపాటుకు గుర్రై 12 సంవత్సరాల బాలుడు మృతి చెందిన సంఘటన యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రంగారెడ్డి జిల్లా యాచారం మండలం నల్లవెల్లిలో బుధవారం సాయంత్రం కురిసిన వర్షానికి జోగు మనిష్ (12) అనే బాలుడు జిల్లా పరిషత్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నారు రోజు మాదిరి పాఠశాలకు వెళ్లి వచ్చి ఇంటి పక్కనే ఆడుకుంటుండగా తన ఇంటి ముందున్న వేప చెట్టుపై పిడుగు పడి చెట్టు కింద ఉన్న బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. అల్లారుముద్దుగా పెంచుకుంటున్న కొడుకు మృతి చెందడంతో తల్లిదండ్రులు శోకసముద్రంలో మునిగారు, గ్రామంలో విషాద ఛాయలు ఏర్పడ్డాయి.



## అత్యధిక స్థానాల్లో మాదిగలకు గెలిపించుకోవాలి



**అక్షర విజేత ఇల్లంతకుంట :** మండల కేంద్రంలో మాదిగల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మాదిగల అలయ్- బలయ్ కార్యక్రమాన్ని స్థానిక శ్రీ రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఉన్నటువంటి మాదిగ కులస్తులందరూ కలిసి ఒక తీర్మానాన్ని ఏర్పరచుకొని రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో భాగంగా ఎక్కడైతే రిజర్వేషన్ కేటాయించినచో ఆ స్థానం నుంచి మాదిగ అభ్యర్థులను ఘనంగా గెలిపించుకోవాలని కోరారు.అంతేకాకుండా రాజ్యాంగం ఇచ్చినటువంటి ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకొని కోరారు.ఈ సందర్భంగా సావనపెల్లి రాకేష్ మాట్లాడుతూ మండలంలోని ఏఏ గ్రామాల్లో ఎస్సీ రిజర్వేషన్ కేటాయించినటువంటి ఎంపీటీసి సర్పంచ్ స్థానాల్లో మాదిలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని మాదిగల యొక్క సత్తా స్థానిక సంస్థ ఎన్నికల్లో నిరూపించాలని ఇట్టి కార్యక్రమ ఉద్దేశించి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు,అన్ని గ్రామాల మాదిగ కుల బాంధవులందరూ పాల్గొన్నారు.

## తెలంగాణ సంక్షేమ గురుకు పాఠశాలలో అద్దె బాధలు

తాళాలు వేసే దుస్థితి రావడం అత్యంత దుర్మార్గం.

బీ ఆర్ ఎస్వీ జిల్లా అధికార ప్రతినిధి దత్తాత్రేయ రావు




**అక్షర విజేత, తాండూరు :** విద్యాశాఖ ను తన వద్దే పెట్టుకున్న ముఖ్యమంత్రి, గురుకుల భవనాలకు ఏకంగా ఏడాది కాలం నుంచి అద్దెబకాయిలు చెల్లించకపోవడం రేవంత్ రెడ్డి అసమర్థతకు, చేతకానితనానికి నిదర్శనం, పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన ఈ అత్యుత్తమ వ్యవస్థను కుప్పకూల్చి కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయాలన్న కుట్రలో భాగంగానే సీఎం రేవంత్ రెడ్డి ఇదంతా చేస్తున్నట్టు అనుమానం కలుగుతోంది, ఓవైపు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల భవితవ్యాన్ని అంధకారంలోకి నెడుతున్న ముఖ్యమంత్రి సంక్షేమ గురుకులాలను కూడా సమాధి చేసే పన్నాగాలు చేస్తే సహించే ప్రసక్తే లేదు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలతోపాటు అగ్రవర్ణ పేదలకు కార్పొరేట్ స్థాయి విద్యనందించిన రెసిడెన్షియల్ వ్యవస్థను బలిపెడితే బీ ఆర్ ఎస్వీ చూస్తూ ఊరుకోదని రేవంత్ రెడ్డి గుర్తుపెట్టుకుంటే మంచిది, కనీసం గురుకులాల కిరాయి కూడా కట్టకుండా ఆ సొమ్ముతో ఎవరి జేబులు నింపుతున్నాడో లెక్కలు చెప్పాలి,వెంటనే కాంగ్రెస్ సర్కారు రాష్ట్రంలోని అన్ని గురుకుల భవనాల అద్దె బకాయిలను విడుదలచేసి విద్యార్థులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలి, ఒకవేళ గురుకులాలకు తాళాలు వేసే దుస్థితే వస్తే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి తెలంగాణ వ్యాప్తంగా ఈ నిరంకుశ కాంగ్రెస్ సర్కారుపై సమరశంఖం పూరిస్తాం.. చిన్నారుల భవితవ్యంతో చెలగాట మాడుతున్న రేవంత్ రెడ్డికి ప్రజాక్షేత్రంలో నే గుణపాఠం చెబుతాం.

## కాప్రా లోని ఎల్లారెడ్డిగూడ స్మశానవాటికకు పరమేశ్వర్ రెడ్డి చొరవతో 85 లక్షల మంజూరు

**అక్షర విజేత,కాప్రా :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపల్ పరిధిలోని ఎల్లా రెడ్డి గూడా శ్మశాన వాటికకు రూ.85 లక్షలు మంజూరు చేసిన ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి .ఎల్లారెడ్డి గూడ శ్మశానవాటిక అభివృద్ధి కోసం ఎల్లారెడ్డి గూడ గ్రామ వాసులు ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కి , స్థానిక కార్పొరేట్ స్వర్ణరాజ్ శివమణి కి విన్నవించుకోవటంజరిింది వెనువెంటనే ఇ సమస్య పై స్పందించి ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డికివిన్నవించడంతో,గతంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులుగా పనిచేసిన అనుభవంతో సమస్యలపై అవగాహనకలిగినముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి రూ.85 లక్షలు మంజూరు చేశారు.ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం స్థానిక కార్పొరేటర్ శివమణి స్వర్ణరాజ్ భూమిపూజ చెయ్యటం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో బర్నింగ్ హాల్, స్థానపు గదులు,అంతర్గత రోడ్లు, మూత్రశాలలు, నూతన పవర్ బోర్ మరియు మొక్కలతో సుందరీకరణ పనులకు భూమి పూజ చేసి ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి మరియు స్థానిక కార్పొరేట్ స్వర్ణరాజ్ శివమణి కి ధన్యవాదాలు తెలుపుతూ కార్యక్రమంలో పాల్గొన్న డివిషన్1 అధ్యక్షుల నగశేషూ , మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ , ఏఎంసి డైరెక్టర్ పూర్ణ యాదవ్ , చెన్నకేశవ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ పొట్టు బాబూరావు మరియు ధర్మకర్తమండలి సభ్యులు పడమటి మల్లారెడ్డి , జి.సత్యనారాయణ పి.నరేందర్ గౌడ్ , వి. శ్రీధర్ రెడ్డి, యు.వినోద్, ఏ ఎం సి మాజీ డైరెక్టర్ కె. నాగరాజు , పి.పవన్ కుమార్, తన్నీరు శ్రీహరి, రిజ్వాన్ ఖాన్ ,ప్రదీప్,మూర్తజ,మురళి,తోటకూర శ్రీకాంత్, సంతోష్ చారి,కాప్రా డిఈ బాలకృష్ణ ,ఏఈ సూరజ్ ఎల్లారెడ్డి గూడ గ్రామ వాసులు సత్తిరెడ్డి, మల్లారెడ్డి, దామోదర రెడ్డి, విఠల్,సత్యం, బి. నర్సింగ్ రావు, కె. బాలయ్య , శ్రీశైలం,రఘునందన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

పోలీస్ కమిషనర్ సాయి చైతన్య






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా , ప్రశాంతంగా నిర్వహించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య అధికారులను ఆదేశించారు. ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని సూచించారు. బుధవారం పోలీస్ కార్యాలయం లోని కమండ్ కంట్రోల్ హాల్ లో పోలీస్ కమీషనర్ అధ్యక్షతన పోలీసు అధికారులతో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో తక్షణం ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని తెలిపారు. అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుందని , నవంబర్ 11 వరకు ఎన్నికల ప్రక్రియ పూర్తి కానుందని వివరించారు. వెంటనే కమీషనరేట్ కేంద్రంలో ఎలక్షన్ సెల్ ఏర్పాటు చేస్తున్నామని , దీనికి అనుభవజ్ఞులైన అధికారులను , సిబ్బందిని కేటాయించామని తెలిపారు. ఈ సెల్ కమీషనరేట్ వ్యాప్తంగా అధికారులకు సమన్వయకర్తగా వ్యవహరిస్తుందన్నారు. అతి త్వరలో అంతర్ జిల్లా మరియు అంతర్ రాష్ట్ర చెక్ పోస్టు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామని, ఈ చెక్ పోస్టుల వద్ద ముమ్మర వాహన తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గత ఎన్నికల సంఘటనలను దృష్టిలో ఉంచుకుని, ఎన్నికల నేరస్థులను, రౌడీ షీటర్లను ఆయా రెవెన్యూ అధికారుల ముందు బైండ్ ఓవర్ చేయాలని సూచించారు. సరైన ఆధారాలు లేకుండా రూ.50వేల కంటే ఎక్కువ నగదును వెంట తీసుకువెళ్లరాదని, ఈ నిబంధన ఉల్లంఘిస్తే అట్టి మొత్తాన్ని సీజ్ చేయాలని సీపీ ఆదేశించారు. నామినేషన్ల స్వీకరణ నుంచి ఎన్నికల నిర్వహణ పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండి తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని పోలీస్ కమీషనర్ సూచించారు. ఎన్నికల హ్యాండ్‌బుక్‌లోని ప్రతి అంశంపై అవగాహన పెంచుకోవాలని, అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఫ్లైయింగ్ స్క్వాడ్‌కు కేటాయించే పోలీసు అధికారులకు అవసరమైతే శిక్షణ కూడా అందిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ (అడ్మిన్) జి. బస్వా రెడ్డి, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ ఏసీపీలు రాజా వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సిసిఆర్బిసిఐ సతీష్, ఎలక్షన్ సెల్ సీఐ వీరయ్య, జిల్లాలోని సి.ఐలు ఎస్.ఐ లు, ఐటి కోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలి...

టి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని..




**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటించాలని నామినేషన్ల ప్రక్రియ నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు బుధవారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు సబ్ కలెక్టర్లు పోలీస్ అధికారులు, ఎన్నికల అధికారులు జిల్లా పరిషత్ పంచాయతీ శాఖల అధికారులతో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలలో భాగంగా ఈ నెల 9వ తేదీన జెడ్ పి టి సి ఎం పి టి సి స్థానాల మొదటి విడత ఎన్నికలకు నామినేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందని అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు ఎన్నికల నిర్వహణలో భాగంగా నామినేషన్ల స్వీకరణ కొరకు బందోబస్తు అధికారులు సిబ్బంది నియామకం ఇతర ఎన్నికల అంశాలకు సంబంధించి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. జెడ్.పి.టి.సి. ఎం.పి.టి.సి. ఎన్నికలు ప్రతి జిల్లాలో రెండు విడతలలో నిర్వహించడం జరుగుతుందని నామినేషన్ల స్వీకరణలో నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల నిర్వహణ సజావుగా చేపట్టాలని తెలిపారు ఆయా జిల్లాల కలెక్టర్లు జిల్లా హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండి నామినేషన్ ప్రక్రియ సమీక్షించాలని తెలిపారు జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వెంకటేష్ ధోత్రే జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి డేవిడ్ ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత ఎన్నికలలో 8 జెడ్.పి.టి.సి. 71 ఎం.పి.టి.సి. స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఈ నెల 9వ తేదీన నామినేషన్ల స్వీకరణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు రిటర్నింగ్ సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ అందించడం జరిగిందని ఎన్నికల నిర్వహణలో వివిధ విభాగాలకు సంబంధించిన నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం ఎన్నికలు సజావుగా సాగేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## వినియోగదారులకు ఎయిర్‌టెల్ షాక్ ఆ ప్లాన్లపై డాటా ఎత్తివేత




టెలికం నియంత్రణ మండలి ట్రాయ్ నూతన మార్గదర్శకాల ప్రకారం ప్రముఖ టెలికం సంస్థ ఎయిర్‌టెల్ రెండు ప్రీపెయిడ్ ప్లాన్లలో మార్పులు చేసింది. రూ.509, రూ.1,999 ప్రీపెయిడ్ ప్లాన్లలో డాటా ఆఫర్‌ను ఎత్తివేసింది. ప్రస్తుతం అత్యధిక ప్రీపెయిడ్ ప్లాన్లు డాటాతోపాటు వాయిస్, ఎస్ఎంఎస్ కలుపుకొని ఆఫర్ చేస్తున్నాయి. టెలికం సంస్థలు ప్రత్యేకంగా వాయిస్ లేదా ఎస్ఎంఎస్ సర్వీసులు అందించే ప్లాన్లను ప్రవేశపెట్టాలని ట్రాయ్ సూచించిన విషయం తెలిసిందే. దీంతో ఎయిర్‌టెల్ కొత్తగా రెండు ప్లాన్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. వీటిలో 84 రోజుల కాలపరిమితితో రూ.509 ప్రీపెయిడ్ ప్లాన్‌లో అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, 900 ఎస్ఎంఎస్‌లు అందిస్తున్నది. అలాగే రూ.1,999 ప్రీపెయిడ్ ప్లాన్ కింద 3 వేల ఎస్ఎంఎస్‌లు, అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్ అందిస్తున్న ఈ ప్లాన్ కాలపరిమితి ఏడాది.

ఇంకా చదవల్సిన వార్తలు

### హెచ్‌యూఎల్ లాభం 2,989 కోట్లు

న్యూఢిల్లీ, జనవరి 22: ఎఫ్ఎంసీజీ దిగ్గజం హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్..ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను రూ.2,989 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. 2023-24 ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.2,508 కోట్లతో పోలిస్తే 19.18 శాతం వృద్ధిని నమోదు చేసుకున్నది. సమీక్షకాలంలో కంపెనీ కన్సాలిడేటెడ్ ఆదాయం రూ.16,050 కోట్లకు చేరుకున్నది.

# సూర్యాపేట 2వ పట్టణ పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ చేసిన సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహా ఐపిఎస్

రౌడీ షీటర్స్ పై పటిష్ట నిఘా.

దౌర్జన్యాలకు పాల్పడితే పి.డి యాక్ట్ నమోదు చేస్తాం.

నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యంతో పోలీసు శాఖ పటిష్టంగా పని చేస్తుంది.

ప్రతి ఫిర్యాదు పై వేగంగా స్పందించడానికి బ్లుకోట్స్, పెట్రోకార్ సిబ్బంది సమర్థవంతంగా పనిచేస్తున్నారు.

సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖిలలో భాగంగా వెల్లడించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్

డీస్పీ ప్రసన్నకుమార్,

సీఐ వెంకటయ్య,






**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** పోలీసు స్టేషన్ల వార్షిక తనిఖీల్లో భాగంగా సూర్యాపేట జిల్లా ఎస్పి కె. నరసింహ ఐపీఎస్ ఈ రోజు సూర్యాపేట 2వ పట్టణ పోలీస్ స్టేషన్‌ను తనికి చేసి స్టేషన్ పరిసరాలను పరిశీలించినారు..డీస్పీ ప్రసన్న కుమార్, సీఐ వెంకటయ్య, ఎస్సై శివతేజ, మహేందర్ నాథ్ ఏఎస్ఐలు, సిబ్బంది ఎస్పిగారికి గౌరవ వందనంతో స్వాగతం తెలిపినారు. పోలీసు సిబ్బంది కవాతు, పోలీసు పరికరాలు తనిఖీ చేశారు. సిబ్బందితో మాట్లాడి సమస్యలు తెలుసుకుని విధుల నిర్వహణపై సూచనలు అందించారు. పోలీసు స్టేషన్ అవరణంలో మొక్కలు నాటారు. అనంతరం ప్రజలకు అందించే పోలీసు సేవలు, నేరాల నమోదు, పెండింగ్ కేసులు, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ మోసాల తీరు, కేసుల దర్యాప్తు, ప్రకృతి వైపరిత్యాలు సమయంలో పోలీసు పని, కేసుల పురోగతి, సీసీ కెమెరాల ఏర్పాటు, మహిళల భద్రతకు తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, "ప్రజల భద్రత, శాంతి భద్రతల రక్షణలో పటిష్టంగా పని చేస్తున్నాం, రౌడీ షీటర్ల పై పటిష్టంగా ఉంచాం ప్రతిరోజు వారి కదలికలను తెలుసుకోవడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటున్నాము, ఇతరులపై భౌతిక దాడులకు దౌర్జన్యాలకు పాల్పడితే అలాంటి వారిపై రౌడీ షీట్స్ నమోదు చేసి పిడి యాక్ట్ పెట్టి జైలుకు పంపడం జరుగుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. విధులు పట్ల ప్రతి పోలీస్ బాధ్యతాయుతంగా, క్రమశిక్షణతో పని చేస్తున్నారు. ఫిర్యాదులపై వేగంగా స్పందించి, న్యాయం అందించడంలో పారదర్శకంగా పని చేయాలని అన్నారు. పోలీస్ సిబ్బందికి ప్రేరణ కలిగిస్తూ, నైతిక విలువలతో కూడిన సేవను ప్రజలకు అందించాలని సూచించారు. ప్రతి ఫిర్యాదు పై వేగంగా స్పందించడానికి బ్లూ కోట్, పెట్రో కార్, డయల్ 100 సిబ్బంది సామర్థ్యంతో పనిచేస్తున్నారు. మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత విధిస్తూ షీ టీం బృందాలు జిల్లా కేంద్రంలో నిత్యం నిఘాలో ఉన్నాయి ఆకతాయి పనులకు పాల్పడుతున్న వారిని గుర్తించి కేసులు నమోదు చేయడం కౌన్సిలింగ్ చేయడం చేస్తున్నాము, రోడ్డు భద్రత చర్యల అదృష్ట నూతన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాము అలాగే జిల్లా కేంద్రంలో వాహనాల రద్దీ ప్రజల అవసరాలకు అనుగుణంగా ట్రాఫిక్ ను పునరుద్ధరిస్తున్నాము. జిల్లా కేంద్రంలో ఎక్కువగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి నేను సైతం కార్యక్రమం ద్వారా కమ్యూనిటీ కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాము. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐ వెంకటయ్య, ఎస్ఐ శివ తేజ, మహేంద్ర నాథ్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, డీసీర్బ్ ఇన్స్పెక్టర్ హరిబాబు, ఆర్ఎస్ఐ అశోక్, ఏఎస్ఐ అంజన్ రెడ్డి, సీసీ సందీప్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదాయ పన్ను తగ్గాలి బడ్జెట్‌లో మెజారిటీ ట్యాక్స్‌పేయర్స్ కోరేదిదే






గ్రాంట్ థోంటన్ భారత్ సర్వే

రాబోయే బడ్జెట్‌లో ఆదాయ పన్ను (ఐటీ) రేట్లు తగ్గాలనే అత్యధిక వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులు కోరుకుంటున్నట్టు బుధవారం గ్రాంట్ థోంటన్ భారత్ ప్రీ-బడ్జెట్ సర్వే తెలిపింది. 57 శాతం మందిది ఇదే మాట అని స్పష్టం చేసింది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టబోతున్నారు. ఈ క్రమంలో తాజా సర్వే ఫలితాలు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి.

**ప్రోత్సాహకాలు పెరగాలి**

ప్రస్తుతం వ్యక్తిగత పన్ను చెల్లింపుదారుల్లో 72 శాతం మంది కొత్త ఆదాయ పన్ను విధానాన్నే ఎంచుకుంటున్నారు. అయినప్పటికీ 63 శాతం మంది పాత ఆదాయ పన్ను విధానం కిందనున్న ప్రోత్సాహకాలు మరింత పెరగాల్సిన అవసరం ఉందని కూడా అభిప్రాయపడుతున్నట్టు సర్వే పేర్కొన్నది. ఇక కొత్త పన్ను విధానంలోనూ పన్ను రేట్లు తగ్గాలని దాదాపు 46 శాతం మంది డిమాండ్ చేస్తుండగా, ఈసారి పన్ను మినహాయింపు పరిమితుల్ని పెంచుతారన్న విశ్వాసాన్ని 26 శాతం మంది వ్యక్తం చేశారు. ఈ సర్వేలో 500 మందికిపైగా పాల్గొనగా, వ్యక్తిగత ఆదాయ పన్ను తగ్గి, వ్యక్తుల ఆదా యం పెరిగేలా రాబో యే బడ్జెట్ నిర్ణయాలుండాలని అంతా కోరుకుంటున్నట్టు గ్రాంట్ థోంటన్ వెల్లడించింది.

**సర్వేలో డిమాండ్లు**

కొత్త ఆదాయ పన్ను విధానం కింద హౌజ్ ప్రాపర్టీ నష్టాలను తమ వ్యక్తిగత ఆదాయాలకు తగ్గట్టు సర్దుబాటు చేసుకునేలా కేంద్ర ప్రభుత్వం అనుమతించాలని 53 శాతం మంది ట్యాక్స్‌పేయర్స్ కోరుతున్నారు.

పాత ఆదాయ పన్ను విధానంలో సర్దుబాట్ల పరిమితిని పెంచాలని లేదా రూ.2 లక్షల పరిమితిని తొలగించాలని సుమారు 47 శాతం మంది ట్యాక్స్‌పేయర్స్ డిమాండ్ చేస్తున్నారు.

నష్టాల సర్దుబాటుతో నిర్మాణ రంగంలో పెట్టుబడులకు దన్ను లభిస్తుందని మెజారిటీ వ్యక్తిగత ఆదాయ పన్ను చెల్లింపుదారులు అభిప్రాయపడుతున్నారు.

నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పీఎస్) పన్ను మినహాయింపు పరిమితుల్ని పెంచాలని, ఎన్‌పీఎస్ మొత్తాల ఉపసంహరణ నిబంధనల్ని ఇంకా సరళతరం చేయాలని, దీనివల్ల రిటైర్మెంట్ సేవింగ్స్‌కు ఊతమిచ్చినట్టు అవుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

విద్యుత్తు ఆధారిత వాహన (ఈవీ) వినియోగం పెరిగేలా వాటి కొనుగోళ్లపై పన్ను ప్రోత్సాహకాలు అందివ్వాలి.

# మహిళలకు బిగ్ షాక్ బంగారం ధర ఎంత పెరిగిందంటే

బిజినెస్ డెస్క్: బంగారం ధరలు మహిళలకు షాక్ ఇస్తున్నాయి. నిన్న (బుధవారం) స్వల్పంగా తగ్గిన పసిడి ధర నేడు (23-01-2025) మళ్లీ పెరిగింది. దేశ రాజధాని ఢిల్లీలో బుధవారం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.75,400 ఉండగా.. ఇవాళ ఉదయం 06:30 గంటల సమయానికి తులానికి రూ.10ల చొప్పున పెరిగి రూ.75,410కి చేరింది. 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర నిన్న రూ.82,240 ఉండగా.. నేడు తులానికి రూ.10లు పెరిగి రూ.82,250 వద్ద కొనసాగుతోంది. అలాగే హైదరాబాద్, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల తులం పసిడి ధర నిన్నటి ధరలతో పోలిస్తే రూ.10లు పెరిగి రూ.75,260 ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ.10లు పెరిగి రూ.82,100గా ఉంది.

**వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..**



దేశంలో వెండి ధరలు స్వల్ప ఊరటనిచ్చాయి. ఢిల్లీలో బుధవారం కిలో వెండి రూ.96,500 ఉండగా.. నేడు కిలోకు రూ.100 తగ్గి రూ.96,400గా ఉంది. హైదరాబాద్, విజయవాడ నగరాల్లో నిన్న కిలో వెండి రూ.1,04,000 పలకగా.. నేడు కిలోకు రూ.100 తగ్గి రూ.1,03,900 పలుకుతోంది.

దేశవ్యాప్తంగా 22, 24 క్యారెట్ల గోల్డ్ రేట్లు ఇవే..

బెంగళూరు- రూ.75,260, రూ.82,100
భువనేశ్వర్- రూ.75,260, రూ.82,100
ముంబై- రూ.75,260, రూ.82,100
కోల్‌కతా- రూ.75,260, రూ.82,100
జైపూర్-రూ.75,410, రూ.82,250
హైదరాబాద్- రూ.75,260, రూ.82,100
విజయవాడ- రూ.75,260, రూ.82,100
ఢిల్లీ- రూ.75,410 రూ.82,250
చెన్నై- రూ.75,260, రూ.82,100

# స్టాక్‌మార్కెట్ కుదుపు తగ్గిపోయిన పొదుపు సంక్షోభంలో భారత మార్కెట్



సునామీలా ముంచేస్తోంది ఆర్థిక సంక్షోభం. ట్రంప్ అడుగుపెట్టిన వేళావిశేషం.. భల్లూకపు కౌగిట్లో నలిగిపోతోంది మన మార్కెట్. రియల్‌ఎస్టేట్ ఈగలు తోలుకుంటోంది. బడ్జెట్ తర్వాత చూద్దామన్నట్లు కస్టమర్లు కూడా వెయిటింగ్. ఇక బంగారం రేటు భగ్గుమంటుంటే.. పెట్టుబడులు పెట్టేవారు లేక బులియన్ మార్కెట్ కూడా కళతప్పుతోంది. ఇక డాలర్‌తో పోలిస్తే రికార్డు స్థాయిలో క్షీణిస్తోంది మన రూపాయి. ఇన్ని ప్రతికూలతలుంటే అప్పుచేసయినా పప్పుకూడు తినాలనే మన సమాజంలో ఇక సేవింగ్స్‌కి ఛాన్స్ ఎక్కడుంది? మదుపరులను ఎడాపెడా వాయించేస్తోంది స్టాక్‌మార్కెట్. ఆ మధ్య వరుస సెషన్లలో రోజూ లక్షలకోట్ల నష్టాలు. 52వారాల్లో దాదాపు 86వేల గరిష్టస్థాయిని అందుకున్న సెన్సెక్స్ కొత్త సంవత్సరంలో 76వేల దరిదాపుల్లోకి వచ్చేసింది. అంటే ఆర్నెల్లలోనే 10వేల పాయింట్లు ధమాల్. ట్రంప్ గద్దెనెక్కిన మర్నాడు ఏడునెలల కనిష్ఠానికి పడిపోయింది సెన్సెక్స్. ఏడున్నర లక్షల కోట్ల మదుపరుల సంపద మటాష్. అమెరికా సుంకాల భయానికి తోడు నెగెటివ్ ట్రెండ్‌తో స్టాక్‌మార్కెట్‌లో ఎటుచూసినా హాహాకారాలు. ఈ ఊచకోత బుధవారం కూడా కొనసాగుతుందనుకుంటే గుడ్డిలో మెల్లలా చివర్లో కాస్త కుదుటపడింది. మాయాజూదంలా మారిపోయింది మన స్టాక్‌మార్కెట్. చీమ చిటుక్కుమన్నా మార్కెట్‌లో భూకంపమొచ్చినట్లు ఊగిపోతోంది. ఆమధ్య కొత్త వైరస్ వార్తలొచ్చాయో లేదో కొన్నిరోజులు పడుతూనే ఉంది. కేవలం ఇండియాలోనేనా, మిగతా దేశాల్లో కూడా అలాగే ఉందా అంటే అమెరికా తప్ప అందరి పరిస్థితీ తుమ్మితే ఊడే ముక్కులాగే ఉంది. కొన్ని దేశాలను మాంద్యం భయం వెంటాడుతోంది. మిడిల్ ఈస్ట్‌లో జియోపాలిటిక్స్ ప్రమాదకరంగా మారాయి. ఈ భయాలన్నీ ప్రస్తుతం ఆసియా మార్కెట్లను దెబ్బతీస్తున్నాయి. ఈమధ్య జపాన్ నిక్కీ 225 ఇండెక్స్ ఏకంగా 13 శాతం క్రాష్ అయి ఏడ్నెల్ల కనిష్ఠానికి పడిపోయింది. తైవాన్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, హాంకాంగ్, షాంఘై అన్ని స్టాక్ మార్కెట్లకు ఇలాంటి అనుభవాలున్నాయి. మన మార్కెట్ రికవరీ అవుతుందా? మళ్లీ లాభాల బాట పడుతుందా అంటే కొందరు ఎస్ అంటున్నా.. మదుపరులకు ధైర్యం సరిపోవడంలేదు. జనవరిలో భారతీయ స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ పెట్టుబడిదారులు 44వేల396 కోట్లను ఉపసంహరించుకున్నారు. త్రైమాసిక ఫలితాలు కూడా మార్కెట్‌లో కుదుపులకు కారణమయ్యాయి. ఫారెన్ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు భారత ఈక్విటీల నుంచి పెట్టుబడులు వెనక్కి తీసుకుంటూనే ఉన్నారు. ఇప్పటికే 58 వేల కోట్లదాకా ఉపసంహరించుకున్నారు. డాలర్ విలువ బలపడటం, బాండ్ ఈల్డ్స్ పెరుగుతుండటంతో అమెరికా మార్కెట్ వైపు చూస్తున్నారు ఫారిన్ ఇన్వెస్టర్లు. పసిడి మార్కెట్ అన్నా పచ్చగా ఉందా అంటే.. గోల్డ్ ఇన్వెస్ట్‌మెంట్స్ తగ్గిపోతున్నాయి. పెరుగుట పెరుగుటకొరకే అన్నట్లు దూసుకుపోతోంది బంగారం రేటు. చూస్తుంటే తులం బంగారం రేటు లక్షయ్యేలా ఉంది. ఇప్పట్లో పసిడి సామాన్యులకు అందుబాటు వచ్చే పరిస్థితులు కనిపించటం లేదు. ట్రంప్ గెలవగానే తగ్గుముఖం పట్టిన బంగారం.. ఆయన ప్రమాణస్వీకారం తర్వాత కూడా భారీ ర్యాలీ కొనసాగిస్తోంది. ఫెడరల్ రిజర్వ్ నిర్ణయాలతో డాలర్ బలపడటంతో.. బంగారం ధరలు తగ్గొచ్చనే అంచనాలు కూడా ఉన్నాయి. పెట్టుబడికన్నా అలంకరణకే పసిడిని వినియోగిస్తాం మనం. దీంతో రేటు తగ్గినప్పుడు చూసుకుందామనో, ఉన్న బడ్జెట్‌తో వచ్చినంతే కొందామనే ధోరణి కూడా గోల్డ్‌మార్కెట్‌ని ప్రభావితం చేస్తోంది. సర్లే.. ఎన్నో అనుకుంటుంటాం. అన్నీ అవుతాయా ఏంటీ అనుకుంటే.. పోనీ రియల్ ఎస్టేట్ అయినా రొమ్మువిరుచుకుని నిలబడిందా అంటే అదీ సోసోనే. క్యాలెండర్ ఇయర్ 2024 చివరి త్రైమాసికంలో దేశంలోని 8 పెద్ద నగరాల్లో ఇళ్ల విక్రయాలో ఏకంగా 26 శాతం క్షీణత కనిపించింది. ఈ కాలంలో కొత్త ఇళ్ల లాంచింగ్‌లో కూడా 33శాతం క్షీణత కనిపించింది. డిజిటల్ రియల్ ఎస్టేట్ ట్రాన్సాక్షన్ అండ్ అడ్వైజరీ రిపోర్ట్ రిపోర్ట్ ప్రకారం నేషనల్ క్యాపిటల్ రీజియన్ మినహా, ఇతర నగరాల్లో ఇళ్ల విక్రయాలు తగ్గుముఖం పట్టాయి. ఇదే కాలంలో ఢిల్లీ ఎన్‌సీఆర్‌లో అమ్మకాలు 50 శాతం పెరిగాయి. హోమ్ లోన్స్ వడ్డీ రేట్లు పెరగడం, ఇల్లు కొనుగోలు చేస్తే వచ్చే పన్ను మినహాయింపులు పరిమితంగానే ఉండటం, ఆదాయంలో అత్యధికం కుటుంబ ఖర్చులకే సరిపోవడం వంటి కారణాలతో ఇళ్లు కొనేవారు తగ్గిపోయారు. పెరుగుతున్న ప్రాపర్టీ ధరలతో వెయిట్ అండ్ సీ అన్నట్లున్నారు కొనుగోలుదారులు. పోపులగిన్నె నుంచి పోస్టాఫీస్ సేవింగ్స్‌దాకా ఒకప్పుడు పొదుపు అలవాటు ఉండేది. ఆధునిక జీవితంలో దాచుకోవడం అనేది బాగా తగ్గిపోయింది. పొదుపు తగ్గించుకుని రాజీపడకుండా ఖర్చు చేయడానికే అంతా మొగ్గు చూపుతున్నారు. దీంతో కొన్నాళ్లుగా దేశీయ పొదుపు రేటు తగ్గుతూ వస్తోంది. అంతర్జాతీయంగా పొదుపు రేటులో గతంలో 2, 3 స్థానాల్లో నిలుస్తూ వచ్చిన దేశం ఇప్పుడు నాలుగో స్థానంలో ఉంది. 2023%-%24 సంవత్సరానికి దేశ జీడీపీలో పొదుపు రేటు 30.2 శాతానికి పడిపోయింది.

# నేస్తమా.. ఇక సెలవు



డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతితో దేశం ఓ మహానేతను కోల్పోతే తెలంగాణ ఓ ఆత్మీయ స్నేహితుడిని కోల్పోయింది. తెలంగాణ గోస తెలుసుకొని మసులుకున్న ఏకైక ప్రధానిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా ఉండిపోతారు. జవహర్‌లాల్ నెహ్రూ విడాకులు తీసుకోవచ్చనే నమ్మికను చూపించి తెలంగాణను ఉమ్మడి రాష్ట్రంలో కలిపేసి చేతులు దులుపుకొన్నారు. సౌభాగ్యానికి, సౌహార్దానికి నిలయమైన హైదరాబాద్ రాష్ట్రాన్ని భాషా ప్రయుక్తం పేరిట మూడు ముక్కలు చేసి మూడు దిక్కులకు విసిరేశారు. తెలంగాణ మెడకు సమైక్య గుదిబండను తగిలించారు. అయినా ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షలు ప్రజ్వలించడం ఆగలేదు. తర్వాత ప్రధాని పదవి చేపట్టిన ఇందిరాగాంధీ ఉత్తుంగ తరంగమై లేచిన తొలిదశ ఉద్యమాన్ని అణచివేసి, అటకెక్కించే దాకా నిద్రపోలేదు. అదే కాంగ్రెస్ పరంపరలో కీలక పదవిని చేపట్టి భిన్నవైఖరి ప్రదర్శించిన విభిన్న నేత మన్మోహన్. కుటిల కాంగ్రెస్ పన్నాగాల పంకిలంలో అచ్చమైన ఆణిముత్యంలా నిలిచారాయన. అధిష్ఠానం నీడలో అష్టదిగ్బంధాల మధ్య ఆయన ప్రభుత్వం సాగడం తెలిసిందే. అయినప్పటికీ తెలంగాణ ఆవిర్భావం కోసం లోపలి నుంచి పావులు కదిపిన చతురుడాయన. నమ్మకద్రోహాలు, వెన్నుపోట్ల మధ్య కత్తి మీద సాము చేసి కార్యాన్ని నెరవేర్చిన ధీశాలి ఆయన. మలిదశ ఉద్యమం మనసెరిగి ప్రజల కాంక్షను చెవియొగ్గి విని, చేయూతనందించిన మహానుభావుడు మన్మోహన్. కేసీఆర్ అవిశ్రాంత కృషితో ఉద్యమం ఊపందుకొని తారస్థాయికి చేరుకున్నది ఆయన హయాంలోనే కావడం యాదృచ్ఛికం కాదు. ఆ ఇద్దరు నేతల అనుబంధం తెలంగాణ ప్రజల భవితకు భరోసాగా నిలిచింది. రాజకీయ ఊగిసలాటలో తెలంగాణ పడిపోయినప్పుడు ఉక్కుస్తంభంలా అండదండలు అందించిన సహృదయుడు ఆయన. రాజకీయ శషభిషల హోరులో తెరవెనుక ఆయన పోషించిన పాత్ర చిన్నదేం కాదు. స్వరాష్ట్ర కాంక్ష అంతిమగమ్యం చేరడంలో చోదకశక్తిగా పనిచేసిన ఈ కపటం లేని కర్మయోగి సహజంగానే ప్రచార ఆర్భాటాలకు నోచుకోలేదు. నిలిచి గెలిచిన తెలంగాణ కేసీఆర్ సారథ్యంలో సాధించిన ప్రగతి పరుగులు చూసి మురిసిపోయిన విజ్ఞుడు, రాజనీతిజ్ఞుడు మన్మోహన్. భారత రాజకీయాల్లో ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ రాక ఒక అనూహ్యమైన, అద్భుతమైన మలుపు. ఆయన వ్యక్తిత్వం ప్రతిభాసామర్థ్యాలు, నీతి నిజాయితీల కలగలుపు. తెలంగాణ మలిదశ పోరాటంలో ఆయన ఆశీస్సులే గెలుపు మలుపు. ఆర్థిక సంస్కరణల రూపశిల్పిగా ఆయన చూపిన చాకచక్యం అనితర సాధ్యం. భారత ఆర్థికవ్యవస్థ సంకెళ్లు తెంచి పరుగులు పెట్టించడం అద్వితీయం. ఇరవై ఏండ్ల కిందట యూపీఏ సర్కారు అధికారంలోకి వచ్చినప్పుడు ఏర్పడిన రాజకీయ శూన్యంలో ప్రధాని పదవి వరించడం ఆయన పరిపాలనా సామర్థ్యానికి దక్కిన గౌరవంగానే భావించాలి. సంక్లిష్ట సమయంలో దేశానికి దశ, దిశ చూపించిన దార్శనికుడు మన్మోహన్. తెలంగాణ రాష్ట్ర ప్రాదుర్భావ ఘట్టాన్ని ఒడుపుగా నెరవేర్చిన మౌన ముని. ఎదిగిన కొద్దీ ఒదిగిపోయిన జ్ఞాన ఖని.

## ఇంట్లో విగ్రహాలు పెట్టి పూజించడం సరైన విధానం కాదని అంటున్నారు.అది నిజమేనా?



ఎవరికి వారు.. తామే అన్నీ తెలిసిన వాళ్లమని అనుకుంటారు. తోచింది ఏదో చెబుతుంటారు. అవన్నీ నిజాలు అని మనం ఎందుకు అనుకోవాలి. భగవంతుడు అంతటా ఉన్నాడు. కానీ, వ్యక్తమయ్యే 'రూపం' ఉన్నప్పుడే మనం ఆ విగ్రహాన్ని చూస్తూ మన మనసు నిలుపుకొనే ప్రయత్నం చేస్తాం. పూజ, సంకీర్తన, అర్చన.. ఇత్యాదులన్నీ మన చిత్తాన్ని శుద్ధి చేసుకోవడానికే. తద్వారా ఆ వ్యక్తి, సానుకూల భావనతో జీవించగలుగుతాడు. ఆవాహన అనే ఒక ప్రక్రియ ఉంది. అది అత్యంత విజ్ఞానపూరితంగా ఉంటుంది. అంతటా ఉన్న శక్తిని విగ్రహంలోకి తీసుకొని రావడం. దానికి మన భావబలం, మంత్రబలం తోడుకావాలి. అప్పుడు శక్తి.. విగ్రహాలలో ఉత్పన్నం అవుతుంది. ఇంట్లో కానీ, ఆలయాలలో కానీ విగ్రహాలకు శక్తి ఉంటుంది. అది మన భావబలంతోనే సమకూరుతుంది. ఆలయాలలో ఒక విధానం (ప్రాసెస్)తో విగ్రహ ప్రతిష్ఠాపన చేస్తారు. వాటిని ఊరికే కొట్టి పారేయకూడదు. చాలా లోతైన విజ్ఞాన విధానం అది. పాజిటివ్ ఎనర్జీని మనం విగ్రహం ద్వారా పొందుతాం. అంతెందుకు.. తులసి మొక్క చుట్టూ ఒక పాజిటివ్ ఎనర్జీ ఉంటుంది. అందుకే, ఇళ్లల్లో అంతగా నిలిచిపోయింది. మీరు అడిగిన విషయం ఎంతో విపులంగా చెప్పాల్సింది. కాబట్టి, దానిపట్ల మీకు వక్రదృష్టి వద్దు. మన పూర్వీకులు మనం చెడిపోవాలని ఆ పద్ధతులు పెట్టలేదు. చైతన్యవంతం కావాలని చెప్పారు. అవి పాటించడం వల్ల బాగుపడేది మనమే! కిందిభాగం మొత్తం ఓపెన్ పెట్టుకొని, ఫస్ట్ ఫ్లోర్‌లో ఇల్లు కట్టుకోవడం వల్ల దోషంలేదు. అయితే.. పైన ఉండే ఇంటిలోకి స్లాబు బయటినుంచి వాయవ్యంలో లేదా ఆగ్నేయంలో మెట్లు పెట్టుకొని వెళ్లాల్సి ఉంటుంది. స్టిల్ట్ భాగం.. అదే కింది భాగంలో నైరుతిలో ఒక ఆఫీస్‌ను అవసరమైనంత స్థలం తీసుకొని కట్టుకోవచ్చు. ఆ ఆఫీస్ స్థలం పోను మిగతా భాగం పార్కింగ్ పెట్టుకోవచ్చు. అయితే.. ఆఫీస్ నుంచే మెట్లు పెట్టుకొని ఫస్ట్ ఫ్లోర్‌లోకి వెళ్లకూడదు. తద్వారా ఇంటి పైభాగం నుంచి కిందికి నైరుతి నుంచి నడక వచ్చి.. పెద్దదోషం అవుతుంది. కింద ఆఫీస్, పైన ఇల్లు సపరేటుగా ఉండటం మంచి విధానం. అప్పుడు ఇంటికి ప్రైవసీతోపాటుగా వాస్తుదోషం కూడా లేకుండా ఉంటుంది. అన్నీ సరిగ్గా ఆలోచించి ఇల్లు కట్టుకోండి. ఈలోకంలో ఎవరు ఎంత పెద్ద ఇల్లు కడతారో.. ఎవరు ఏ చిన్న ఇంట్లో సర్దుకొని జీవిస్తారో చెప్పడం కష్టం. ఎవరి అవసరాలు వారివి. ఎవరి ఆర్థిక స్థితులు వారివి. శాస్త్రం.. అందరూ ఇంతే వైశాల్యంలో ఇండ్లు కట్టాలి అని చెప్పలేదు. అలా అయితే.. రాజుల గృహాలు, సత్రాలు, మఠాలు, మందిరాలు అంత విభిన్న వైశాల్యంలో ఎందుకు ఉంటాయి? కాంపౌండు లోపలి ఖాళీ స్థలం.. ఎదురుగా కట్టిన ఇంటికి పడమర తగిలినా.. నైరుతిలో తగిలినా.. అది పోటుకాదు %-% చూపుకాదు. ఎలాంటి దోషంకాదు. కొందరు అతిగా ఆలోచించి, వాటిని పక్కింటి సందిపోటు అంటారు. అవి వీధులు కావు. వాటిని ఓపెన్ ప్లేస్, ఇంటి చుట్టూ వదిలిన ఆవరణగా భావించాలి. 'మీ పక్కింటి ఆయన లావుగా ఉన్నాడు. నువ్వెందుకు సన్నగా ఉన్నావు?' అన్నట్లు ఉంటుంది ఈ మాట. ఒక స్థలంలో మూడు ఇండ్లు కట్టుకొని.. అదే స్థలం వెనక ఆ మూడు ఇండ్ల స్థలంలో ఒక్కటే ఇల్లు కడితే.. ఎదుటి ఇండ్ల మధ్య ఖాళీ స్థలం వీళ్లకు దోషం అని కొందరు అనుకోవడం తప్పు. ఎవరు ఏ స్థాయిలో ఇండ్లు కట్టుకున్నా.. శాస్త్ర ప్రకారం కట్టుకుంటే చాలు. నిర్మాణం ఏదైనా.. నిర్లక్ష్యం పనికిరాదు. చిన్న గొర్రెల షెడ్డు అయినా.. బాతుల పాక అయినా.. వాటి ప్రాధాన్యతలు వాటికి ఆపాదిస్తూ కడతాం. అలాంటిది.. 'వృద్ధాశ్రమాలు' అనగానే, తక్కువ భావన ఎందుకు? అసలు వాళ్ల గురించే ఎక్కువ ఆలోచించాలి. బాధాకరమైన విషయం ఏమిటంటే.. సంతానం యోగ్యమైనదైనా, ఇంకా ఇంకా అనాథ ఆశ్రమాలు, పెద్దల ఆవాసాలు పెరుగుతుండటం. పెద్దవాళ్లు తక్కువసేపు నిద్రిస్తారు. ఎక్కువసేపు కూర్చుని ఉంటారు. మంచాల మీద ఒరిగినా.. వాళ్లు సరిగ్గా నిద్రపోరు. కాబట్టి, చెట్లు, పచ్చదనం, పూలు %-% పండ్లుకాసే చెట్ల మధ్య, విశాలమైన కోర్టు యార్డుతో.. చుట్టూ గదులు ఉండి, వాటిని అనుసరిస్తూ పొడవైన, విశాలమైన వరండా ఉండి.. జారని, వర్షం పడని ఫ్లోరింగ్, పిరమిడ్ పైకప్పులతో.. గాలి %-% వెలుతురు ధారాళంగా వచ్చేలా నిర్మాణం చేయాలి. ఖాళీ భాగం ఎక్కువగా ఉండేలా.. వాళ్లు అన్నీ మరిచి ఆనందంగా గడిపేలా ఆ ప్రదేశాన్ని దిశలకు కుదిరించాలి. అంటే.. ఆరోగ్యప్రధానంగా నిర్మాణం చేపట్టాలి. మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా



# సైలెంట్ ఆరిటెక్ట్ ఆఫ్ మాడ్రన్ ఇండియా




దివంగత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు నివాళులర్పిస్తున్నాం. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంతాప తీర్మానానికి మా పార్టీ తరపున మద్దతు ప్రకటిస్తున్నాం. మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలన్న ప్రతిపాదనకు సంపూర్ణంగా మద్దతు తెలుపుతున్నాం. భారతరత్న పురస్కారానికి మనోహ్మన్‌సింగ్ అర్హులని భావిస్తున్నాం. ప్రభుత్వ ప్రకటనతో ఏకీభవిస్తున్నాం. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ గొప్పదనాన్ని, సామర్థ్యాన్ని, తెలివితేటలను మొదటిసారిగా గుర్తించింది మన తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు అనేది నిర్వివాదాంశం. పీవీ దేశ ప్రధానిగా ఎన్నికైన తర్వాత ల్యాట్రల్ ఎంట్రీ (రాజకీయాలతో సంబంధం లేనివారిని రాజకీయాల్లోకి తీసుకురావడం) ద్వారా రాజకీయాలతో సంబంధం లేని, ఆర్‌బీఐ గవర్నర్‌గా పనిచేసిన మంచి ఆర్థికవేత్తగా గుర్తించి మన్మోహన్‌ను ఆర్థికశాఖ మంత్రిగా నియమించారు. మన్మోహన్‌సింగ్ 1991లో బడ్జెట్ ప్రవేశపెడుతూ.. 'ప్రపంచం మొత్తం వినాల్సిన సమయం వచ్చింది-నా దేశం మేలొని ఉన్నది' అంటూ గొప్పగా మాట్లాడారు. ఆ మాటలు.. ఆయన సిద్ధాంతం, నాటి పీవీ నరసింహారావు నాయకత్వం నేడు దేశంలో సమూలమైన విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చింది. 15 రోజులు మాత్రమే ఫారెక్స్ నిల్వలున్న ఆనాటి రోజు నుంచి ప్రపంచమంతా ఆశ్చర్యపడే స్థాయికి దేశాన్ని పరుగెత్తించిన ఆర్థిక సంసరణల శీలి డాక్టర్ మన్మోహన్‌సింగ్. అనవసరపు డాంభికాలు, ఆర్భాటాలు, హడావుడి లేకుండా 'సింపుల్ లివింగ్.. హై థింకింగ్' అనే మాటకు పర్యాయపదంగా మన్మోహన్‌సింగ్‌ను మనం చెప్పుకోవచ్చు. విశ్వాసం అనేది నేటి రాజకీయాల్లో చాలా అరుదైన పదం. తనకు అండగా నిలబడిన కాంగ్రెస్ పార్టీకి జీవితాంతం సేవలందించిన మహానుభావుడు మనోహ్మన్‌సింగ్. ఆర్థికమంత్రిగా, తర్వాత ప్రధానిగా పదేండ్లు పనిచేసి, ఆ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత కూడా పార్టీ కోసం పనిచేసిన, అవసరమైతే పూర్తి స్థాయిలో ప్రజాస్వామిక నిరసనల్లో పాల్గొన్న అభ్యుదయవాది, నిరాడంబర మనిషి మన్మోహన్ సింగ్. ఆయన ప్రధానిగా ఉన్న కాలంలోనే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్.. ఏడాదిన్నరపాటు వారి క్యాబినెట్‌లో కేంద్రమంత్రిగా పనిచేశారు. నాటి కాంగ్రెస్ పార్టీ తో పొత్తు పెట్టుకుని గెలుపొందిన తర్వాత భాగస్వామ్య పక్షాలను మంత్రివర్గంలోకి తీసుకున్నారు. కేసీఆర్‌కు షిప్పింగ్ మంత్రి పదవి ఇస్తే.. డీఎంకేతో చికుముడి ఏర్పడింది. యూపీఏలో ప్రధాన భాగస్వామ్య పక్షం డీఎంకే అభ్యంతరం లేవనెత్తింది. తమకు హామీనిచ్చి వారికి ఎలా ఇస్తారని అభ్యంతరం వ్యక్తం చేస్తే కేసీఆర్ క్షణం కూడా సంకోచించకుండా మన్మోహన్ సింగ్ వద్దకు వెళ్లి 'నేను వచ్చింది పదవుల కోసమో, పోర్ట్‌ఫోలియోల కోసమో కాదు, నేను వచ్చింది తెలంగాణ కోసం' అని చెప్పి కేసీఆర్.. ఆ మంత్రిత్వ శాఖను డీఎంకేకు ఇచ్చారు. ఈ సందర్భంగా 'ఏ నిబద్ధతతో వచ్చారో, అది ఫలించాలని కోరుకుంటున్నాన'ని మన్మోహన్ కేసీఆర్‌తో అన్నారు. 'మీరు తీసుకున్న నిర్ణయంతో గుర్తింపు వస్తుంది, మీరు కర్మయోగిగా గుర్తించబడతారు' అని అన్నారు. ఒక గొప్ప ఆలోచనకు అరుదైన సంద ర్భం వచ్చినప్పుడు ప్రపంచంలో ఏ శక్తీ దానిని ఆపలేదు. దీన్ని మన్మోహన్‌సింగ్ బలంగా నమ్మారు కాబట్టే తెలంగాణ ఉద్యమంలో ఉన్న నిబద్ధత, ఉద్యమానికి ఉన్న బలం, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తి.. అన్నీ ఆయనకు అర్థమయ్యాయి. కాబట్టే అనివార్య పరిస్థితుల్లో మన్మోహన్‌సింగ్ నాయకత్వంలో తెలంగాణ ఏర్పడింది. దాన్ని మేం మరిచిపోం. మన్మోహన్‌సింగ్ నిబద్ధతను గుర్తు చేసే సందర్భంలో సరిగ్గా ప్రధానిగా వారు ఎన్నికైన ఆరు నెలలకు.. క్యాబినెట్ సహచరుడిగా 2004, డిసెంబర్ 18 (సరిగ్గా 20 ఏండ్ల కిందట) ముఖ్యమైన డెలిగేషన్ తీసుకొస్తున్నారని, తమకు సమయం ఇవ్వాలని కేసీఆర్ కోరారు. బలహీన వర్గాలకు చెందిన ఆర్.కృష్ణయ్య, వకుళాభరణం కృష్ణమోహన్‌రావు వంటి నాయకులను తీసుకొస్తున్నా తమకు ఐదు నిమిషాలు సరిపోదని 30 నిమిషాలు కావాలని కోరారు. సమస్య తీవ్రతను అర్థం చేసుకున్న నాటి ప్రధాని వారికి 45 నిమిషాల సమయం ఇచ్చారు. ఓబీసీలకు అన్ని రాష్ట్రాల్లో మంత్రిత్వ శాఖలున్నాయి. కేంద్రంలో ఓబీసీలకు ఒక మంత్రిత్వ శాఖ ఉండాలని వారు చెప్పడంతో 45 నిమిషాల సమయం ఇచ్చిన మన్మోహన్‌సింగ్ గంటన్నరపాటు వారితో గడిపి సమస్యను పూర్తిస్థాయిలో అధ్యయనం చేశారు. చూస్తానంటూ హామీనిచ్చారు. ఇది ఆయన గొప్పతనానికి నిదర్శనం. ఎన్నో అడ్డంకులు, ఎన్నో అభ్యంతరాలున్నా మన్మోహన్‌సింగ్ ప్రజా ఉద్యమాలకు అండగా నిలబడ్డారు. ఎన్నడూ, ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా సంసరణల బాట నుంచి వెనకి తగ్గలేదు. ఆయన్ని మనం 'సైలెంట్ ఆరిటెక్ట్ ఆఫ్ మాడ్రన్ ఇండియా' అని పిలువవచ్చు. ఆయన మన్మోహన్ కాదు, మౌన మోహన్ సింగ్ అని, మౌన ముని అని పేర్లు పెట్టారు. అయితే, అవేవీ పట్టించుకోకుండా ఆయన తన పని తను చేసుకుంటూ పోయారు. విప్లవాత్మకమైన సంసరణలు తీసుకువచ్చారు. ఎంతో మంది అనేక రకాలుగా అవమానించే ప్రయత్నం చేసినా ఆయన పట్టించుకోకుండా ముందుకువెళ్లారు. అవమానిస్తే ఆకాశం స్థాయి తగ్గదు. ఎన్ని నిందలు వేసినా మహోన్నతులు వణకరు, బెణకరు. అలాంటి స్థితప్రజ్ఞతను మనం మన్మోహన్‌సింగ్‌లో చూశాం. మన్మోహన్ సింగ్ గురించి మాట్లాడుకునేటప్పుడు మన తెలుగు బిడ్డ.. తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు గురించి కూడా గుర్తుచేసుకోవాలి. మన్మోహన్‌ను రాజకీయాల్లోకి తీసుకువచ్చిందే పీవీ. కేసీఆర్ ఆదేశాల మేరకు నేను, మా పార్టీ రాజ్యసభ సభ్యుల బృందం ఢిల్లీకి వెళ్లి మన్మోహన్‌సింగ్‌కు ఘనంగా నివాళులర్పించాం. ఆయన అంత్యక్రియల్లో పాల్గొన్నాం. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించాం. మా సానుభూతి వ్యక్తం చేశాం. ఢిల్లీలో మన్మోహన్‌సింగ్‌కు జరిగిన గౌరవప్రదమైన వీడోలు మన పీవీకి జరుగలేదనే బాధ కలిగింది. మన్మోహన్‌కు భారతరత్న ఇవ్వాలని, విగ్రహం పెడతామని సీఎం ప్రకటించారు. మేం స్వాగతిస్తున్నాం. ఆయా కార్యక్రమాల్లో మేం కూడా పాల్గొంటాం. మనవాడైన పీవీ నరసింహారావుకు కూడా ఢిల్లీలో స్మారకం ఏర్పాటుచేయాలని తెలంగాణ శాసనసభ తీర్మానం చేయాలి. మన తెలుగు, తెలంగాణ బిడ్డకు సముచిత గౌరవం కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలనే ప్రతిపాదన అసెంబ్లీ నుంచి పంపిస్తే బాగుంటుంది. ఢిల్లీలో ప్రధానులందరికీ స్మారకం ఉన్నది. పీవీకి మాత్రమే లేదు. అది మనకు అవమానం, తీరని లోటు. ఈ తీర్మానంతో పాటు దానిని కూడా జతపరిచి పంపించినట్టయితే మన గౌరవం కూడా పెరుగుతుంది. సీఎం ప్రవేశపెట్టిన సంతాప తీర్మానానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నాం. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నాం.

# వారసత్వ రాజకీయ మీమాంస



వారసత్వ రాజకీయాలపై వాదోపవాదాలు అనేకం వింటుంటాము గాని, విషయాన్ని లోతులకు వెళ్లి అర్థం చేసుకునే చర్చలు కనిపించటం లేదు. వారసత్వ రాజకీయాలు భారతదేశంలోనే కాదు, అనేక ఆసియన్, ఆఫ్రికన్, లాటిన్ అమెరికన్, పాశ్చాత్య దేశాలలోనూ ఎందుకున్నాయన్నది మనం వేసుకోవలసిన మొదటి ప్రశ్న. వారసత్వ రాజకీయాలన్నవి ప్రపంచం ఆధునిక ప్రజాస్వామ్య దశలోకి ప్రవేశించటానికన్న ముందటి మధ్యయుగాల కాలంలో, ఇంకా చెప్పాలంటే అంతకన్న వెనుకటి ఆదిమ జాతి సమాజాలలోనే ఆవిర్భవించగా, ప్రజాస్వామ్య వ్యవస్థలలోనూ కొనసాగటానికి గల కారణాలేమిటన్నది రెండవ ప్రశ్న. అవి నిజంగా ప్రజాస్వామ్య విరుద్ధమా, లేక అంతిమంగా ఆ రాజకీయం ఏ దశలోనైనా సరే ప్రజలు ఆమోదించటం, లేదా తిరస్కరించటంపై ఆధారపడి సాగుతున్నదా అనేది మూడవ ప్రశ్న. ఇప్పుడు కొన్ని ఉదాహరణలు చూద్దాము. నెహ్రూ-గాంధీ వంశంలో మోతీలాల్, జవహర్‌లాల్, ఇందిర, రాజీవ్‌ల తర్వాత సోనియా, రాహుల్ గాంధీ రంగంలోకి వచ్చారు. వీరిలో మోతీలాల్ స్వాతంత్ర్యోద్యమ కాలంలో తన ప్రతిభ కారణంగా పార్టీ అధ్యక్షునిగా ఆమోదం పొందారు. తర్వా త నెహ్రూ, ఇందిరాగాంధీల గురించి తెలిసిందే. అయితే ఇందిర, రాజీవ్, సోనియాల దశ వచ్చేసరికి ఒడిదుడుకులు మొదలై, ప్రస్తుతం రాహుల్ కాలంలో పరిస్థితి ఎందువల్ల బాగా క్షీణించింది? సూటిగా చెప్పుకోవాలంటే వీరం దరిదీ వారసత్వ రాజకీయమే. అయితే ఆ వంశస్థులకు ప్రతిభా సామర్థ్యాలుండి, బాగా పాలించినపుడు ప్రజామోదం లభించింది. ఈ రెండూ లేనపుడు, ముఖ్యంగా పరిపాలన సరి గా లేనపుడు, ప్రజలు తిరస్కరిస్తూ వచ్చారు. అంతే తప్ప, వారిది ఒకానొక వంశమా కాదా అన్నది ప్రజల దృష్టిలో సమస్య కాలేదు. ఒక వంశస్థులు పాలించటానికి ప్రజాస్వామ్యం అనే సిద్ధాంతంతో మమేకత ఉందా లేక వైరుధ్యమా అన్నది వారి దృష్టిలో ఒక ప్రశ్న కాలే దు. ఇంతకూ వారసత్వమన్నది ప్రజాస్వా మ్యం అనుకునే ఆధునిక వ్యవస్థల్లో సరైనదేనా అంటే అవుననలేము. కాని, అసలు ఈ విధమైన రాజకీయాలు ఎందుకు కొనసాగుతున్నాయన్నది జాగ్రత్తగా అర్థం చేసుకోవలసిన మొ దటి విషయం కాగా, అందుకు ప్రత్యామ్నాయత అన్నది ఏ పరిస్థితులలో ఎప్పుడు ఆవిర్భవించి ప్రజామోదాన్ని ఏ విధంగా పొందుతుందన్నది రెండవ విషయం. ఇటువంటి సమగ్ర అవగాహనలు లేకుండా కేవలం వారసత్వ రాజకీయాలను షరామామూలుగా ఆక్షేపించటం వల్ల కలిగే ప్రయోజనం ఉండదు. ఇపుడు మరికొన్ని ఉదాహరణలను చెప్పుకుందాం. తమిళనాడులో కరుణానిధి, ఆయనకు వారసునిగా స్టాలిన్ రాగా, ఉదయనిధి ఇంకా పూర్తిస్థాయి పాలకుడు కాలేదు గాని, ఇంతవరకైతే పార్టీలో గాని, ప్రజలలో గాని వ్యతిరేకతలు కన్పించటం లేదు. అందుకు ఏకైక కారణం సమర్థతలు, మంచి పాలన. ఇదే పద్ధతిలో ఇంకా అనేక రాష్ట్రాలలో, పార్టీలలో పలు ఉదాహరణలు చెప్పవచ్చు. వారస త్వ రాజకీయాలను ఇంతగా విమర్శించే బీజేపీలో కూడా. ఆ పార్టీలో వారసత్వం ప్రధాని, పార్టీ అధ్యక్ష స్థాయులలో లేకపోవటానికి, దిగువస్థాయులలో ఉండటానికి కూడా కారణాలున్నాయి. ఆ మాటకు వస్తే కమ్యూనిస్టులలో ఏ స్థాయిలోనూ అనువంశిక రాజకీయాలు కన్పించవు. కనుక, కుటుంబ వారసత్వాలే ప్రజాస్వామికతకు ఏకైక గీటురాయి అయ్యే పక్షంలో మన దేశంలో కమ్యూనిస్టులకు మిం చి ప్రజాస్వామికులు లేరు. లాటిన్ అమెరికా, ఆఫ్రికాల వరకు వెళ్లకుండా ఆసియాలోనే మన పొరుగు దేశాలను గమనిస్తే పాకిస్థాన్, బంగ్లాదేశ్, మయన్మార్, శ్రీలంకలలో ఏమి జరుగుతూ వస్తున్నదో తెలిసిందే. వీటన్నింటా గల వంశాలను ప్రజలు పరిపాలనలు బాగున్నప్పుడు ఆమోదించి, లేనప్పుడు తిరస్కరించారు. సరికొత్తగా బంగ్లాలో షేక్ హసీనా, శ్రీలంకలో గతకాలపు వివిధ కుటుంబాలన్నింటిని అధికారం నుంచి పారదోలి, కొత్త శక్తులను అదే కారణంగా అధికారంలోకి తెచ్చారు ప్రజలు. ఈ విధమైన ఆమోదాలు, తిరస్కరణలూ ప్రపంచమంతటా ఉన్నాయి. ఆ మార్పుల గురించి వార్తలు మనకిక్కడ తెలియకపోవటం ఒక్కటైతే, మన పరిమిత వార్తా ప్రపంచమే సర్వస్వమని భావించి, ప్రపంచం వైపు దృష్టి సారించకపోవటం మరొకటి అవుతున్నది. నిజానికి ఇందుకు, ఆధునిక ప్రజాస్వామ్యానికి నిలయాలనుకునే పాశ్చాత్య దేశాలు సైతం పూర్తిగా మినహాయింపు కావు. అక్కడ ఇంగ్లండ్‌తో సహా కొన్ని దేశాలలో అసలు నామమాత్రంగానైనా రాచరికాలు ఎందుకున్నట్టు? బ్రిటిష్ వారు కామన్‌వెల్త్ పేరిట, తమ మాజీ వలస దేశాలపై తమ రాచరికం పట్ల విధేయతను రుద్దుతున్నది ఎందువల్ల? కొన్ని యురోపియన్ దేశాల చట్టసభలలో వారసత్వ సభ్యత్వాలు ఎందుకు కొనసాగుతున్నాయి? దీనినంతా అక్కడి ప్రజాస్వామిక వ్యవస్థలు, ప్రజలు ఆమోదించటం ఎందుకోసం? పరిస్థితులు ఇవి కాగా, ఈ వాస్తవాలను విస్మరిస్తూ కొందరు ఇతరులపై వారసత్వాలు, అప్రజాస్వామికతలు అంటూ గురివింద విమర్శలు చేయటంలోని నిజ ఉద్దేశాలు ఏమిటో గ్రహించలేని వారెవరైనా ఉంటారా? ఇందుకు సంబంధించి అర్థం చేసుకోవలసిన ముఖ్యమైన విషయాలు కొన్నున్నాయి. అధికార వారసత్వాలు, ఆ పద్ధతిలో వచ్చిన వారసులను వారి సమర్థతలను బట్టి ప్రజలు అంగీకరించటం లేదా అంగీకరించకపోవటమన్న సంప్రదాయం ఆదిమ తెగల నుంచే మొదలైంది. తదనంతర యుగాలలో కొనసాగి ఇప్పటికీ కన్పిస్తున్నది. ఇది మొదటి విషయం. బ్రిటిష్ వలసల పాలన ముగిసి ఇక స్వాతంత్ర్యం రానుండగా, కొత్త వ్యవస్థలో ఇక రాచరిక వారసత్వాలు ఉండవని గ్రహించిన గతకాలపు రాజవంశాల వారు కాంగ్రెస్‌లో చేరటం లేదా స్వతంత్రులుగా పోటీ చేయటం వంటి మార్గాలలోకి వెళ్లి, తమ ప్రభావంలో గల ప్రాంతాలలో ఆ తర్వాత కూడా రాజకీయ వారసత్వాలు కొనసాగేట్టు చూశారు. అవి పలుచోట్ల ఇంకా ఉన్నాయి. జనసంఘ్, స్వతంత్ర పార్టీలు ఏర్పడినాకా కొందరు వాటిలో చేరారు. ఇది రెండవది. ఆధునికతలు వచ్చినా కొద్దీ వారసత్వాలు బలహీనపడి ప్రజాస్వామికతలు రాగలవనే థియరీలు ఉన్నాయి గాని, ఆధునిక కాలంలోనూ ధన బలం, కులబలం ఉన్నవారు రాజకీయ బలం కూడా సంపాదించి వారసత్వాలను తేలికగా కొనసాగించారు. ఇది మూడవది. వీటన్నింటి మధ్య, పైన చెప్పుకున్నట్టు, ఎవరి వారసత్వాలు ఏవైనా వారి సమర్థతలు, ప్రజాదరణ అన్నవి ఆ వారసత్వాలు కొనసాగేందుకు లేదా చెదిరిపోయేందుకు ఆధారంగా మారాయి. అది కూడా ప్రజాస్వామ్యమే. ఇటువంటి ప్రజాస్వామిక చైతన్యాలు పెరిగే కొద్దీ, ఎవరి వారసత్వాలు ఏవైనా వాటిపట్ల సంప్రదాయిక భక్తి విధేయతలు బలహీన పడుతున్నాయి. సమర్థత, సుపరిపాలన గీటురాళ్లవుతున్నాయి. అందువల్ల, యథాతథంగా వారసత్వ రాజకీయాల గురించి మితిమీరిన ఆందోళన అక్కరలేదు.

# దక్షిణ కొరియా అధ్యక్షుడికి షాక్ అరెస్ట్ వారెంట్ జారీచేసిన కోర్టు



దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఎమర్జెన్సీ వివాదం నేపథ్యంలో ఇప్పటికే అభిశంసనను ఎదుర్కొంటున్న ఆయనకు అక్కడి కోర్టు షాక్ ఇచ్చింది. దేశంలో మార్షల్ లా విధించిన కేసులో అరెస్టు చేసేందుకు వారెంట్ జారీ చేసింది. యోల్‌ను అదుపులోకి తీసుకుని, ఆయన కార్యాలయంలో సోదాలు చేసేందుకు న్యాయస్థానం అనుమతిచ్చిందని దర్యాప్తు అధికారులు వెల్లడించారు. దీంతో యోల్‌ను త్వరలోనే అరెస్టు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ నెల 3న దేశంలో ఎమర్జెన్సీ విధిస్తున్నట్లు యోల్ ప్రకటించడం సంచలనం రేపింది. ప్రస్తుతం ఈ కేసులో అధ్యక్షుడిని పోలీసులు, రక్షణ మంత్రిత్వ శాఖ, అవినీతి నిరోధక శాఖల అధికారులతో కూడిన సంయుక్త బృందం విచారిస్తున్నది. కాగా, ఇప్పటికే ఈ కేసులో మూడుసార్లు పిలిచినప్పటికీ యోల్ విచారణకు హాజరుకాకపోవడంతో అరెస్టు వారెంట్ జారీ చేయాలని పోలీసులు కోర్టును కోరారు. దీంతో పోలీసుల విజ్ఞప్తిని కోర్టు అంగీకరించింది. విచారణలో నేరం రుజువైతే ఆయనకు జీవిత ఖైదు లేదా మరణశిక్ష విధించే అవకాశం ఉన్నది. కాగా, డిసెంబర్ 14న దేశంలో మార్షల్ విధించినందుకు ఆయన వ్యతిరేకంగా విపక్షాలు నేషనల్ అసెంబ్లీలో అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టాయి. దీనికి అనుకూలంగా 204 మంది ఓటువేయగా, 85 మంది మాత్రమే వ్యతిరేకించారు. అప్పటి నుంచి యూన్? అధికారాలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. అయితే యూన్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగించాలా లేదావద్దా అనే అంశాన్ని రాజ్యాంగ న్యాయస్థానం నిర్ణయిస్తుంది. అభిశంసన తీర్మానాన్ని కోర్టు 180 రోజుల్లోగా పరిశీలిస్తుంది. ఆయనను పదవి నుంచి తొలగించాలని ఆదేశిస్తే, 60 రోజుల్లోగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది.

# విపణిలోకి స్కోడా కైలాక్ ఎస్‌యూవీ

ప్రారంభ ధర రూ.7.89 లక్షలు



ఎస్‌యూవీ సెగ్మెంట్‌ను మరింత బలోపేతం చేసే ఉద్దేశంలో భాగంగా స్కోడా..కైలాక్ మాడల్‌ను దేశీయ మార్కెట్లోకి అందుబాటులోకి తీసుకొచ్చింది. ఎస్‌యూవీ సెగ్మెంట్‌లో పోటీని మరింత తీవ్రతరం చేయాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఈ కారు ప్రారంభ ధర రూ.7.89 లక్షలుగా నిర్ణయించింది. 1.0 టీఎస్‌ఐ ఇంజిన్‌తో తయారైన ఈ కారు లీటర్ పెట్రోల్‌కు 19.68 కిలోమీటర్ల మైలేజీ ఇవ్వనున్నది. క్లాసిక్, సిగ్నిచర్, సిగ్నిచరం, ప్రిస్టేజ్ వంటి నాలుగు రకాల్లో లభించనున్న ఈ కారుకు 5 స్టార్ రేటింగ్, ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, 25 బలమైన భద్రత ఫీచర్లు ఉన్నాయని స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పెట్రా జనెబా తెలిపారు. కేవలం 10.5 సెకండ్లలో 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోనున్న ఈ కారు గంటకు 188 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. ఈ కారుపై మూడేండ్లు లేదా లక్ష కిలోమీటర్ల వ్యారెంటీ సదుపాయాన్ని కల్పిస్తున్నది.

# ట్రంప్ ఎఫెక్ట్.. దేశీయ స్టాక్ మార్కెట్లు క్రాష్



దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీగా నష్టపోయాయి. అమెరికా నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మళ్లీ పరస్పర సుంకాల సమరానికి కాలుదువ్వుతున్నట్టు సంకేతాలు రావడంతో మదుపరులు ఒక్కసారిగా భయాందోళనకు లోనయ్యారు. ఈ క్రమంలోనే అమ్మకాల ఒత్తిడిలోకి జారుకోగా.. అటు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్, ఇటు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ రెండూ పెద్ద ఎత్తున క్షీణించాయి. సెన్సెక్స్ 824.29 పాయింట్లు లేదా 1.08 శాతం కోల్పోయి 76వేల స్థాయికి కింద 75,366.17 వద్ద ముగియగా, నిఫ్టీ 263.05 పాయింట్లు లేదా 1.14 శాతం పడిపోయి 23వేల స్థాయికి దిగువన 22,829.15 వద్ద స్థిరపడింది. దీంతో గత ఏడాది జూన్ నుంచి ఈ స్థాయిల్లోకి సూచీలు క్షీణించడం ఇదే తొలిసారైనైట్టైంది. ఒకానొక దశలోనైతే సెన్సెక్స్ 922.87, నిఫ్టీ 305.30 పాయింట్లు పతనమయ్యాయి.

**9.28 లక్షల కోట్ల సంపద ఆవిరి...**

ఈ ఒక్కరోజే బీఎస్‌ఈ నమోదిత సంస్థల మార్కెట్ విలువ రూ.9,28,229.09 కోట్లు హరించుకుపోయింది. చివరకు రూ.4,10,23,624.90 కోట్ల వద్ద ఆగింది. బీఎస్‌ఈ స్మాల్‌క్యాప్ 3.51 శాతం, మిడ్‌క్యాప్ 2.68 శాతం మేర నష్టపోయాయి. ఐటీ, టెక్నాలజీ, మెటల్, హెల్త్‌కేర్, ఇండస్ట్రియల్స్, చమురు-గ్యాస్ షేర్లు 3.31 శాతం నుంచి 2.41 శాతం వరకు నష్టపోయాయి. ఇదిలా ఉంటే ఈ ఏడాది మొదలు బీఎస్‌ఈలో ఇన్వెస్టర్ల సంపద 32 లక్షల కోట్లకుపైగా కరిగిపోయింది.

# హట్సన్ జహీరాబాద్ ప్లాంట్ విస్తరణ




అరుణ్ ఐస్‌క్రీం పేరుతో ఐస్‌క్రీం ఉత్పత్తులను విక్రయిస్తున్న హ్యాట్సన్ ఆగ్రో ప్రొడక్ట్ లిమిటెడ్.. జహీరాబాద్ ప్లాంట్ సామర్థ్యాన్ని భారీగా పెంచుకున్నది. గతంలో రోజుకు లక్ష కిలోల ఐస్‌క్రీంలను ఉత్పత్తి అవుతున్న ఈ ప్లాంట్ సామర్థ్యాన్ని 1.27 లక్షల కిలోలకు పెంచుకున్నట్లు కంపెనీ చైర్మన్ ఆర్‌జీ చంద్రమోగన్ తెలిపారు. దీంతో ఈ యూనిట్ దేశంలో అతిపెద్ద ఐస్‌క్రీం యూనిట్ కావడం విశేషమన్నారు. దీంతో గ్రూపు టర్నోవర్ బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. అలాగే హైదరాబాద్‌లోని సూరారం వద్ద రోజుకు 2.8లక్షల లీటర్ల పాలను కలుపుకొని 20 ప్లాంట్లలో రోజుకు 32 లక్షల లీటర్ల పాలను సేకరిస్తున్నదని చెప్పారు.

# కెనరా బ్యాంక్ లాభం 4,104 కోట్లు



ప్రభుత్వరంగ ఆర్థిక సేవల సంస్థ కెనరా బ్యాంక్ ఆకర్షణీయమైన ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను బ్యాంక్ రూ.4,104 కోట్ల స్టాండలోన్ నికర లాభాన్ని గడించింది. ఆదాయం పుంజుకోవడం, నిరర్ధక ఆస్తులు తగ్గిపోవడంతో అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో వచ్చిన రూ.3,656 కోట్ల లాభంతో పోలిస్తే 12.25 శాతం పెరుగుదల నమోదైందని వెల్లడించింది. బ్యాంక్ ఆదాయం కూడా రూ.32,334 కోట్ల నుంచి రూ.36,114 కోట్లకు ఎగబాకినిట్లు బీఎస్‌ఈకి సమాచారం అందించింది. స్థూల నిరర్థక ఆస్తుల విలువ 4.39 శాతం నుంచి 3.34 శాతానికి దిగొచ్చాయని, అలాగే నికర నిరర్థక ఆస్తుల విలువ కూడా 0.99 శాతం నుంచి 0.89 శాతానికి తగ్గినట్టు బ్యాంక్ ఎండీ, సీఈవో కే సత్యనారాయణ రాజు తెలిపారు.

**బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 2.85 శాతం తగ్గి రూ.9,149 కోట్లకు పరిమితమైంది.**

**బ్యాంక్ గ్లోబల్ డిపాజిట్లు 8 శాతం పెరిగి రూ.13.69 లక్షల కోట్లకు చేరుకోగా, గ్లోబల్ అడ్వాన్స్‌లు 10 శాతం అధికమై రూ.10.49 లక్షల కోట్లకు చేరాయి. మొత్తం బ్యాంక్ గ్లోబల్ బిజినెస్ రూ.24.19 లక్షల కోట్లుగా నమోదయ్యాయి.**

# చైనీస్ డీప్‌సీక్ యాప్ సంచలనం

# అమెరికా కంపెనీలకు ట్రంప్ వార్నింగ్




న్యూయార్క్: డీప్‌సీక్ యాప్.. అమెరికాలో సంచలనం సృష్టిస్తోంది. చైనాకు చెందిన ఆ కొత్త తరహా ఏఐ యాప్.. వారం క్రితమే మార్కెట్లోకి రిలీజైంది. కానీ ఆ యాప్ అమెరికా మార్కెట్‌తో పాటు ప్రపంచదేశాల్లో మార్కెట్లను షేక్ చేస్తున్నది. డీప్‌సీక్ టెక్నాలజీ.. అమెరికా టెక్నాలజీ పరిశ్రమకు మేల్కొల్పులాంటిదని దేశాధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తెలిపారు. లేజర్ ఫోకస్‌తో కాంపిటీషన్‌పై దృష్టి పెట్టి విజయం సాధించాలని ట్రంప్ పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు చెందిన డీప్‌సీక్ యాప్ తన ప్రత్యర్థులను వెనక్కి నెట్టేసింది. చాట్‌జీపీటీని కూడా డీప్‌సీక్ యాప్ వెనక్కి నెట్టేసింది. అమెరికాలో అత్యధిక సంఖ్యలో ఫ్రీగా డౌన్‌లోడ్ చేసిన యాప్‌గా డీప్‌సీక్ నిలిచింది. డీప్‌సీక్ టెక్నాలజీతో.. అమెరికా ఏఐ ఇండస్ట్రీ ఆందోళనకు గురయ్యే అవకాశాలు ఉన్నాయి. తక్కువ ఖర్చుతో తయారైన డీప్‌సీక్ ఏఐ యాప్‌తో.. అమెరికా స్టాక్‌మార్కెట్‌లో ప్రకంపనలు వచ్చాయి. వాల్‌స్ట్రీట్ వణికిపోయింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో మేటిగా భావించిన ఎన్విడియా కంపెనీ షేర్లు దారుణంగా పడిపోయాయి. ఒక్కసారిగా ఆ కంపెనీ 500 బిలియన్ల డాలర్లు కోల్పోయింది. అనేక టెక్నాలజీ కంపెనీల షేర్లు కూడా సోమవారం ట్రేడింగ్‌లో పతనం అయ్యాయి. అయితే ఆ రోజునే తమపై సైబర్ దాడి జరిగినట్లు డీప్‌సీక్ కంపెనీ వెల్లడించింది. తన లేటెస్ట్ మోడల్‌పై డీపీసీక్ ఓ రిపోర్టు రిలీజ్ చేసింది. జానస్-ప్రో-7బీ మోడల్ .. ఇమేజ్ జనరేషన్‌లో అత్యద్భుతంగా పనిచేస్తుందని పేర్కొన్నది. ప్రత్యర్థులు ఓపెన్‌ఏఐ, స్టెబిలిటీ ఏఐ కన్నా మెరుగ్గా జానస్ మోడల్ ఉందని డీప్‌సీక్ తెలిపింది. డీప్‌సీక్‌కు చెందిన చాట్‌బాట్ యాప్‌ను జనవరి నెలలో డౌన్‌లోడ్ చేసుకున్న వారి సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు. మరోవైపు వాట్ ఈజీ డీప్‌సీక్ అని ఇంటర్నెట్‌లో జోరుగా సెర్చ్ జరుగుతోంది. కోట్లాది సంఖ్యలో నెట్ యూజర్లు ఆ యాప్ గురించి అన్వేషిస్తున్నారు. డీప్‌సీక్ హ్యాష్‌ట్యాగ్ ట్రెండ్ అవుతోంది. చైనాకు చెందిన టిక్‌టాక్ యాప్ తర్వాత మళ్లీ.. డీప్‌సీక్ గురించి ఎక్కువగా చర్చిస్తున్నారు. ప్రస్తుతం చైనాలో కొత్త సంవత్సర వేడుకలు సాగుతున్నాయి. చైనీస్ సోషల్ మీడియాలో ఏఐ, డీప్‌సీక్.. ట్రెండింగ్ టాపిక్‌గా నడుస్తోంది. కొత్త ఇయర్‌కు డీపీసీక్ పెద్ద గిఫ్ట్ అని చైనీయులు భావిస్తున్నారు. ఇప్పటికే అమెరికాలో పాపులర్ అయిన టిక్‌టాక్‌ను మైక్రోసాఫ్ట్ సంస్థ కొనుగోలు చేసే అవకాశాలు ఉన్నట్లు ట్రంప్ తెలిపారు.

# బీమాకు పన్ను సుస్తీ.. ఈసారి

# బడ్జెట్‌లోనైనా ఊరట లభించేనా?

### ఆరోగ్య బీమా, ఔషధాలపై పన్నుల భారం తగ్గించాలన్న డిమాండ్లు




ఆరోగ్య సంరక్షణ, ఔషధ రంగాలు ఈసారి బడ్జెట్‌పై భారీ అంచనాల్నే పెట్టుకున్నాయి. సగటు మనిషి సైతం ఖరీదెక్కిన వైద్య చికిత్సల నుంచి ఉపశమనాన్ని ఆశిస్తున్నాడు. ఈ క్రమంలోనే రాబోయే బడ్జెట్‌లో ఔషధాలపై పన్నులను తగ్గించాలని, ఆరోగ్య బీమాపై వస్తు, సేవల పన్ను (జీఎస్టీ)కు సంబంధించి పడుతున్న భారాన్ని కట్టడి చేయాలన్న డిమాండ్లు గట్టిగా వినిపిస్తున్నాయి. దేశంలో ఇప్పటికీ చాలామందికి ఆరోగ్య బీమా లేదన్న విషయాన్ని ఇన్సూరెన్స్ ఇండస్ట్రీ కూడా గుర్తుచేస్తున్నది. పన్నులకు కోత పెడితే అందరికీ సులువుగా బీమా ప్రయోజనాలు అందుతాయంటున్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టబోతున్నారు. నిర్మలా సీతారామన్‌కు ఇది ఎనిమిదో బడ్జెట్ కానుండగా, వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన మోదీ సర్కారుకు రెండోది. అయితే గత ఏడాది ఎన్నికల నేపథ్యంలో ఈ దఫాకు ఇదే తొలి పూర్తిస్థాయి బడ్జెట్ కానున్నది.

**ప్రోత్సాహకాలివ్వాలి...**

ప్రజారోగ్య సదుపాయాలకు బడ్జెట్‌లో నిధుల కేటాయింపు, ప్రైవేట్ రంగానికి ఇతర ప్రోత్సాహకాలను అందిస్తే సామాన్యులకు నాణ్యమైన ఆరోగ్య సేవలు దక్కుతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆరో గ్య సంరక్షణ సేవలపై ఇన్‌పుట్ జీఎస్టీని తగ్గించాలంటున్నారు. ప్రీమియంలతో పోల్చితే వాటి క్లెయింల విలువ ఎక్కువని, కాబట్టి బీమా ఇండస్ట్రీకి ప్రోత్సాహకాలు లభిస్తే బాగుంటుందని చెప్తున్నారు.

**సెక్షన్ 80డీ...**

ఐటీ చట్టంలోని సెక్షన్ 80డీ కింద ప్రస్తుతం వ్యక్తిగత కుటుంబ ఆరోగ్య బీమా కొనుగోలుపై 25,000 వరకు పన్ను మినహాయింపును కోరవచ్చు. ఒకవేళ ట్యాక్స్‌పేయర్ వయసు 60 ఏండ్లు దాటితే ఇది రూ.50,000గా ఉన్నది. అలాగే తల్లిదండ్రుల కోసం తీసుకునే ఆరోగ్య బీమాకూ మరో రూ.25,000 వరకు పన్ను మినహాయింపును అందుకోవచ్చు. వారి వయసు 60 ఏండ్లు దాటితే ఈ ప్రయోజనం రూ.50,000. మొత్తంగా ఆరోగ్య బీమాలకు ఏటా చేసే చెల్లింపుల్లో గరిష్ఠంగా లక్ష రూపాయలదాకా పన్ను మినహాయింపులు తీసుకోవచ్చు. అయితే ద్రవ్యోల్బణం దృష్ట్యా ఎక్కువ ప్రయోజనాలున్న సమగ్ర పాలసీలనే ఇప్పుడు తీసుకోవాల్సి వస్తున్నది. వాటి ప్రీమియంలూ ఎక్కువే. అందుకే ఈసారి బడ్జెట్‌లో ఈ పన్ను మినహాయింపులను ఇంకా పెంచాలన్న డిమాండ్లు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. కాగా, సెక్షన్ 80డీడీ కింద ట్యాక్స్‌పేయర్స్ తమపై ఆధారపడిన దివ్యాంగుల వైద్య చికిత్సకు చేసే చెల్లింపులకుగాను ఏటా రూ.1.25 లక్షలదాకా పన్ను మినహాయింపును అందుకోవచ్చు. వ్యక్తిగత వైద్య చికిత్స ఖర్చులకూ సెక్షన్ 80డీడీబీ కింద లక్ష రూపాయల వరకు క్లెయిం చేసుకోవచ్చు.



**ఎస్బీఐ నివేదిక..**

ఇక టర్మ్, హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంలపై జీఎస్టీ, పన్నుల మినహాయింపును ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఎస్బీఐ రిసెర్చ్ చెప్తున్నది. వైద్య పరికరాలపై జీఎస్టీ రేట్లు 5, 12 శాతం మించకుండా నిర్ణయం రావచ్చని తెలుస్తున్నది. ప్రస్తుతం 18 శాతం పడుతున్నది. కాగా, 'టర్మ్/పూర్తి జీవిత బీమా, ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్టీ లేదా ఎలాంటి పన్నులు ఉండరాదు' అని ఎస్బీఐ తమ రిపోర్ట్‌లో పేర్కొన్నది. ఎన్‌పీఎస్‌కు వీలుగా పాత/కొత్త పన్ను విధానాల్లో జీవిత, ఆరోగ్య బీమా కోసం ప్రత్యేకంగా పన్ను మినహాయింపు రూ.25,000, 50,000 ఉండాలంటున్నది. ఇదే క్రమంలో ఏపీవై, పీఎం-ఎస్‌వైఎం, పీఎం-కేఎంవై, ఎన్‌పీఎస్-ట్రేడర్లు వంటి అన్ని ప్రభుత్వ స్పాన్సర్డ్ పెన్షన్ స్కీములను ఒకే గొడుగు కిందకు తీసుకురావచ్చన్న అంచనాలు కూడా ఉన్నాయి.

**పాత పన్ను విధానానికి స్వస్తి?**

ప్రస్తుతం ఆదాయ పన్ను చెల్లింపుదారులకు పాత, కొత్త పన్ను విధానాలు అందుబాటులో ఉన్న విషయం తెలిసిందే. ఐదేండ్ల కిందట కొత్త పన్ను విధానాన్ని పరిచయం చేసిన కేంద్ర ప్రభుత్వం.. ఏటా దాన్ని మరింత ఆకర్షణీయంగా మారుస్తూ రకరకాల ప్రోత్సాహకాలు, మినహాయింపుల్ని ఇస్తున్న సంగతీ విదితమే. ఈ క్రమంలో పాత పన్ను విధానాన్ని పూర్తిగా పట్టించుకోవట్లేదన్నా అతిశయోక్తి కాదు. ఈ నేపథ్యంలో ఈసారి బడ్జెట్‌లో పాత పన్ను విధానానికి స్వస్తి పలుకనున్నారన్న అంచనాలున్నాయి. దీనివల్ల ఇకపై ఒకే పన్ను విధానం ఉండనున్నది. ఆయా సెక్షన్ల కింద వివిధ రకాల పెట్టుబడులు, పొదుపు, ఖర్చులపై ట్యాక్స్‌పేయర్స్ పాత పన్ను విధానంలో పన్ను మినహాయింపుల్ని క్లెయిం చేసుకోవచ్చు. కానీ కొత్త పన్ను విధానంలో ఇవేవీ ఉండవు. వార్షిక ఆదాయం నిర్ణీత పరిమితి దాటిందంటే ఏ మినహాయింపులకు తావు లేకుండా అందరికీ ఆయా శ్లాబుల ప్రకారం పన్నులు వర్తిస్తాయి. మరోవైపు పాత పన్ను విధానాన్ని ఒకేసారి ఎత్తేయకుండా, రెండేండ్ల తర్వాత రైద్దె పోతుందన్న నిర్ణయాన్ని ఈసారి బడ్జెట్‌లో ప్రకటించవచ్చన్న అభిప్రాయాలు కూడా ఉన్నాయి. ఏదిఏమైనా పాత పన్ను విధానాన్ని తొలగిస్తే మదుపు, పొదుపులకు పెద్దగా ఎవరూ ఆసక్తి కనబర్చకపోవచ్చన్న వాదనలు వస్తుండటం గమనార్హం. ముఖ్యంగా మధ్యతరగతి ఉద్యోగులకు నష్టమేనంటున్నారు. ఇక ట్యాక్స్‌పేయర్స్ ఐటీఆర్‌లను దాఖలు చేసేటప్పుడు కొత్త పన్ను విధానమే డీఫాల్ట్‌గా సెలక్ట్ ఉంటుంది. దీన్ని గుర్తించి పాత పన్ను విధానాన్ని ట్యాక్స్‌పేయర్సే ఎంచుకోవాలి. లేదంటే ఐటీ రిటర్నులు కొత్త పన్ను విధానంలోనే ఫైలింగ్ జరిగిపోతాయి.

# ఏఐ పవర్డ్ ఫీచర్లతో లావా యువ స్మార్ట్.. రూ.6000లకే లభ్యం




ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ లావా ఇంటర్నేషనల్ భారత్ మార్కెట్లో సోమవారం లావా యువ స్మార్ట్ ఫోన్ ఆవిష్కరించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మద్దతుతో 13-మెగా పిక్సెల్ డ్యుయల్ కెమెరా సెటప్‌తో వస్తున్నదీ స్మార్ట్ ఫోన్. రూ.10 వేల లోపు ధరకే అందుబాటులో ఉంటుంది. 60 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్‌తోపాటు 6.75 అంగుళాల స్క్రీన్‌తో వస్తుంది. లావా యువ స్మార్ట్ ఫోన్ ఇంట్రడ్యూసరీ ధర రూ.6000గా ప్రకటించింది లావా ఇంటర్నేషనల్. ప్రముఖ ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్స్ అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌ల్లోనూ లభిస్తుందీ లావా యువ స్మార్ట్ ఫోన్. గ్లాసీ బ్లూ, గ్లాసీ లావెండర్, గ్లాసీ వైట్ కలర్ ఆప్షన్లలో వస్తున్న ఈ ఫోన్‌పై ఏడాది వారంటీ, ఫ్రీ సర్వీస్ ఎట్ హెూం అందిస్తుంది. యూనిసోక్ 9863ఏ ఒక్టోకార్ ప్రాసెసర్, 3జీబీ ం 3జీబీ (వర్చువల్) ర్యామ్ విత్ 64 జీబీ స్టోరేజీ వేరియంట్ అందుబాటులో ఉంటుంది. మైక్రో ఎస్డీ కార్డ్ సాయంతో 512 జీబీ వరకూ స్టోరేజీ కెపాసిటీ పెంచుకోవచ్చు. ఆండ్రాయిడ్ 14 గో వర్షన్‌పై పని చేస్తుందీ ఫోన్. లావా యువ స్మార్ట్ ఫోన్ ఎల్ఈడీ ఫ్లాష్‌తోపాటు 13 %-% మెగా పిక్సలె డ్యుయల్ రేర్ కెమెరా సెటప్ ఉంటుంది. ఏఐ పవర్డ్, హెచ్‌డీఆర్ మద్దతుతో పోర్ట్రెట్, నైట్ మోడ్‌లకు మద్దతుగా నిలుస్తుంది. సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 5-మెగా పిక్సెల్ కెమెరా ఉంటుంది. స్లో మోషన్ వీడియో, ఏఐ మోడ్స్ ఉంటాయి. డ్యుయల్ 4జీ వోల్ట్, వై-ఫై 5,బ్లూటూత్ 4.2, ఓటీజీ సపోర్ట్, యూఎస్బీ టైప్-సీ పోర్ట్ కనెక్టివిటీ ఉంటుంది. 10వాట్ల చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తోంది. సెక్యూరిటీ కోసం సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్, ఫేస్ అన్‌లాక్, క్యూఆర్ కోడ్ స్కానర్ బ్యాటరీ సేవర్ మోడ్ వంటి ఫీచర్లు ఉంటాయి.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com